సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 20 - ఆదివారం 26 జూన్, 2016 సంపుటి : 1 సంచిక 39 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00



## బడి పిలుస్తోంది రా

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** ఈనెల 16 నుంచి 21 వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా బడి పిలుస్తోంది రా, అంగన్‌వాడీ పిలుస్తోంది రా కార్యాక్రమాలను చేపట్టిందని జిల్లాపరిషత్ చైర్మన్ జానీమూన్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్ళి చదువు ఆవశ్యకత తెలిపి, బడి మానేసిన పిల్లాలను మళ్ళి బడికి తీసుకురావాడానికి, కృషి చేస్తున్నమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా రూపొందిస్తున్నామని ఆమె తెలిపారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.750 కోట్లు కెటాయించిందని గతేడాది రూ.367 కోట్లు ప్రభుత్వం కేటాయించగా, ఈ ఏడాది ఆ మొత్తాన్ని రెట్టింపు చేసిందని ప్రజలంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎల్‌కేజీ, యూకేజీల్లో పిల్లల కోసం కేంద్రం 90 కోట్లను కేటాయించేదని, అయితే గత ఏడాది కేటాయింపులు సక్రమంగా జరగక పోవడంతో జిల్లా పరిషత్ పాఠశాల పిల్లలకు పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఇవ్వడం కూడా కష్టమైందన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు 'అభివృద్ధి నిధి'ని దాతల నుంచి సమకూర్చుతున్నామని, దీంతో పౌష్టికాహారం కూడా ఇస్తామని జానీ మూన్ తెలిపారు. ప్రతి పిల్లావాడు బడికి వెళ్ళేట్టు చేయటమే తమ కర్తవ్యమని అందుకోసం అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆమె వెల్లడించారు.

# నవ్యాంధ్రప్రదేశ్‌కు రెండేళ్లు

- విభజనతో అధోగతిపాలైన రాష్ట్రాన్ని నడిపిస్తున్న అధినేత చంద్రబాబు
- రాష్ట్రాభివృద్ధికి సహకరిద్దాం
- భవిష్యత్ తరాలకు మార్గదర్శకులమవుదాం



**(రాజధాని వార్తలు ప్రత్యేక ప్రతినిధి) :** కొత్త రాష్ట్రానికి, కొత్త పాలనకు ఇది రెండవ వార్షికోత్సవం. తొలిరోజుల్లోనే రాష్ట్ర విభజన నాటి కర్ణకఠోర దృశ్యం ఇంకా గోచరిస్తూనే ఉంది. ఇప్పటి నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి రాజకీయ అపరచాణిక్యుడు, అనుభవశాలి, సాంకేతికపరిజ్ఞానాన్ని తన పాలనతో పరుగులు పెట్టిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి దశ, దిశను నిర్దేశిస్తున్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందుకు అధికార యంత్రాంగాన్ని, రాష్ట్ర మంత్రివర్గాన్ని సమన్వయంతో ముందుకు శరవేగంతో నడిపిస్తూ అభివృద్ధి, సంక్షేమ ఫలాలను రాష్ట్ర ప్రజలకు శాశ్వితంగా అందేలా కృషి చేస్తున్నారు. ఆయన చేస్తున్న కృషిలో రాష్ట్రంలోని ఐదు కోట్ల ఆంధ్రులు రాజకీయ, ప్రాంతీయ, కులమతాలకు అతీతంగా భాగస్వాములైతే రాష్ట్రం మరింత త్వరగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయనడంలో సందేహం లేదు. ఉమ్మడి రాష్ట్రాన్ని ఆనాటి కేంద్ర పాలకులు అత్యంత జుగుప్సాకరంగా, హేయంగా, అతిదారుణంగా, ముందుచూపు లేకుండా విభజించారు. పార్లమెంటులో లైట్లు తీసివేసి, కరెంటు కట్ చేసి, టివిలు మూగబోయేలా చేసి అభ్యంతరం చెప్పిన అధినేతలపై చేయిచేసుకుని, తమ ఇష్టం వచ్చిన రీతిలో దుర్భాషలాడి అతిదారుణంగా రాష్ట్రాన్ని నిట్టనిలువునా చీల్చారు. ఆంధ్రప్రదేశ్‌కు అప్పులు మిగిల్చారు. నిలువు నీడలేని పరిస్థితులు చేశారు. 'తాంబూళాలు ఇస్తున్నాం.. తన్నుకుచావండి' అన్న చందంగా హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పదేళ్ళపాటు ఉపయోగించుకోండంటూ ఉచిత సలహా ఇచ్చారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి మిగులు బడ్జెట్ సమకూర్చారు. అందులో అందరి పాపం లేకపోలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రపంచ బ్యాంక్, ఇతర ప్రపంచ దేశాలు సమకూర్చిన ఆర్థిక వనరులన్నీ హైదరాబాద్‌కే పరిమితం చేయడంతో, అక్కడే లెక్కకు మించిన పరిశ్రమలు, విద్యా సంస్థలు, రైల్వే, రోడ్డు, రవాణాతో పాటు అన్ని రకాల ఆదాయ వనరులను అక్కడే కేంద్రీకృతం చేసి పాలకులు ఘోరమైన తప్పిదానికి పాల్పడ్డారు. ముందుచూపుతో వ్యవహరించకపోవడం వల్ల, రాష్ట్రాన్ని ప్రాధాన్యతా రంగాలలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన పాలకులు కేవలం హైదరాబాద్‌పైనే దృష్టిపెట్టి అభివృద్ధి చేశారు. ఇందులో ముఖ్యమంత్రులందరి పాపం ఉందంటే అతిశయోక్తి కాదు. ఆ పాప ఫలితం ఇప్పుడు అనుభవించాల్సిన పరిస్థితి వచ్చింది. నవ్యాంధ్రప్రదేశ్‌కు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో అప్పగించారు. రాజధాని లేదు.. సొంత ఆస్తులు లేవు.. పరిపాలన సాగడానికి అనువైన పరిస్థితులు లేవు. తొలుత మద్రాసు, ఆ తర్వాత కర్నూలు, తర్వాత హైదరాబాద్, మళ్లీ ఇప్పుడు అమరావతికి పొట్టచేతపట్టుకుని ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనుగడ సాగించడం కోసం పయనమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకుని, సుపరిపాలన అందించడానికి నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా అనుభవశాలి అయిన నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారు. తొలుత విశాఖపట్నాన్ని హుద్‌హుద్ తుపాను వణికించి ఉత్తరాంధ్ర ప్రజలను కష్టాల్లో ముంచెత్తినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడే మకాం వేసి, బస్సు నుండే తన పాలనను కొనసాగించారు. ఉత్తరాంధ్ర పునర్నిర్మాణంలో కృతకృత్యులయ్యారు. ఆ విధంగా రాష్ట్రాభివృద్ధికి అంకురార్పణ చేశారు. కాగా ఈ నెల 27వ తేదీ నాటికి హైదరాబాద్‌లో ఉన్న సచివాలయాన్ని అమరావతికి తరలిస్తున్నారు. దశలవారీగానైనా అన్ని ప్రభుత్వ శాఖలు జూలై మొదటివారానికి అమరావతికి తరలిరావాల్సిందేనని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నారు. తాత్కాలిక రాజధాని నిర్మాణాన్ని పరుగులుపెట్టిస్తున్నారు. స్వయంగా ఆయన వారంలో రెండుసార్లు వెలగపూడి వచ్చి కాంట్రాక్టర్లకు, అధికారులకు, అమాత్యులకు సలహాలు ఇస్తూ, పలు సూచనలు చేస్తూ వస్తున్నారు. అమరావతిని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రాజధానిగా తీర్చిదిద్దే పనిలో చంద్రబాబునాయుడు తలమునకలై ఉన్నారు. అందుకు రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు కావాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పడంలో తప్పులేదు. మొక్కవోని పట్టుదల.. సడలని సంకల్ప బలం.. విరామం ఎరుగని కృషితో ఆయన దేశ విదేశాల్లో పర్యటిస్తూ, రాష్ట్రంలో


➤ మిగతా 2లో..



## విద్యాదాత శ్రీనాథ్ చౌదరి

**రాజధాని ప్రతినిధి, రాయపూడి :** రాజధాని ప్రాంతంలో విద్యాలయాలను ఏర్పాటుచేసి పేద విద్యార్థులకు ఆర్థికసాయం అందించే మల్లెల శ్రీనాధచౌదరిని ముస్లిం కమిటీ రజా ఏ ముస్తఫా, మదర్సా మదీనతుల్ ఉలూం గుల్షనే అహ్మద్ రజా విద్యార్థులు విద్యాదాతగా ఆయనను కొనియాడి సత్కరించారు. అమరావతి లోని రామకృష్ణ హిందూ హైస్కూల్‌లో తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో ఏడాదికి 1200 మందికి విద్యాదానం చేస్తున్నారని కమిటీ అధ్యక్షుడు కరీముల్లా తెలిపారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషుతో పాటు ఉర్దూ, అరబిక్ భాషలు నేర్చుకుంటే ఖురాన్‌లో వెల్లడించిన జీవిత సత్యాలను, ఔన్నత్యాన్ని , విలువలను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. మదర్సాకు ఆర్థిక సాయం చేసి, దానిని అభివృద్ధికి సహకరిస్తానని శ్రీనాథ్ చౌదరి వాగ్దానం చేశారు.

## ఆదర్శ మహిళ



2లో

## ఈవారం రాజధాని

- ఇబ్రహీంపట్నానికి తరలిరానున్న వివిధ ప్రభుత్వ శాఖలు
- 10ఏళ్లలో బాలల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమిస్తాం : చంద్రబాబు
- ఈనెల 21న ఏపీకి ప్రత్యేక జోన్ ప్రకటించనున్న రైల్వేమంత్రి సురేష్ ప్రభు
- హీరో మంచు విష్ణు భార్య వెరోనికాకు తృటిలో తప్పిన ప్రమాదం. ఆమె కారును ఢీకొన్న మరో కారు
- చాంపియన్ ట్రోఫీలో భారత్‌కు రజత పతకం
- ఏపీలో జనాభా తగ్గుదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన
- ఏఎస్పీ కె.శశికుమార్ మృతిపై కొనసాగుతున్న ధర్యాప్తు
- తుని ఘటనలో 10 మంది ముద్దాయిలకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు
- 10 వేల ఉద్యోగాల భర్తీకి ఏపీ ప్రభుత్వం ఆమోదం
- తల్లీబిడ్డల ఆరోగ్యంకోసం ప్రతినెలా 9న మాతృత్వ అభియాన్
- పులిచింతలలో 30 టీఎంసీల నీటి నిల్వ : దేవినేని ఉమ
- తాత్కాలిక రాజధానిలోని సచివాలయానికి తొలిదశలో 6 వేలమంది ఉద్యోగులు
- స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

# కార్పొరేట్ విద్యాసంస్థలు నల్ల ధన కేంద్రాలు

- పుస్తకాల బరువు - బట్టీ చదువులతో విద్యార్థుల ఇక్కట్లు
- ఫీ'జులుం'తో సామాన్య, మధ్యతరగతి ప్రజల అవస్థలు
- విద్యార్థి సంఘాల ఆందోళన - దృష్టి సారించని ప్రభుత్వం



**'రాజధానివార్తలు' ప్రత్యేక ప్రతినిధి:** 'విద్యావ్యాపారీకరణను నివారించేందుకు ఎన్నో చట్టాలున్నాయి. కానీ అవేవీ అమలవుతున్న దాఖలాలు కనిపించడంలేదు. జి.ఓ.యం.యస్. నెంబర్ 26 ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకంటే ఎక్కువ వసూలు చేస్తే జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందే. ఇంటర్ మొదటి సంవత్సరానికి ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు రూ. 1,760, రెండవ సంవత్సరానికి రూ. 1,940 మాత్రమే. కానీ ప్రభుత్వ నిబంధనలు ఎంత యథేచ్ఛగా ఉల్లంఘనకు గురవుతున్నాయో కార్పొరేట్ కాలేజీల వ్యవహారాలు అడుగడుగునా కళ్లకు కడుతున్నాయి. ఇప్పటివరకు చట్టాన్ని అతిక్రమిస్తున్నారంటూ ఏ ఒక్క కాలేజీపై చర్య తీసుకున్న దాఖలాలు లేవు. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రూల్ 1993 ప్రకారం పాఠశాలల్లో ఫీజుల నియంత్రణా అధికారం తల్లిదండ్రుల కమిటీకి దఖలుపడింది. కానీ ఈ నిబంధన అమలవుతుందా అంటే సమాధానం లేదు అనే వస్తుంది. అయినా ఏ విద్యాశాఖాధికారి స్కూల్ యాజమాన్యాలవైపు కన్నెత్తి కూడా చూడరు. ప్రతి పాఠశాల ఫీజులు, ఖర్చుల వివరాలతో జమా పద్దులను జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని కమిటీకి సమర్పించి ముందస్తు అనుమతి తీసుకోవాలి. న్యాయవివాదాల సాకులు వెతుకుతూ అధికారులు ఈ నిబంధనను నీరుగార్చారు. కాగా మంత్రి గంటా శ్రీనివాసరావు మాత్రం ఆయా విద్యా సంస్థల ఫీజుల వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టాలని ఆదేశించారు. ఎన్ని విద్యా సంస్థలకు వెబ్‌సైట్‌లు ఉన్నాయో, ఎవరు అందులో వివరాలు నమోదు చేశారో పట్టించుకునే యంత్రాంగం మాత్రం కరువైంది. విద్యార్థి సంఘాల ఆందోళనను అరణ్యరోదన అవుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లో ఫీజుల జులుంను నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది". 'విద్యా లక్షణం వ్యక్తి నిర్మాణం' అని స్వామి వివేకానంద పేర్కొన్నారు. పూర్వం ఎందరో దాతలు, మిషనరీలు, ప్రముఖ వ్యక్తులు విద్యాదానం కోసం తమ సర్వస్వాల్ని త్యాగం చేశారు. ఆనాడే మధ్యాహ్న భోజన పధకాన్ని కూడా అమలు చేశారు. గురువులను దైవంతో విద్యార్థులు పూజించేవారు. గురువులు కూడా విద్యార్థులను తమ సొంతవారిగా భావించేవారు. విద్యే పరమార్థంగా పేర్కొంటూ భావిభారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దేవారు. రానురాను అన్ని రంగాలలో మార్పులు వచ్చినట్లే విద్యారంగంలో కూడా విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆ మార్పులు ప్రజలకు కొంతమాత్రమే ఉపయోగపడుతున్నాయి. విద్యాదానం అనే మాటకు అర్థం మారింది. విద్య వికాసం కోసం, విజ్ఞానం కోసం, కుటుంబ సంక్షేమం కోసం, సమాజ శ్రేయస్సు కోసం అనే దృక్పథం కూడా మారిపోయింది. విద్య క్రమంగా ఒక పవిత్ర యజ్ఞంగా కాకుండా వ్యాపార దృక్పథంగా మారింది. ఒక పరిశ్రమలా కాకుండా బట్టీ చదువుల కేంద్రంగా మారింది. విద్యార్థులకు మనోవికాసం, విజ్ఞానం, సమాజ పరిజ్ఞానం, ఉపాధి బాట అన్నీ మారిపోయాయి. కేవలం బట్టీ చదువులు మాత్రమే కనిపిస్తున్నాయి. ఈ చదువుల కోసం ఎల్‌కేజి నుండి ఉన్నత చదువుల వరకు లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థులకు పుస్తకాల భారం, పనిభారం, విశ్రాంతిలేని వాతావరణం, క్రీడా, సాంస్కృతిక, సాహిత్య, వినోద కార్యక్రమాల సమ్మేళనాలు కనిపించడంలేదు. వేళాపాళా లేదు. ఆదివారం, పండుగ సెలవులు అనే మాటే లేదు. అంతా వ్యాపారమయమైంది. కార్పొరేట్ విద్య ఖరీదైన విద్యా నిలయాలుగా, ఒక ఫ్యాషన్ కేంద్రాలుగా మారిపోయాయి. కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రజలను, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించడం వారి నుండి లక్షలాది రూపాయలు రకరకాల కారణాలతో వసూలు చేయడం, కోట్లకు పడగలెత్తడం జరుగుతోంది. గతంలో మద్యం సిండికేట్ల మాటలు, చేష్టలు మనకు

➤ మిగతా 4లో..




## రంజాన్ వేళలు



ఇస్ దుఆ కో కస్‌రత్ సే పఢే.
అల్లాహుమ్మర్ హమ్‌నా యా అర్‌హమర్ రాహిమీన్

| తారీఖ్ | రోజే | రోజా | సహరీకా ఆఖ్‌రీ వఖ్త్ | ఇఫ్తార్ కా వఖ్త్ |
|---|---|---|---|---|
| 20-6-16 | పీర్ | 14 | 4-11 | 6-46 |
| 21-6-16 | మంగల్ | 15 | 4-11 | 6-47 |
| 22-6-16 | చహర్‌షంబ | 16 | 4-11 | 6-47 |
| 23-6-16 | జుమేరాత్ | 17 | 4-12 | 6-47 |
| 24-6-16 | జుముఅ | 18 | 4-12 | 6-47 |
| 25-6-16 | హఫ్త | 19 | 4-12 | 6-48 |
| 26-6-16 | ఇత్‌వార్ | 20 | 4-12 | 6-48 |

సహరీకే ఆఖరీ వఖ్త్ కే 5 మినిట్ బాద్ ఫజర్‌కీ ఆజాన్ దీజాయే

# రాజధాని వార్తలు
కలం

## జగన్‌కు తత్వం బోధపడింది...

ఎట్టకేలకు ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డికి తత్వం బోధపడింది. ఇంతవరకు పార్టీయే తాను..తానే పార్టీ అనుకున్న ఆయన మొదటి సారిగా ఇంటింటికీ వైసీపీ కార్యక్రమాన్ని జూలై 8 నుంచి ప్రారంభించనున్నారు. అధికార పార్టీ ఆకర్ష మంత్రం జపిస్తూ వైసీపీ ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకుంటుండటంతో నాయకులు కరువైపోయిన ఆయన క్రమంగా కోలుకొని పార్టీ పటిష్టపర్చుకుంటానికి పకడ్బందీ ప్రణాళికలను అమలు జరపాలనుకుంటున్నారు. నిజానికి 1983లో కాంగ్రెస్‌నుంచి తెలుగుదేశంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు మొదట పార్టీ పటిష్టతకు మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. గ్రామ, పంచాయితీ, మున్సిపాలిటీల్లో తెలుగుదేశం పార్టీ కమిటీలను ఏర్పాటు చేసి, పార్టీని ప్రజలవద్దకు తీసుకువెళ్లారు. గతేడాది లోకేష్ కూడా పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి బీమా సదుపాయం అందచేశారు.

వైసీపీ ఎమ్మెల్యేలంతా పార్టీకి, తమ పదవికి రాజీనామా చేయకుండా పదుల సంఖ్యలో అధికార పక్షంలో వలసలుగా వెళుతున్న సమయంలో ఆయనకు పరితాపం కలిగి గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి పూనుకున్నట్లుంది. స్థానిక ఎన్నికల్లో కూడా కమిటీలు లేకుండానే ఎన్నికలకు సిద్ధపడి గెలుపును జారవిడుచుకుంది. ప్రస్తుతం పంచాయతీ, మున్సిపల్ స్థాయి నుంచి కమిటీలు ఏర్పాటుచేసి, అధికార పార్టీ విఫలం చెందిన అంశాలు, అమలు చేయవలసిన కార్యక్రమాల గురించి చెబుతూ పార్టీ నిర్మాణాన్ని చేబడితే ఆ పార్టీకి మనుగడ ఉంటుంది. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి తనకంటూ ఓ కోటరీని ఏర్పాటు చేసుకున్నారు. అయితే అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవనే రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం పార్టీ సిద్ధాంతాలు కానీ, మాట నిలకడత్వంగానీ ఎక్కడా కనిపించడంలేదు. ఎన్నడూ లేనివిధంగా అధికారపక్షంలోకి కప్పదూకుడులు దూకి ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారని చెప్పక తప్పదు. ఈ పరిస్థితుల్లో పకడ్బందీగా ద్వితీయ శ్రేణి నాయకులను తయారు చేసుకోవడం, జంపింగులకు పాల్పడిన నాయకులను ప్రశ్నించే పార్టీ అనుచర, కార్యకర్తలను సిద్ధం చేసుకోవడం చాలా అవసరం. అప్పుడే నాయకులకు ప్రజలంటే కాస్త గుర్తింపు, గౌరవాలు ఉంటాయి. ప్రజలు చాలా వరకు పార్టీలను చూసి ఓటు వేస్తారు. గెలిచిన తర్వాత ప్రజాపక్షంగా ఉండాల్సింది పోయి అధికార గణాన్ని ప్రశ్నించకుండా స్వార్థంతో పార్టీలు ఫిరాయిస్తే ప్రశ్నించే కమిటీలు ఉండాలి. అలా ముందుకు వెళ్లగలిగితే భవిష్యత్ ప్రతిపక్షానిదే అవుతుంది. ఒంటెద్దు పోకడకుపోతే మళ్లీ చరిత్ర పునరావృతం అవుతుంది. ఇప్పటివరకు తన తండ్రి వీరవిధేయులతోనే పార్టీని కొనసాగిస్తున్న జగన్ తన స్వయం శక్తితో పార్టీ పునర్నిర్మాణాన్ని చేపట్ట వలసి ఉంది. ఏదో ఆరంభశూరత్వం చూపకుండా రాజకీయాల్లో పట్టును కొనసాగించాలంటే మాత్రం గుండెగుండెకు పార్టీ సందేశం పెంచడం ప్రజల్లో అవగాహన పెంచడం సరైన చర్యే.

పార్టీలు ఏవైనా వాటికంటూ సిద్ధాంతాలు, ఆచరణ, క్రమశిక్షణ, నైతిక విలువలు చాలా ముఖ్యం ... ఏరు దాటేవరకు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడిమల్లన్న రాజకీయనాయకులను ప్రజలు తప్పకుండా నిలదీయాలి. ప్రస్తుత రాజకీయాలను చూసి ప్రజలు నివ్వెరపోతున్నారు. ఏది ఏమైనా రాజకీయాల పార్టీని బలోపేతం చేసుకునే దిశలో విలువలకు ప్రాధాన్య ఇవ్వడం ఏ పార్టీకైనా ముఖ్యం.. పార్టీ మారేవారిని విలువలు లేనివారిగా గుర్తించి అదేరోజు పదవిపోయేలాగా చట్టాన్ని సవరించాలని కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు కోరడం ఎంతైనా ముదావహం. పార్టీ ఫిరాయింపులు ఉభయ తెలుగురాష్ట్రాల్లోనే కాకుండా దేశం మొత్తం జరగడం ప్రజలను, రాజకీయ వేత్తలను ఆందోళనకు గురిచేస్తున్న ప్రస్తుత తరుణంలో చట్టాన్ని మరింత కఠినతరం చేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది. పార్లమెంటులో జగన్ ఎంపీలు తో సహా మిగతా అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు కొత్తచట్టాన్ని తీసుకురావడంలో ప్రముఖ పాత్ర వహించాలి... తమ పార్టీ సభ్యులను కాపాడుకుంటూనే, ప్రజసామ్యాన్ని పరిరక్షించేందుకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటానికి రాజకీయ నాయకులంతా కృషిచేయాలి.

# ఆదర్శ మహిళ



పరిటాల సునీత రాజకీయాల్లోకి వస్తారని గాని, రాణిస్తారని గాని, మంత్రి పదవినలంకరిస్తుందని గాని ఊహించి వుండరు. ఇంటిపని, వంటపని మినహాయించితే ఆమెకు మరో విషయమే తెలియదనటం అతిశయోక్తి కాదు. భర్త రవీంద్ర ఇంటి వ్యవహారాలు, వ్యవసాయం సంగతులు పట్టించుకోకుండా, రాజకీయల్లో తలమునకలవుతుంటే అన్నీతానై అన్ని వ్యవహారాలు తానే చూసుకొనేది. ఆప్యాయత కురిపించే తల్లిగా వుండేది. భర్త అర్ధరాత్రి దాటాక అనుచరులతో ఇంటికి వస్తే వారందరికీ వండి వడ్డించటంలో గృహిణిగా ఆదర్శ పాత్ర పోషించటం మాత్రమే ఆమెకు తెలిసిన బాధ్యత. పెద్దగా చదువులు నేర్వకపోయినా ఇతరులను గౌరవించటం, వారిని ఆదరించటం, స్వంత వ్యవహారాన్నీ స్వయంగా చక్కబెట్టుకోవటంలో ముందేండేది. "నొప్పింపక-తానొవ్వక" అన్న విధంగా ఎవరిని నొప్పించకుండా, వ్యవహారాలన్నీ తానే చక్కబెట్టు కొనేది. భర్త ఆకాల మృత్యువాత పడకుండా వుంటే ఆదర్శ గృహిణి గానే కొనసాగేది. వంటింటికే పరిమితమయ్యేది. విలాసవంతమైన జీవితం గడపటానికి ఆమెకు ఆర్థిక, అంగబలాలు పుష్కలంగా వున్నాయి. అయినా ఆమెకు పుట్టినిల్లు, మెట్టినిల్లు మినహాయించితే మరో ప్రదేశం తెలియదు. చిన్నతనంలోనే దగ్గర బంధువు రవీంద్రతో వివాహమైంది. వివాహం అనంతరమే ఆమె పదవ తరగతి పరీక్షలు రాసింది. భర్త మాట జవదాటకుండా ఆమె దాంపత్య జీవితం కొనసాగించింది. ముగ్గురు పిల్లలకు తల్లైంది.

భర్త రాజకీయాలతో తల మునకలైన దశలో, పిల్లలకు తండ్రి, తల్లీ కూడా తానై, వారిని తీర్చిదిద్ది, వారి భవిష్యత్తుకు బాటలు వేసింది. భర్త చాలాకాలం అజ్ఞాత వాసంలో వుండటం వల్ల ఇంటి వ్యవహారాలు, వ్యవసాయం స్వయంగా నిర్వహించుకోవలసి వచ్చినప్పుడు కూడా జంకు, గొంకు లేకుండా ముదుకు సాగింది. భర్తనే ఆదర్శంగా తీసుకొని, అన్నార్తులను, ఆప్తులను ఆదుకునే ప్రయత్నం చేసింది. భర్త అజ్ఞాత వాసంలో వెన్నపుడే సునీతకు బయట ప్రపంచచం గురించి తెలిసింది. భర్తకు శత్రువులు ఎక్కువని తెలిశాక, ప్రతి భార్య కోపగించుకోవడం, అటు తల్లి దండ్రులను కూడా చీదరించుకోవటం మానవ నైజం. సునీత అలాంటి ఆవేశ కావేశాలకులోను కాలేదు. భర్త అడుగుజాడలే తనకు ఆదర్శమని విశ్వసించింది. ఒక విధంగా చెప్పాలంటే భర్త అజ్ఞాత వాసంలో వున్న రోజుల్లోనే ఆమెకు నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి. భర్త అనుచర గణాన్ని ప్రత్యర్థులు పలు ఇబ్బందులకు గురి చేసేవారు. అష్టకష్టాలు కల్పించి, కొందర్ని హతమార్చారు. వారందర్నీ ఆదుకోవటం తన విద్యుక్త ధర్మమని సునీత భావించారు. ఆపదల్లో వున్న అనుయాయులను ఆదుకొనే ప్రయత్నం చేశారు. ఖర్చుకు వెనుకాడకుండా, కష్టాల్లోవున్న అనుచరుల కుటుంబాలకు చేదోడు వాదోడుగా వుండేవారు. పరిస్థితులను అవగాహన చేసుకున్నాక, భర్త ఎంత ప్రమాదకరం పరిస్థితుల్లో వున్నాల్లో పసిగట్టాక, పిల్లల్ని ఈ వాతావరణానికి దూరంగా వుంచి, చదివించాలని తలపించారు. అది కొంత కాలమే సాధ్యం, వారి వయసులు పెరగటం, ప్రపంచ పోకడలను అర్థం చేసుకోవటం మానవ నైజం, ప్రకృతి సహజం. విధి వక్రించి పరిటాల రవీంధ్ర హత్యకు గురయ్యారు. పిల్లలు

| గౌ ॥ పరిటాల సునీత | |
|---|---|
| పౌర సరఫరాలు, ధరల నియంత్రణ,వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి | |
| సెల్ | : 97044 79333 |
| మెజానిటీ | : 8,013. |
| నియోజకవర్గం | : రాప్తాడు. |
| జిల్లా | : అనంతపురం |
| పుట్టినతేది | : 1970 మే 28. |
| విద్యార్హత | : యస్.యస్.సి. |
| జన్మ స్థలం | : వెంకటాపురం, రామగిరి మండలం |
| భర్త | : రవీంద్ర |
| తల్లిదండ్రులు | : సరస్వతి, కొండయ్య |
| సంతానం | : శ్రీరామ్, సిద్ధార్ధ, స్నేహ |

తామున్న పరిస్థితిని అంచనా వేసుకోవటానికి, అవగాహన చేసుకోటానికి ఎక్కువ సమయం పట్టలేదు. వారు కూడా ఆవేశ పడితే... తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకొంటే.., ముందు ముందు పరిస్థితులెలా ఉంటాయనే విషయం ఊహించ లేకపోయింది. 2004 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం రాలేకపోయినా, పెనుగొండ నియోజకవర్గం నుంచి రవీంధ్ర 22 వేలకుపైగా మెజారిటీతో విజయం సాధించారు. నాల్గుసార్లు వరుస విజయాలు సాధించారంటే ఆయనకు ఆ నియోజక వర్గం ఓటర్లు ఎంత బ్రహ్మరథం పట్టారో అంచనా వేసుకోవచ్చు.

అంతకు ముందు తీవ్రవాద నాయకునిగా ముద్ర వేసుకొని, అజ్ఞాత వాసం నుంచి బయటకు వచ్చిన రవీంధ్రను తెలుగుదేశం పార్టీ వ్యవస్థాకులు నందమూరి తారక రామారావు గారు పార్టీలోకి ఆహ్వానించారు. నందమూరి ఎంతో ముందు చూపున్న నాయకులే కాదు. మంచి చెడులను బేరీజు వేసి, చూసుకొని, మంచికి ప్రాధాన్యత నిచ్చే నాయకులు కూడా. ఆ ఏడాదే జరిగిన ఎన్నికల్లో రవీంధ్రను పెనుగొండ నియోజక వర్గం నుంచి పోటీ చేయమని ప్రోత్సాహించారు. ఆ ఎన్నికల్లో 28 వేలకు మించిన మెజారిటీతో విజయం సాధించారు. 1994లో తొలి విజయమే ఆయన్ని మంత్రిని చేసింది. రామారావుగారి మంత్రివర్గంలో పరిటాల రవి కార్మిక శాఖమంత్రిగా కొనసాగారు. 1995లో పార్టీలో సంక్షోభం ఏర్పాడినపుడు నందమూరి వెంట నడిచారు. మనస్తాపం చెంది శాసన సభ్యత్వానికి కూడా రాజీనామా చేశారు. అటు తర్వాత తెలుగు దేశంలో చేరి 1996 ఉప ఎన్నికల్లో తెలుగు దేశం అభ్యర్థిగా పోటీ చేసి, 60 వేల మెజారిటీతో ఘన విజయం సాధించారు. అంత పెద్ద మెజారిటీ సాధించిన వారు అప్పటికీ రాష్ట్రంలో చాలా తక్కువ మంది ఉన్నారు. 1999,2004ల్లో కూడా పెనుగొండలో ఆయన్నే విజయలక్ష్మి వరించింది. ఈ నియోజక వర్గం నుంచి నాల్గుసార్లు రవీంధ్ర విజయం సాధించగా, 2005 ఉపఎన్నికల్లో సునీత భర్త స్థానంలో పోటీచేసి గెలుపొందారు. 2009 పెనుగొండ నియోజకవర్గం రద్దయి, రాప్తాడుగా రూపుదిద్దుకొంది. 2009, 2014ల్లో టి.డి.పి. అభ్యర్థిగా పోటీచేసిన సునీత వరుస విజయాలను అందు కొన్నారు. హ్యాట్రిక్ విజయాలే ఆమెకు మంత్రివర్గంలో చోటు కల్పించాయి.

**- నవ్యాంధ్ర మంత్రులు సభాపతులు**

### సునీత రాజకీయ ఆరంగ్రేటం

అత్తమామల పట్ల అణుకువగా, భర్తచాటు భార్యగా జీవితం కొనసాగించాలని ప్రతి తెలుగింటి ఆడపిల్ల అభిలాషపడుతుంది. పల్లెటూళ్ళలో పుట్టి పెరిగిన వారిలో ఈ లక్షాణాలు మరీ ఎక్కువ. సునీతకు అలవడిన సుగుణాలు కూడా అవే. మనిషి అభిప్రాయాలన్నీ సానుకూల మవటానికి కొన్ని కొన్ని అవరోధాలు ఏర్పడుతాయి. అభిప్రాయలకు భిన్నంగా నడుచుకోవలసిన పరిస్థితులు ఉత్పన్నమౌతాయి. సునీత విషయంలో కూడా సరిగ్గా అలాగే జరిగింది. భోజనానికి వస్తానని చెప్పివెళ్ళిన భర్త బాంబుల దాడికి గురయ్యారని తెలిశాక ప్రతి ఇల్లాలు తల్లడిల్లిపోతుంది, శోక సముద్రంలో మునిగి కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది , అట్టి విపత్కర సమయంలోకూడా ఆమె భర్త ఆశయాలకు అనుగుణంగా వ్యవహరించింది. ఆడపిల్లలు కంట తడిపెడితే భర్త రవీంద్ర సహించరు. ఆమె కూడా భర్త ఆశయాలను అమలుచేయటంలో రాజకీయ ప్రవేశం అనివార్యమైంది. తనను నమ్మిన వాళ్ళను రక్షించుకోవటం ఆమెకు ప్రప్రథమ కర్తవ్యమైంది. ఖర్చుకు వెనుదీయకుండా భర్త ఆశయాలన్నింటినీ కొనసాగించటానికే నిశ్చయించు కొంది. అదే సమయంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఉప ఎన్నికల్లో పోటీ చేయమని సూచించాడు. భర్త మరణించి ఏడాది కాకముందే పోటీకి దిగటానికి ఆమె ఇష్టపడలేదు. వేలాదిమంది ఇంటికి వచ్చి, పోటీచేయమని ప్రాధేయపడ్డారు. ఆదే సమయంలో పరిస్థితిని మరో కోణంనుంచి పరిశీలించింది. పార్టీ ఆశయం ప్రకారం తన కుటుంబంలోని వారు పోటీచేయాలి. తాను కాదంటే తన కొడుకులను సిద్ధంచేస్తారు. కన్నకొడుకు రాజకీయాల్లోకి వస్తే....ఇక ఆలోచించకలేక పోయింది. పోటీకి సిద్ధపడింది. తొలి ప్రయత్నంతోనే విజయం సాధించింది.

లైబ్రెరీ సెంటర్ వద్ద పడగొట్టిన జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం



## తుళ్లూరులో రోడ్డు ఆక్రమణల తొలగింపు

**బాబూరావు, రాజధాని ప్రతినిధి -తుళ్లూరు :** రాజధాని ప్రాంతం తుళ్లూరుతో పాటు పెదపరిమిలో అధికారులు రోడ్డు ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ముందుగా తుళ్ళూరు గ్రంథాలయం వద్ద ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలను తొలగించిన అధికారులు మంగళవారం నుంచి దుకాణాలను తొలగించారు. కొన్ని ఇళ్లను పాక్షికంగా కూలగొట్టారు. పుష్కరాల నిర్వహణ, రాజధాని నిర్మాణం నేపథ్యంలో ఆర్ అండ్ బి రహదారికి ఇరుప్రక్కల ఉన్న ఆక్రమణలను ప్రొక్లెయినర్‌తో తొలగిస్తున్నారు. తుళ్ళూరు ఆర్ సియం చర్చి నుంచి గుంటూరు వైపు వెళ్ళే రహదారి పొడవున ఉన్న ఆక్రమణలను తొలగించారు. దీంతో రోడ్డు ప్రక్కన ఉన్న చిరు వ్యాపారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎస్సీలకు చెందిన కొన్ని గృహాలను అధికారులు కూలగొట్టడంతో ప్రత్యామ్నాయం లేకుండా పోయిందని బాధితులు వాపోయారు.తుళ్ళూరుతో పాటు పెదపరిమి, నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలోను రోడ్డు ఆక్రమణల తొలగింపు కార్యక్రమంను అధికారులు చేపట్టారు.


రోడ్డు ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం




# రెండేళ్లు

➤ మొదటి పేజీ తరువాయి

పెట్టుబడులను ఆకర్షిస్తూ భారతదేశ చిత్రపటంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలబెట్టడానికి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారు. జాతీయ అభివృద్ధి రేటు భారతదేశంలో 7.3 ఉంటే ఎక్కువగా సమస్యల సుడిగుండంలో ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు 10.5 శాతం వచ్చేలా ఆయన చేశారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో వృద్ధిరేటును 15 శాతం సాధించేలా కృషి చేయాలని చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశం చేస్తున్నారు. రాజధాని కోసం 33 వేల ఎకరాలను రైతుల నుంచి సేకరించిన ఆయన రాష్ట్రంలో, ప్రత్యేకించి అమరావతిలో పారిశ్రామిక విప్లవాన్ని తీసుకురావడానికి, రాజధానికి రాష్ట్రం నలుమూలల నుండి రోడ్డు, రైలు మార్గాలను, విమానయానాన్ని తీసుకురావడానికి ఆయన ప్రణాళికలు రూపొందించారు. నాలుగవ పారిశ్రామిక విప్లవం పేరుతో దేశ విదేశాల్లో పర్యటించి ఇప్పటికే కొన్ని పరిశ్రమలను తీసుకురాగలిగారు. చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రముఖ ఆర్థిక వేత్త, రిజర్వు బ్యాంకు గవర్నర్ రఘురామరాజన్, మరో ఆర్థిక నిపుణులు స్వామినాథన్, ప్రముఖ పాత్రికేయుడు శేఖర్ గుప్తా తదితరులు అభినందించారంటే అతిశయోక్తి కాదు. 2022 నాటికి దేశంలో మూడవ అగ్రగామి రాష్ట్రంగా, 2029 నాటికి నెంబర్-1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించడానికి ముఖ్యమంత్రి విజన్-2029ను రూపొందించారు. 2050 నాటికి పెట్టుబడులను ఆకర్షించడంలో ప్రపంచానికే గమ్యస్థానంగా చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. ఒకవైపున అభివృద్ధి, మరోవైపున సంక్షేమాన్ని సమన్వయం చేసుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. పాలనలో టెక్నాలజీని విపరీతంగా ఉపయోగిస్తూ వాటి ఫలాలను ప్రజలక అందించడానికి కృషి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెన్షన్లు అందుకుంటున్న ప్రజలు 43.75 లక్షలు కాగా, వారి కోసం 480 కోట్లు నెలకు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో 35.74 లక్షల మంది లబ్దిదారులకు నెలకు 394 కోట్లు ఖర్చు చేస్తోంది. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేయడం వల్ల 54.98 లక్షల మంది ఉపశమనం పొందారు. వారికి 19,669 కోట్ల రూపాయలు బ్యాంకులు చెల్లించాయి. అదేవిధంగా వ్యవసాయం, ఉద్యాన రైతులకు కలిపి మరో రూ.384.47 కోట్లు రద్దు చేశారు. మొత్తం వడ్డీతో సహా ఇప్పటివరకు రైతులకు రూ.24 వేల కోట్లు చెల్లించినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇక రాష్ట్రంలో 4.30 కోట్ల మందికి ఒక్క రూపాయికే కిలో బియ్యం పథకం అమలవుతోంది. మహిళలకు దీపం పథకం కింద వంట గ్యాస్ కనెక్షన్లు ఇస్తున్నారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు వారి ముఖ్యమైన పండుగల సమయంలో చంద్రన్నకానుకలు అందిస్తున్నారు. సంక్రాంతి పండుగకు పేద, బడుగు వర్గాలకు ఒక కోటి 30 లక్షల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు ఉచితంగా ఇచ్చారు. అదేవిధంగా క్రిస్మస్, రంజాన్ సందర్భాలలో కూడా ఆయా సామాజికవర్గాల వారికి ఉచితంగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఇక భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125వ జయంతి సంవత్సరాన్ని పురస్కరించుకుని ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీ నుండి ఏడాది పాటు ఉత్సవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర రాజధాని నగరమైన అమరావతిలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి, అక్కడే 15 ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకుంది. ఎస్సీ సబ్‌ప్లాన్ కోసం 2016-17 సంవత్సరానికి బడ్జెట్‌లో రూ.8,724 కోట్లు కేటాయించారు. చంద్రన్న చేయూత పథకంలో రూ.20 కోట్లతో పది వేల మంది నిరుద్యోగ ఎస్సీ యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్నారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి కింద విదేశాలలో చదివే 117 మందికి రూ.8.65 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలో 76,426 మంది ఎస్సీ కుటుంబాలకు రూ.591.24 కోట్ల విలువైన రుణాలు ఇవ్వాలని ప్రణాళికలు రూపొందించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమానికి ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో, విదేశాల్లో విద్య - స్వదేశంలో సివిల్స్ పథకాన్ని అల్లూరి సీతారామరాజు మెమోరియల్ గిరిజన మ్యూజియాన్ని, బీసీల సంక్షేమం కోసం బీసీ సబ్ ప్లాన్ ద్వారా 25 శాతం నిధులు, నేటి వసతిగృహాలు రేపటి రెసిడెన్షియల్ స్కూల్స్‌గా మార్పు, రాష్ట్రంలో 24,309 మంది చేనేత కుటుంబాలకు, 674 చేనేత స్వయం సహాయక బృందాలకు రూ.110 కోట్లకు పైగా రుణాలను మాఫీ చేశారు. కాపుల సంక్షేమానికి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. కాపు యువతకు రుణాలు ఇవ్వడానికి రూ.1300 కోట్లు ఖర్చు చేశారు. రిజర్వేషన్లు కల్పించడానికి జస్టిస్ మంజునాథ కమిషన్‌ను ఏర్పాటు చేశారు. మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.710.57 కోట్లు కేటాయించారు. మహిళా సంక్షేమానికి రూ.10,298 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. శ్రమజీవుల కోసం రాష్ట్రంలో 8 లక్షల మంది డ్రైవర్లు, ఇతర కార్మికుల కోసం రూ.5 లక్షల మేరకు ప్రమాద బీమా పథకాన్ని ప్రారంభించారు. కోటి మంది కార్మికులకు ఈ పథకాన్ని వర్తింపజేసేందుకు ప్రణాళికలు రూపొందించారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. పట్టిసీమ పథకం ద్వారా గోదావరి నీటిని కృష్ణా జిల్లాకు తరలించి గోదావరి-కృష్ణా నదుల అనుసంధానానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. జలసిరిని ఒడిసిపట్టడానికి నీరు-చెట్టు, పంట సంజీవని, ఇంకుడుగుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీల్లో డిజిటల్ విప్లవానికి, ప్రపంచస్థాయి విద్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. అమరావతి నగరాన్ని సాటిలేని నగరంగా చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారు. రెండేళ్ల పాలనను స్మరించుకుంటూ నవనిర్మాణ దీక్షతో ప్రారంభించి మహాసంకల్ప దీక్షతో ముగించారు. రాష్ట్ర ప్రజలను భాగస్వాములను చేశారు. ఈ విధంగా రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేని ప్రాంతంగా తయారు చేసి గత ఏడాది గోదావరి పుష్కరాలు నిర్వహించిన అనుభవసారంతో ఈ ఏడాది ఆగస్టు 12 నుండి జరగనున్న కృష్ణా పుష్కరాలకు చంద్రబాబునాయుడు, వారి బృందం, అధికార యంత్రాంగం, మంత్రులు సంసిద్ధులవుతున్నారు.

# ఇకపై తిన్నగా కొండవీటి వాగు

- వాగు దిశ మార్పునకు యుద్ధప్రాతిపదకన పనులు
- రాజధానికి ముంపు బాధ తప్పించేందుకు..
- రూ.400 కోట్లు కేటాయింపు

**రాజధాని ప్రతినిధి - తాడేపల్లి :** కొండవీటి వాగు వంపులకు కత్తెరపడుతోంది. వంపులను తొలగించడంలో భాగంగా పూడికతీత పనులు శరవేగంగా సాగుతున్నాయి. అమరావతి రాజధాని నేపథ్యంలో నిండా మునగకముందే మేల్కొనడంలో భాగంగా వాగు వంపులను సరిచేస్తున్నారు. కొండవీటి వాగు మలుపులను తొలగించి పొడవున్నాయి. ఫరంగిపురం కొండవీటి కొండల్లో పుట్టిన కొండవీటి వాగు రాజధాని 29 గ్రామాల్లో రైతుల పాలిట ముంపు వాగుగా ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏటా ఈ వాగుకు వరదలు వస్తుండడంతో రైతులకు దు:ఖాన్ని మిగిల్చేది. కొండవీటి వాగు 39 కిలోమీటర్ల పొడవునా 800లకు పైగా మలుపులు తిరిగి, వివిధ ప్రాంతాలను కలుపుతూ, వరద సమయంలో తుళ్ళూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల పంట పొలాలను ముంచెత్తుతుంటుంది. ఈ నేపథ్యంలో కొండవీటి వాగు పొడవు తగ్గించేలా పూడికితీత పనులు ఇప్పటికే ప్రారంభించారు. పెనుమాక గ్రామం, కృష్ణాయపాలెం మధ్య వాగు 2 కిలోమీటర్లు పొడవు ఉండగా, దాన్ని కిలోమీటర్‌కు తగ్గించి మలుపులు లేకుండా చేయడానికి పనులు ఇప్పటికే ప్రారంభించారు. పెనుమాక గ్రామం, కృష్ణాయపాలెం మధ్య వాగు 2 కిలోమీటర్ల పొడవు ఉండగా, దాన్ని కిలోమిటర్‌కు తగ్గించి మలుపులు లేకుండా చేయడానికి పనులు ప్రారంభించారు. కొండవీటి వాగుకు వరదలు వచ్చినా రాజధాని ప్రాంతం మొత్తం మునగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. రూ.400 కోట్లతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. 39 కిలోమీటర్లు ఉన్న వాగులో మలుపులను తొలగించి 9 కిలోమీటర్ల మేర పొడవు తగ్గించనున్నట్టు అధికారులు తెలిపారు.




కృష్ణాయపాలెంలో జరుగుతున్న పూడిక తీత పనులు, (ఇన్‌సెట్‌లో) వెంకటపాలెంలో శరవేగంగా పూడిక తీత పనులు


కృష్ణాయపాలెంలో రోడ్డు వైడెనింగ్ కోసం కూల్చిన భవనాలు

# అలా...అలా..ఆకాశానికి

**ఆ**కాశంలో విమానం శబ్దం వినిపించినప్పుడు అందరి పిల్లలానే తను వాకిట్లోకి వచ్చి చూసి సంతోషించలేదు ఆయేషా అజీజ్... దానిమీద మమకారాన్ని పెంచుకుంది. ఎప్పటికైనా తను కూడా విమానాన్ని నడపాలనుకుంది. ఒక రోజు వాళ్ల నాన్నతో చెప్పింది నాన్నా నేను కూడ విమానం నడుపుతా అంది. వాళ్లనాన్న నువ్వేంటి విమానం నడపడమేంటి కుదర్దు చదువుకో చాలు... అనలేదు... తర్వాత చూద్దాం అనికూడా దాటవేయలేదు. టెన్త్ కాగానే బొంబాయిలోని ఫ్లైయింగ్ క్లబ్‌లో చేర్పించారు. ప్రతిరోజు స్కూలుకు వెళ్లటం వీకెండ్స్‌లో ఫ్లయింగ్ క్లబ్‌లో క్లాసులు తీసుకోవడం ...

నాకు సాహసాలంటే ఇష్టం..కొత్తప్రదేశాలకు వెళ్లడం...కొత్తవాళ్లను కలుసుకోవడం నాకు చాలా ఇష్టమని చెబుతుంటుంది....16 ఏళ్లకే స్టూడెంట్ పైలెట్ లైసెన్స్ పొందింది ఆయేషా, ప్రస్తుతం 200 గంటల శిక్షణ పూర్తి చేసుకొని కమర్షియల్ పైలెట్‌గా లైసెన్స్ పొందటానికి సిద్దంగా ఉంది... ఇంతటి విజయాన్ని తన తల్లిదండ్రులకే చెందాలంటుందామె... అతి చిన్నవయస్సులో లైసెన్స్ పొందిన తనకు నాసాను సందర్శించే అవకాశం వచ్చిందని, వ్యోమగామి జాన్ మెక్‌బ్రిడ్‌ను అక్కడే కలుసుకున్నానని ఆమె తెలిపారు. తనకెంతో ఇష్టమైన సునీత విలియమ్స్‌ను 2013 భారత్‌లోని వరేలీలో కలుసుకున్నానని అక్కడే ఆమెకు నాసాలోని అనుభవాలైన స్కూబా డైవింగ్, మూన్‌వాక్, బన్నీవాక్‌ల గురించి చెప్పానంది.





ఆయేషా అజీజ్

నిజానికి వ్యోమగాములంతా వీటిలో నైపుణ్యం పొందిన వారేనని చెబుతుంది ఆయేషా.. పురుషాధిక్యత ఈ రంగంలో ఎక్కువగా కనిపిస్తుందని అయినా తాను బొంబాయిలో 40 వ బ్యాచ్ ఫ్లైయింగ్ స్క్వాడ్‌లో చేరానని చెప్పారు. ప్రస్తుతం ఏవియేషన్ బీఎస్సీ మూడోసంవత్సరం చదువుతున్న ఈమె బ్యాచ్‌లో కేవలం ముగ్గురే మహిళలమున్నామన్నారు. ప్రస్తుతానికి ఆమె సింగిల్ ఇంజన్ విమానాలయిన సెస్నా 152, సెస్నల్ 172 సమర్థవంతంగా నడపగలదు. త్వరలో యుద్ధవిమానాలను నడిపే నైపుణ్యాన్ని అలవరచుకోవాలని తహతహలాడే ఆమె ఇప్పటికీ

ఆమె

అమ్మాయిలకు బిర్యానీ వండటం వచ్చా అని అడిగేవారే ఎక్కువగా ఉంటారని నవ్వుతారు ఆయేషా... మామూలుగా అయితే ఏదైనా వాహనానికి ఇబ్బంది ఏర్పడితే రోడ్డుమీద ఆపి బాగుచేసుకుంటారు.

అదే విమానానికైతే ఆకాశంలో ఆపడం కుదరదు గనుక, చాలా జాగరూకతతో వ్యవహరించాలనీ, భూమ్యాకర్షణశక్తి కి వ్యతిరేక దిశలో విమానాన్నినడిపేందుకు అప్పటికప్పుడు తీసుకునే నిర్ణయాలు, సమయస్ఫూర్తి, దీక్ష, పట్టుదల చాలా ఉండాలంటారు ఆమె..

## వ్యవసాయ కార్మికులకు ఉపాధి పనుల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

**బాబూరావు, రాజధాని ప్రతినిధి-తుళ్లూరు :** రాజధాని ప్రాంతంలో వ్యవసాయకార్మికులకు ఉపాధి పనులు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు విమర్శించారు. గత సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాజధాని ప్రాంతంలోని పలుగ్రామల్లో పర్యటించి వ్యవసాయ కార్మికుల స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం తుళ్ళూరు సీఆర్‌డీఏ కార్యాలయం ఆవరణలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు విలేకరులతో మాట్లాడుతూ రాజధాని ప్రకటన అనంతరం వ్యవసాయ కార్మికులకు 365 రోజులు ఉపాధి పనులు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. కానీ హామీ అమలులో ఘోరవైఫల్యం చెందారన్నారు. తుళ్లూరు మండలంలో జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 11 వేల మందికి జాబ్ కార్డులు ఉండగా కేవలం 1500 మందికి మాత్రమే ఉపాధి పనులు కల్పించారని ఆయన చెప్పారు. ఉపాధి హామీ కింద రూ.206 రోజువారీ కూలీ ఇవ్వాల్సి ఉండగా తగ్గించి ఇస్తున్నారని మండిపడ్డారు. వెలగపూడి నర్సరీలో పనిచేస్తున్న మహిళా కూలీలకు కేవలం రూ.40 ఇస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. రాజధాని ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు రూ.2,500 ఫించన్ 3 నెలలుగా ఇవ్వకుండా ప్రస్తుతం బ్యాంకుల్లో జమ చేస్తున్నామంటూ కేవలం ఒక్క నెల ఫించన్ మాత్రమే చెల్లించడం దారుణమన్నారు. వ్యవసాయ పనులు లేక రూ. 2,500 ఫించన్ సరిపోక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యాయని, పిల్లలకు పుస్తకాలు, ఫీజులు చెల్లించలేక అగచాట్లు పడుతున్నారని ఆయన వివరించారు. వ్యవసాయ కూలీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో పేదలను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.రవి, ఈమని అప్పారావు, మంగళగిరి డివిజన్ నాయకులు జొన్నకూటి వీర్లంకయ్య, జె. నవీన్ ప్రకాష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు తదితరులు

## పేద కాపుల కోసం 'విదేశీ విద్యా దీవెన'

**రాజధాని ప్రతినిధి,(విజయవాడ) :** రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన కాపు సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు కాపు కార్పొరేషన్ బ్యాంకుల సహకారంతో రూ.20 లక్షల వరకూ ఆర్థిక సహాయాన్ని అందచేస్తున్నట్లు కార్పొరేషన్ ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ తెలిపారు. నగరంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాపు సామాజిక వర్గంలో నిరుపేదల కోసం ప్రభుత్వం రెండు కొత్త పథకాలను నుండి అమలులోకి తెచ్చిందన్నారు. విదేశాల్లో ఉన్నత చదువులు చదివేందుకు 'విదేశీ విద్య దీవెన' పేరుతో పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ పథకంలో బ్యాంకులు రూ.10 లక్షలు, కాపు కార్పొరేషన్ రూ.10 లక్షలతో కలిపి మొత్తం రూ.20 లక్షల వరకూ ఆర్థిక సహాయం చేస్తాయన్నారు. విదేశాల్లో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాలను విద్యార్థులు ఎంపిక చేసుకోవాల్సి ఉందన్నారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులై , సీటును సాధించిన వారు మాత్రమే ఈ పథకానికి అర్హులన్నారు. కార్పొరేషన్ తరపున తొలి విడతగా రూ.5 లక్షలను విద్యార్థి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని, మొదటి సెమిస్టర్ పూర్తి అయిన తర్వాత మిగిలిన రూ.5లక్షలలను విద్యార్థి ఖాతాలో వేస్తామన్నారు. ఉన్నత చదువుల కోసం 'విద్యోన్నతి' పథకాన్ని కూడా ప్రవేశపెడుతున్నట్లు ఆయన వివరించారు. ఐఏఎస్, ఐపీఎస్‌లకు సంబంధించి సివిల్ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఈ పథకం ద్వారా ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణకు సంబంధించి తమ కార్పొరేషన్ 24 సంస్థలను గుర్తించిందని, వీటిలో ఏదైనా ఓ సంస్థను విద్యార్థే ఎంపిక చేసుకోవచ్చన్నారు. ఢిల్లీలో సివిల్స్ శిక్షణ తీసుకునే వారికి నెలకు రూ.10 వేలు ఉపకారవేతనంగా చెల్లిస్తామన్నారు. అలాగే ఏపీ భవన్‌లో వసతి సదుపాయాన్ని ఉచితంగా కల్పిస్తామన్నారు. కాపులతోపాటు తెలగ, ఒంటరి, బలిజ కులాలకు చెందిన వారు అర్హులని, వీరి కుటుంబ వార్షిక ఆదాయం రూ.6 లక్షల లోపు ఉండాలన్నారు. ఈ పథకాల్లో తమ పెర్లను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఒక్కో పథకానికి ఏటా 500 మంది వరకూ ఆర్థిక సహాయాన్ని అందించాలని కార్పొరేషన్ నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కాపు కులస్తులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు రామానుజయ స్పష్టం చేశారు.

# నెల్లూరు కేంద్రంగా ఉచిత బియ్యం మాఫియా

### రీసైక్లింగ్ తర్వాత కర్ణాటక, తెలంగాణకు తరలింపు

**సూళ్లూరుపేటరూరల్ :**

**త**మిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్ర పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం ఆంధ్రాలో స్మగ్లర్లకు కాసులపంటగా మారుతోంది. నెల్లూరు జిల్లాలో అక్రమంగా నిల్వ చేస్తున్న వ్యాపారులు ఇదే బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మెమూ రైళ్ల ద్వారా ఈ తతంగమంతా బహిరంగంగానే సాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సుమారు 40 మంది వ్యాపారుల కనుసన్నల్లో ప్రతి నెలా 90 టన్నుల ఉచిత బియ్యం విక్రయాలు సాగుతున్నట్టు సమాచారం. సామాన్య, మధ్య తరగతి ప్రజల ప్రయాణ సౌకర్యార్థం చెన్నై నుంచి నెల్లూరు వరకు సదరన్ రైల్వే ఏర్పాటు చేసిన మెమూ రైళ్ల బియ్యం స్మగ్లింగ్‌కు వాహనాలుగా మారాయి. రోజూ చెన్నై నుంచి తడ, సూళ్లూరు పేట, నాయుడుపేట, గూడూరుకు టన్నుల కొద్దీ తమిళ రేషన్ బియ్యం రైళ్లలో దిగుమతి అవుతున్నాయి. తమిళనాడులోని పొన్నేరి, ఎన్నూరు, ఆరంభకం ప్రాంతాల నుంచి ఈ బియ్యాన్ని ఇక్కడి కూలీలు కేజీ రూ.5 చొప్పున కొనుగోలు చేసి మెమూ రైళ్లలో తడ, సూళ్లూరుపేట, గూడూరు పట్టణాలకు తీసుకొస్తున్నారు. ఈ సమయంలో ఒక్కో బస్తాకు రూ.100 రూపాయల చొప్పున రైల్వే సిబ్బందికి ముట్టచెబుతున్నట్టు సమాచారం. చిరు వ్యాపారులు వాటిని కేజీ రూ.11 చొప్పున కొనుగోలు చేసి ప్రత్యేక కేంద్రాల్లో రెండు, మూడు రోజులు నిల్వ చేస్తున్నారు.

లారీ లోడుకు సరిపడా వచ్చిన తర్వాత వీరి వద్ద నుంచి రీసైక్లింగ్ స్మగ్లర్లు కొనుగోలు చేసి నెల్లూరు కేంద్రంగా రైస్ మిల్లులో పాలిష్ పట్టించి మళ్లీ కర్ణాటకలోని బంగారు పేట, యానం, హోసూరు, తెలంగాణలోని నల్గొండ ప్రాంతాలకు కేజీ రూ.17 చొప్పున రాత్రి వేళల్లో లారీల్లో ఎగుమతి చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రోజూ మెమూ రైళ్ల సగటున మూడు టన్నుల చొప్పున నెలకు 90 టన్నుల బియ్యం చెన్నై నుంచి రాజమార్గంలో తరలుతున్నా ఆ రాష్ట్ర అధికారులు గానీ, ఏపీ అధికారులుగానీ చర్యలు తీసుకోకపోవడం విశేషం. ఈ బియ్యం తరలింపు మెమో రైళ్లలోనే సాగడంతో ప్రయాణికులకు కనీసం కూర్చునేందుకు జానెడు జాగా కూడా దొరకని పరిస్థితి. తమిళ రేషన్ బియ్యాన్ని నేరుగా రైల్వే స్టేషన్లలో దిగుమతి చేసి రైల్వే అధికారులు, పోలీసుల ఎదుటే దర్జాగా తీసుకెళ్తున్నా పట్టించుకోకపోవడం విమర్శలకు దారి తీస్తోంది. ప్రయాణి కులెవరైనా ఓ మోస్తారు లగేజీ తీసుకొస్తే లగేజీ టిక్కెట్టు తీసుకోకపోతే జరిమానా వసూలూ చేసే అధికారులు వీరి జోలి కివెళ్లకపోవడం చర్చనీయాంశమవుతోంది.

## సైనాకు బాడ్మింటన్ బోర్డు రూ.10 లక్షల నజరానా

### రెండో సారి టైటిల్ కైవశం

**ఈ** సీజన్‌లో క్వార్టర్ ఫైనల్ దాటలేక.... చతికిల పడి, ప్రపంచ నెంబరు వన్ స్థానం నుంచి ఎనిమిదవ సీడ్‌గా దిగజారిన హైదరాబాదీ షట్లర్... సైనా నెహ్వాల్ ఆస్ట్రేలియా ఓపెన్‌లో సత్తా చాటింది. ఈ టోర్నీలో సెమీస్ చేరినా ... ఫైనల్‌కు చేరుతుందో లేదో అనే ఉత్కంఠ నెలకొన్న స్థితిలో అనుమానాలను పటాపంచలు చేస్తూ జరిగిన ఫైనల్లో 11-21, 21-14, 21-19తో ,చైనా షట్లర్ సన్ యుపై విజయం సాధించి సంచలనం సృష్టించింది. ఈ సీజన్‌లో ఆమెకిదే తొలి టైటిల్ కాగ... ఆస్ట్రేలియా టైటిల్‌ను రెండోసారి కైవశం చేసుకుంది. అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. భారత బ్యాడ్మింటన్ సంఘం ఆమెకు రూ.10 లక్షల నగదు రివార్డు ప్రకటించింది.

**దేశం గర్విస్తోంది : ప్రధాని మోడీ**

ఆమె సాధించిన క్రీడా విజయాలను చూసి దేశం గర్విస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. తెలంగాణ,మహారాష్ట్ర, గుజరాత్ ముఖ్యమంత్రులు కేసీఆర్, దేవేంద్ర ఫడ్నవీస్, ఆనందిబెన్ పటేల్, కేంద్ర మంత్రులు రాజ్యవర్ధన్ రాథోడ్, రవిశంకర్ ప్రసాద్, ధర్మంద్ర ప్రధాన్, బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్, హీరోయిన్ సోనాక్షి సిన్హా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, అనిల్ కుంబ్లే, టీమిండియా బ్యాట్స్ మన్ శిఖర్ ధావన్, యువరాజ్ సింగ్ ట్విటర్ ద్వారా అభినందనలు తెలిపారు.

## యోగా దినోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

**న్యూయర్క్ :** అమెరికాలోని న్యూయర్క్ నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఔత్సాహికులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నట్లు కార్యక్రమ నిర్వాహకులు వెల్లడించారు. ఇండియా పర్మనెంట్ మిషన్ ఆధ్వర్యంలో ఈనెల 20,21 తేదీల్లో యోగా దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక గురువు జగ్గీ వాసుదేవ్, 2014 మిస్ అమెరికా నినా దవులూరి, ఐక్యరాజ్యసమితి ప్రముకులు టైమ్ స్క్వేర్ వద్ద జరిగే ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఇందులో భాగంగా యోగాపై అవగహన కల్పించనుంది. పాఠశాలలు, ఆలయాలు, జేఎఫ్‌కే అంతర్జాతీయ విమానాశ్రయం, నేవార్క్ విమానాశ్రయంలోనే యోగా కార్యక్రమాలను నిర్వహించనుంది.

# కాలం చెల్లిన బస్సులతో కలరింగ్


- కొరవడిన ఆర్‌టిఓ అధికారుల పర్యవేక్షణ
- కాసులపై ఉన్న శ్రద్ధ బస్సుల నిర్వహణపై లేదు

**రాజధాని ప్రతినిధి ( విజయవాడ) :** నేటి విద్యార్థులే రేపటి దేశ అభివృద్ధి కారకులు... అలాంటి విద్యార్థుల జీవితంతో కార్పొరేట్ విద్యాసంస్థలు చెలగాటమాడుతున్నాయి. కాలం చెల్లిన బస్సులనే నడుపుతూ విద్యార్థుల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నాయి. కార్పొరేట్ స్కూల్స్. కాలం చెల్లిన బస్సులను వినియోగించటమే కాకుండా పాత బస్సులకు నూతనంగా రంగులు వేసి కొత్తవిగా కలరింగ్ ఇస్తున్నారు. ఫీజుల వసూళ్ళపై ఉన్న శ్రద్ధ బస్సుల నిర్వహణపై కార్పొరేట్ యాజమాన్యాలు చూపటం లేదు. డివిజన్ వ్యాప్తంగా పలు కార్పొరేట్ విద్యాసంస్థలు ఎటువంటి ఫిట్‌నెస్ లేని బస్సులను వినియోగిస్తున్నా ఆర్‌టీఏ అధికారులకు కనపడటం లేదు. ఉప్పటికప్పుడు సూల్స్ బస్సుల ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించవలసిన ఆర్‌టిఏ అధికారులు తూతూ మంత్రంగా వాటిని పర్యవేక్షించి కాసుల మత్తులో వదిలేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు బస్సు సామర్థ్యానికి మించి అధిక సంఖ్యలో విద్యార్థులను బస్సులలోనే తరలిస్తూ కాసులను పిండుకుంటున్నాయి. బస్సులో కనీస సౌకర్యాలను వ్యవహరిస్తున్నాయి. డివిజన్ వ్యాప్తంగా 12 మండలాలలో సుమారు 130కు పైబడి కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయి. ప్రతి విద్యాసంస్థ 1నుండి7 వరకు బస్సులను వినియోగిస్తున్నాయి. ప్రతి బస్సుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు బస్సుకు అత్యవసర ద్వారము, ప్రథమచికిత్స బాక్స్‌లను ఏర్పాటు చేయటమే కాకుండా నిష్ణాతులైన డ్రైవర్లను విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలి. కాని వీటిని ఏ విద్యాసంస్థ ఆచరించకుండా నిర్లక్ష్యవైఖరితో వ్యవహరిస్తున్నాయి. ఉదయం స్కూల్‌కు వెళ్ళిన విద్యార్థులు తిరిగి ఇంటికి వచ్చే వరకు తల్లిదండ్రులు బిక్కుబిక్కుమంటూ ఎదురుచూడవలసి వస్తుందంటే స్కూల్‌బస్‌ల నిర్వహణ ఎంత దారుణంగా ఉందో అవగతమవుతుంది. ఇటీవల కాలంలో పలు చోట్ల స్కూల్‌బస్సులు ప్రమాదాలకు గురై చిన్నారులు మృత్యువాత పడిన ఘటనలతో చిన్నారుల తల్లిదండ్రులు బెంబేలెత్తుతున్నారు. ఎన్ని దురదృష్టకర సంఘటనలు జరిగినా కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రం బస్సుల నిర్వహణలో తమ ధోరణిను మార్చుకోవటం లేదు. బస్సును పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్‌గా ఉంచి నిర్వహించాలంటే అధికమొత్తం సొమ్ములు వెచ్చించాల్సి వస్తుందని స్కూల్ యాజమాన్యాలు బస్సుల ఫిట్‌నెస్‌కు ఎటువంటి ప్రాధాన్యతనివ్వకుండా కాలం చెల్లిన బస్సునే వినియోగిస్తున్నారు. ఎప్పటికప్పుడు కూడా వేయటం లేదు. ఎప్పటికప్పుడు డ్రైవర్లను కంటి, వైద్యపరీక్షలు నిర్వహించాల్సి ఉండగా అటువంటి పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు మచ్చుకు కూడా కనపడటం లేదు. విద్యార్థులను తీసుకువచ్చే బస్సును నడిపే డ్రైవర్లకు పరిపూర్ణ ఆరోగ్యం ఉంటేనే ఉద్యోగాలు ఇవ్వవలసి ఉండగా మద్యానికి బానిసై తక్కువ జీతానికి పనిచేసే వారివైపే యాజమాన్యాలు ఇవ్వవలసి ఉండగా మద్యానికి బానిసై తక్కువ జీతానికి పనిచేసే వారివైపే యాజమాన్యాలు మొగ్గు చూపుతున్నాయితప్ప పిల్లల భవిష్యత్తును మాత్రం గుర్తించటం లేదంటే అతిశయోక్తి లేదు. ఇక సుశిక్షితులైన డ్రైవర్లు ఉన్నప్పటికి బస్సు పూర్తి స్థాయిలో కండీషన్‌లో లేకపోతే డ్రైవర్లు కూడా చేసేది ఉమీ లేదని కొన్ని సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ప్రతి బస్సుకు ఉప్పటికప్పుడు బ్రేక్ చేయించి బస్సు కండీషన్ పూర్తిస్థాయిలో చెక్ చేయించి బస్సులో ఉండవలసిన కనీస సౌకర్యాలు ఉర్పాటు చేయాల్సిన కనీస బాధ్యతను విద్యాసంస్థలు పాటించటం లేదు. ఇక కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల విషయానికి వస్తే ధనార్జనే ధ్యేయంగా కాలం చెల్లిన బస్సులను కొనుగోలు చేసి వాటిని నూతనంగా రంగులు వేస్తూ కొత్తవాటిగా కలరింగ్ ఇస్తూ విద్యార్థుల నుండి వేలాది రూపాయలను రవాణా ఛార్జీల పేరుతో తల్లిదండ్రుల నుండి గుంజుతున్నారు. బస్సులో చిన్నారులకు సీటు కూడా కేటాయించకుండా ఒకరిపై ఒకరిని కూర్చొపెట్టి ఇళ్ళకు తరలించటం పరిపాటిగా మారటంతో తల్లిదండ్రులు ప్రశ్నించే ధైర్యం చేయలేకపోతున్నారు. స్కూల్ బస్సుల నిర్వహణపై ప్రభుత్వం ఎన్ని నియమనిబంధనలు పెట్టినప్పటికీ వాటిని కార్పొరేట్ విద్యాసంస్థలు బేఖాతరు చేస్తున్నాయి. స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై కఠినంగా వ్యవహరించ వలసిన రవాణాశాఖ అధికారులు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు యాజూమాన్యాలు ఇచ్చే నజరానాలకు లొంగి కనీస తనిఖీలు కూడా నిర్వహించకుండా సర్టిఫికెట్లు జారీ చేయటంతో అనేక ప్రమాదాల బారిన స్కూల్ బస్సులు పడుతున్నాయి. విద్యాసంస్థల ధనదాహంతో చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రవాణాశాఖను పటిష్ఠ పరిచి స్కూల్ బస్సుల తనిఖీల విషయంలో కఠినంగా వ్యవహరించి విద్యార్థుల భవితను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# ఛలో అమరావతి

### 27కు వెలగపూడికి
### వివిధ శాఖల ప్రధానాధికారులు

**రాజధాని ప్రతినిధి (హైదరాబాద్) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న పదే పదే విజ్ఞప్తులు, స్థానికత అంశం పరిష్కారం కావడంతో ఉద్యోగులంతా తరలివెళ్లేందుకు సన్నద్ధమయ్యారు. హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగులను నూతన రాజధాని అమరావతికి తరలించే క్రమం వేగం పుంజుకుంది. బదిలీ ఉత్తర్వులు తయారుకావటం కూడా ప్రారంభమైంది. సచివాలయంతో పాటు కమిషనరేట్లలోని వివిధ శాఖల ప్రధానాధికారులు, సెక్షన్ ఆఫీసర్లు ఈ నెల 27వ తేదీ కల్లా తాత్కాలిక సచివాలయమైన వెలగపూడికి తరలివెళ్లనున్నారు. మిగిలిన ఉద్యోగులు దశలవారీగా ఆగస్టు మాసాంతానికి విజయవాడకు వెళ్లేందుకు సిద్దమవుతున్నారు. తరలివెళ్లే విషయంలో సచివాలయ ఉద్యోగ సంఘాల మధ్య నెలకొన్న విభేదాలు క్రమంగా సద్దుమణుగుతున్నాయి. నెల రోజులైన, రెండు నెలలైనా తాత్కాలిక జాప్యం జరిగినా అమరావతికి తరలివెళ్లడం ఖాయం అని తేలిపోవడంతో ఎప్పుడైన వెళ్లాల్సిందే కదా ! అందువల్ల వీలైనంత త్వరగా వెళ్ళిపోవాలన్న ధోరణి ఉద్యోగుల్లో రోజు రోజుకూ పెరుగుతోంది. ఏడాదిపాటు తరలింపు వాయిదా వేయాలని ఉద్యోగ సంఘాలు కోరాయి. దానికి ముఖ్యమంత్రి ససేమిరా అన్నారు. అనంతరం కనీస సౌకర్యాలు లేకుండా ఎలా వెళ్తామని ఉద్యోగులు ప్రశ్నించారు. దానికి ముఖ్యమంత్రి సమాధానం ఒక్కటే. రాష్ట్రాన్ని అడ్డదిడ్డంగా యూపీఏ సర్కార్ విభజించింది. ఈ తరుణంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి. దీనికిగాను అందరూ త్యాగాలు చేయాలి. అందులో ముందు భాగంలో ఉద్యోగులుండాలంటూ ముఖ్యమంత్రి హితబోధ చేయడం. అలాగే ఉద్యోగులు గొంతెమ్మకోర్కెలు కోరుతున్నారని ప్రజానీకం భావించి కొన్నిచోట్ల బహిరంగంగానే ఉద్యోగుల వైఖరిని ఎండగట్టడంతో ఉద్యోగులు మనసు మార్చుకున్నారు. తమకు తగిన సౌకర్యాలు కల్పించాలని కోరగా కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తరలింపు కార్యక్రమాన్ని వేగవంతం చేసిన రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంతో సమానంగా వెలగపూడికి వెళ్లే ఉద్యోగులకు హెచ్‌ఆర్ఏ 30 శాతం ఏడాది పాటు ఇచ్చేందుకు అంగీకరించింది. దానికి అనుగుణంగా ఉత్తర్వులు సైతం ఆఘమేఘాలపై జారీ చేసింది. ఉద్యోగులు కోరినట్లు షిఫ్టింగ్ సమయంలో మూడు రోజులు వేతనంతో కూడిన సెలవులను కూడా అందించింది. అమరావతికి తరలివెళ్లే ఉద్యోగులకు ఏడాది పాటు ఐదు రోజుల పనిదినాలకు సైతం ఓకే చెప్పింది. ఉద్యోగుల పిల్లలకు మంచి విద్యాసంస్థల్లో సీట్లు ఇప్పిస్తామని స్పష్టం చేసింది. అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయని ఆందోళన చెందుతున్న ఉద్యోగులకు స్థానిక బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు పూర్తి భరోసా ఇస్తున్నారు. వారితో కూడా అధికారులు చర్చించి అద్దెలను కొంత మేరకు తగ్గించగలిగారు. రెండు బెడ్ రూమ్‌ల ఇళ్లను రూ.10 వేల అద్దెకు ఇవ్వడానికి బిల్డర్ల అసోసియేషన్ ముందుకు వచ్చింది. సుమారు 500-600 ఫ్లాట్లను సిద్ధంగా ఉంచింది. వెలగపూడిలో నిర్మితమవుతున్న సచివాలయంతో పాటు విజయవాడ, గుంటూరులలో ఆయా ప్రభుత్వ శాఖలు తమ కార్యాలయాలు ఏర్పాటు కొరకు భవనాలు ఇప్పటికే అద్దెకు తీసుకున్నారు. మరికొన్ని శాఖలు ఆ పనిలో పూర్తిగా నిమగ్నమయ్యాయి. ఉద్యోగులు అత్యంత ప్రధాన డిమాండు స్థానికత అంశం. ఈ అంశంపై 10తేదీన రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సంతకం చేశారు. 2014 జూన్ 2నుండి 2017 జూన్ 2వ తేదీ వరకు తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్‌కు తరలివచ్చే ఉద్యోగుల పిల్లలకు ఆంధ్రప్రదేశ్ స్థానిక వర్తిస్తుంది. దాంతో విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో వారికి ఎంతో ప్రయోజనం ఈ ఉత్తర్వుల ద్వారా చేకూరనుంది. రాష్ట్రపతి ఆమోదముద్ర పడటంతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఇక రోడ్ మ్యాప్ విడుదలకు సన్నాహాలు ప్రభుత్వం చేస్తోంది.




## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎన్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహ బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేక్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్‌ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం


# నాడీ జ్యోతిష్యం

**12 రాశుల ఫలితాలు**
**జూన్ 19-25**

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197



**మేషరాశి :** ప్రతి విషయములో నిదానంగా మందకొడిగా ప్రయత్నాలు కొనసాగుతాయి. ప్రతి ఒక్కరు ఆటంకాలు కలిగిస్తారు. అదృష్టం లాటరీ యోగంలా వచ్చిన తెలివితేటలు ఎంత ఉన్న 50% మందికి సద్వినియోగం చేసుకోగలరు. హస్తకళ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ రంగంలో వారు ఆందోళన ఆత్రుతతో ముందుకు సాగుతారు దేవుని ప్రార్థన అవసరం.



**వృషభరాశి:** శరీరబలం మంచి వాక్ దాటి మాటలతో ఆత్మశక్తితో చేయువృత్తి ఉద్యోగాల యందు శుభము చేకూర్చుకుంటారు. స్త్రీలకు అంతర్గిత: శక్తి మనోబలంతో ముందుకు సాగుతారు. దేవుని ప్రార్థన క్రియలు చేస్తారు. దాని సహృదయంతో ముందు భవిష్యత్ గమనిస్తారు. ఎంత ఆందోళన ఉన్నప్పటికీ స్త్రీ,పు, భార్యభర్తలు అనుకూలించుకుంటారు. సమయస్ఫూర్తితో ఎదుటివారిని గమనించి ముందుకు అడుగులు వేస్తారు.



**మిధునరాశి :** దైర్యసాహసాలు ప్రకటిస్తారు. వృత్తి ఉద్యోగములందు ప్రేమ,వివాహాది శుభకార్యాలు జరుగుటకు అవకాశం. సంతానం యోగం అదృష్టం. భవిష్యత్ ముందే తెలిసిపోతుంది. తద్వారా సర్వకార్య అనుకూల సిద్ధికొరకు సమయస్ఫూర్తితో ముందు అడుగులు వేస్తారు. పురుషులకు వివాహాది స్త్రీల వల్ల సదా ఎల్ల వేళలా లాభం.



**కర్కాటక రాశి:** తల్లి, స్త్రీలు, గృహ, సర్వ సుఖాలు అనుభూతులు ఆనంద జీవితం అనుభవిస్తారు.సంతానయోగం. ప్రతి పని యందు శుభ, అశుభములు గమనించి ప్రతి రూపాయి ఖర్చు చేస్తారు. వృత్తి ఉద్యోగులకు లాటరీ యోగం సివిల్,హార్డ్‌వేర్ ఇంజనీరింగ్‌లకు శుభము. టెక్నాలజీ ఉపయోగించుకుని ముందుకు సాగుతారు.



**సింహరాశి:** భవిష్యత్‌ను ముందే అంచనాలు వేస్తారు. అన్ని వేళల అందరి వల్ల సదా లాభము పొందుతారు సర్వసుఖసౌఖ్యాలు పొందుతారు. వృత్తి ఉద్యోగములందు ప్రమోషన్ పొందుతారు. అంతా అదృష్టమే సర్వసుఖములు ఉన్నప్పటికి అంతర్గిత: మానసిక టెంక్షన్స్ వెంటాడుతుంది. కుటుంబ సభ్యులతో ముందుకు నడుస్తారు.




**కన్యరాశి:** బహిర్గత: అంతర్గత: వృత్తి – ఉద్యోగములందు సర్వవిషయాలందు భవిష్యత్ తెలిసిపోయినా జీవన పోరాటం తప్పదు. జీవితానుభవాలు ప్రపంచ జ్ఞానం మనిషి జీవితం అంటే ఇంత కష్టపడాల ఎదుర్కొవాలని అందరి భావాలు అర్థం చేసుకోనేటప్పటికి కాలగమనం వెళ్ళిపోతుంది. జాగ్రత్తగా ముందు అడుగు వెయ్యండి.



**తులారాశి :** ప్రతి విషయం అందరు మన చేతిలో ఉన్నట్టు కనిపిస్తుంది. లాభంగా కనిపిస్తుది కాని ఎవరి పనులో వారు నిమఘ్నం అయిపోతుంటారు. మొత్తం మీద శుభమే. సంతానం విషయంలో చికాకులు తెలియకుండానే అంత సుఖసంతోషముగా టెంక్షన్స్ ఉండుట. పారిపోవుట ప్రతి విషయం సాగిపోవుట అంతే.




**వృశ్చికరాశి :** అనేక మానసిక టెంక్షన్స్ చికాకులు ఏ కార్యము చేయలేకపోవుట ప్రతివిషయం కుటుంబసభ్యుల సహకారంతో భార్య, స్త్రీలు, తల్లి, తండ్రి, పెద్దలు అందరి సహకారంతో సర్వకార్యసిద్ధి లభించుట కేవలం దైవభక్తి క్రియలు దేవుని యందు ఆత్మవిశ్వాసంతో ఉండుట వల్ల అందరు శుభము చేయుదురు.



**ధనస్సురాశి :** స్త్రీలు, భార్య ప్రతి ఒక్కరు అమాయకులే అన్నట్ల కనిపించుతారు. వారే ముందు ఉండి సర్వకార్యసిద్ధి చేకూర్చుతారు. నేను కంటే ఎదుటి వారే గొప్పవారు అనుకుంటారు.దైవభక్తి క్రియలు యందు శుభము అనుకుంటేనే చేస్తారు. ఖర్చు పెడతారు. అందరు ఒక్కరు సహకరించుకొని నిలబడుతారు.అంతా సంతోషము.



**మకరరాశి :** మెత్తటి కత్తివలే నోటి చలామణితో సర్వకార్యాలు సాదించుకొంటారు. ఎత్తుకు పై ఎత్తు అవమానభంగములు ఉన్నప్పటికీ దైవభక్తి క్రియలు వల్ల సదా ఎల్లవేళలా లాభము పొందుతారు . దక్కింది అన్నసంతృప్తి మెత్తగా ఉంటే లాభం, గిల్లి గిల్లించుకుంటే అంతానష్టం శత్రువుల చేతులో ఇరుక్కున్నట్ల మొత్తం కోల్పోవుట కష్టం వృదా పైగా అందరు, సంతానం, శారీరకం, మానసికం బలహీనం అనారోగ్యం భార్య యోగా అదృష్టం వల్ల శుభ ఫలితాలు ఉంటాయి. చెడ్డ ఫలితాలు 65 నుంచి 72 సం॥ వయస్సు వారికి జీవితంలో చాలా జాగ్రత్తలు పాటించుట మంచిది మెండితనం, పట్టుదల సృష్టికి ప్రతి సృష్టి చేయుకాలం కాదిది.



**కుంభరాశి:** అనేక మానసిక టెంక్షన్స్ ఉన్నప్పటికీ ప్రతి విషయములో సదా ఎల్ల వేళల లాభము, శత్రుల వల్ల కూడా లాభము పొందుట ఆర్ధిక విషయాలు అభివృద్ధి జరుగుట కొన్ని సందర్భములలో కార్యభంగం లేదా ఆటంకాలు చేయుదురు. దైవభక్తి క్రియలు వల్ల శుభము కలుగును. గృహ అలంకరణ వస్తువులకు ధనము ఖర్చు చేయుదురు.



**మీనరాశి :** దైర్యసాహసం సర్వసుఖములు గృహ అలంకరణ లక్సరీ మెయిన్‌టెన్స్ వృత్తి ఉద్యోగంలందు, కొద్దిపాటి అలస్యం అయినప్పటికి లాభములు పొందుదురు. అధికారుల ఒత్తిడుకు గురి అవులారు. అంతర్గిత: ఆత్మ సంతృప్తి పొందుదురు. సన్యాస యోగంలో రాజయోగం/రాణియోగం దైవభక్తి క్రియలు చేయుదురు. స్త్రీలు/పురుషులు/ భార్య/ భర్తలు ఒక్కరికి ఒక్కరు అనుకూలించుకోని జీవనం సాగిస్తారు.

## పరగడుపున శరీరాన్ని లోపల
# శుభ్రపరచడం ఎలా?

ఆరోగ్యం



నిద్ర లేచిన దగ్గర్నుండీ టిఫిన్ తినే ముందు వరకు ఉన్న సమయాన్ని పరగడుపు సమయం అంటారు. ఈ సమయంలో 2 నుండి 3 లీటర్ల వరకు నీటిని తాగవచ్చు. ఎవరి స్థితిని బట్టి వారు ఇబ్బంది. పడకుండా తాగండి. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగవద్దు. రాగి పాత్ర వారు రాత్రి అందులో పోసి ఉంచి ఉదయాన్నే తాగడం శ్రేష్టం. కడుపులో మంటలు, ప్రేగుపూత లేదా అల్సర్, ఆస్తమా, దగ్గు లేదా కఫం, ముక్కురొంప, ఇస్నోఫిలియా మొదలగు తాగబోయే ముందు గోరువెచ్చగా వేడిచేసికొని తాగడం మంచిది.

### మొదటి దఫా నీరు

నిద్ర లేచిన వెంటనే అవసరమైతే మూత్రానికి వెళ్ళివచ్చి, నోరు వాసనగా ఉంటే పుక్కిలించి ఊసి నీటిని తాగడం ప్రారంభించండి. సీసాతో గానీచెంబుతో గానీ నిండుగా తీసుకుని ఎత్తిపట్టుకుని త్రాగడానికి ప్రయత్నించండి. ఒక్క బిగువున ఎంత వరకు ఇబ్బంది. లేకుండా తాగగలిగితే అంత నీరు తాగండి. లీటరు కంటే తక్కువగా త్రాగిన వారు 4, 5 ని॥లు విశ్రాంతి ఇచ్చి మిగతా నీటిని తాగే ప్రయత్నం చేయవచ్చు. మరీ కష్టంగా ఉంటే మరలా 2,3 ని॥లు అగి తాగవచ్చు. మొత్తం మీద ఒక్కసారిగా గానీ, 2,3 సార్లుగా గానీ 5,6 ని॥ల వ్యత్యాసంలో లీటరు నుండి లీటరున్నర వరకు మీ ఓపికను బట్టి (లీటరుం – పావు – మధ్యస్తంగా అందరికి బాగుంటుంది) తాగండి. క్రొత్తలో కొన్ని రోజులు వికారంగా ఉండడం గానీ, త్రిప్పడం గానీ, వాంతులు కావడం గానీ జరుగవచ్చు. అయినా ఏమీ కాదు. అలాంటి వారు కొద్దిగా నీటిని తగ్గంచి మందించి. ఇలా నీటిని తాగాక మీరు టీవీలు చూసినా, కబుర్లు చెప్పుకున్నా, పేపరు చదువుతున్నా, పనిలో పడినా మీకు విరేచనం సాఫీగా కాదు. విరేచనం లేచిన వెంటనే జాడించి వెళ్ళాలంటే నేనుచెప్పినట్లు పొట్ట, ప్రేగులపై (బొడ్డు క్రింద భాగం) పెట్టి 5,10 ని॥ అటూఇటూ నడుస్తూ పరిశీలించండి. మీరు త్రాగిన ఎక్కువ నీటి బరువు మీ మలం బరువు మీ మలం ప్రేగుపై నడి మలాన్ని ముందుకు గెంటుతూ ఉంటుంది. వేరే ఆలోచనలు మీరు చేయకపోతే మలం ప్రేగుకు ఉండే నరాలు బాగా రిలాక్సు అయ్యి ఎక్కువ మలం జరిగిన ముందుకు వస్తుంది. నీళ్ళు త్రాగాక ప్రేగులపై మనస్సు లగ్నం చేయడమనేది సుఖవిరేచనానికి అతి ముఖ్యమైన రహస్యం. విరేచనం బాగా కదలడం మీకు అనుభవం అవుతూ ఉంటుంది. బాగా అర్జెంట్ అయ్యేవరకు బయటే తిరగండి. ఇక ఆపుకోలేకుండా వచ్చేస్తున్నదీ అన్నప్పుడు దొడ్లోకి వెళితే, ఒకే ఇన్‌స్టాల్‌మెంటులో ముక్కుకుండా తేలిగ్గా పడిపోతుంది. మీకు హమ్మయ్య! అనిపిస్తుంది. గాలిలో తేలిపోతున్నట్లుగా ఉంటుంది. ఇలా మొదటి విరేచనం అయితే మీరు నిన్న మధ్యాహ్నం తిన్న భోజనం తాలూకు మల పదార్థం పూర్తిగా బయటకు వచ్చేస్తుంది. మీరు పొట్ట, ప్రేగుల నుండీ 15, 20 ని॥లలో రక్తంలోనికి వెళ్ళి, అక్కడ నుండీ కణాలలోనికి వెళ్ళి కాలుష్యాన్నంతా నానబెడుతుంది. నీళ్ళను త్రాగిన 20 ని॥ల తరువాత ఏదన్నా పని చేసుకోవచ్చు. లేదా వ్యాయామాలు చేయడం ప్రారంభించవచ్చు. మొదటిసారి నీరు త్రాగి విరేచనం అయ్యాక ఎవరన్నా వ్యాయామం చేసినా లేదా రెక్కలు పనులు చేసుకున్నా ప్రాణవాయువు లోపలకు బాగా వెళ్ళి లోపల ఉన్న చెడు బాగా దహనం చెంది, అదంతా బాగా నీటిలో కరుగుతూ ఉంటుంది.

### దహవ దఫా నీరు

మొదటిసారి లీటరు మాత్రమే తాగిన వారు గంట విరామం తరువాత రెండవ దఫా నీరు తాగవచ్చు. మొదటిసారి లీటరుంపావు తాగినవారు గంటంపావు గ్యాప్, లీటరున్నర తాగిన వారు గంటన్నర్ గ్యాప్ ఇవ్వడం మంచిది. ఇలా తాగితే శరీరానికి ఇబ్బంది ఉండదు. కొంతమంది టైమ్ లేక తొందరగా రెండువసారి నీరు ముఖం ఉబ్బడం, తలడిమ్ అవ్వడం, కళ్ళు తిరగడం జరుగుతాయి. అలా ఎవరూ చేయకండి. నీటిని మలార ముందులా తిరగడం జరుగుతాయి. అలా ఎవరూ చేయకండి. లీటరు నుండి లీటరుంపావు వరకు 5,6 ని॥ల గ్యాప్‌లో తాగడానికి ప్రయత్నించండి. అలా తాగాక మనస్సును ప్రేగులపై పెట్టి అటూ, ఇటూ నడుస్తూ రెండవ విరేచనం అవ్వడానికి ప్రయత్నించండి. మొదటిసారే చాలా వెళ్ళి పోయింది, ఇంకా ఏముంటుంది అని అనిపించవచ్చు లేదా ఒక్క సారి వెళ్ళితే రోజుకి సరిపోదా అనుకోవచ్చు. ఇది పొరబాటు. మన విరేచనం ప్రేగు మీటరున్నర పొడవు ఉంటుంది. మనకు మొదటిసారి. వచ్చిన విరేచనం అర మీటరు భాగం ప్రేగులోనిదై ఉంటుంది. మిగతా ప్రేగులోని బోలెడు మలమంతా మొదటి విరేచనం అయిన అరగంటలోనే మలద్వారం వద్దకు జరిగి విసర్జనకు రెడీగా ఉంటుంది. మీరు నేను చెప్పినట్లు ప్రయత్నం చేయండి, అర్జెంట్ అనిపించే వరకూ బయటే తిరగండి, అప్పుడు వెళ్ళడి. రెండవ విరేచనం ఇంకా సాఫీగా, కాస్త పలుచగా, మరికొందరికి నీళ్ళలా వచ్చేస్తుంది. నీళ్ళగా విరేచనం అయినా కంగారు పడనవసరం లేదు. మనం తాగిన నీళ్ళే కొన్ని అలా వచ్చి ప్రేగుల్ని క్లీన్ చేస్తున్నాయి. తాలూకు, రాత్రికి తిన్న భోజనం తాలూకు నిన్న సాయంకాలం తిన్న టిఫిన్ తాలూకు, రాత్రికి తిన్న భోజనం తాలూకు పదార్థమై ఉంటుంది. ఇలా రెండు విడతలా విరేచనం అయితే మీ ప్రేగు మొత్తం పూర్తిగా పరిశుభ్రం అయినట్లుగా భావించండి. రోజూ అందరికీ చేతుల్ని శుభ్రంగా కడుక్కోవడం చేత కావడం లేదు. కనీసం ఇప్పటికైనా తెలిసినందుకు మనం చాలా అదృష్టవంతులం. కొంతమందికి రెండవసారి విరేచనం అవ్వదు. కంగారు వద్దు. నిదానంగా దార్లో పడుతుంది. మీరు తాగిన రెండువ దఫా నీరు 15, 20 ని॥ల్లో మీ రక్తంలోని కెళ్ళి ఇంతకుముందు నానిన కాలుష్యాన్ని, రక్తలోని దోషాలను పట్టుకుని అటు చెమట గుండా, ఇటు మూత్రం గుండా బయటకు లాక్కొచ్చేస్తుంది. ఇలా రెండు దఫాలుగా మీరు తాగిన నీరు మీలోని 5 లీటర్ల రక్తాన్ని, 70 శాతం నీటిని, కోటానుకోట్ల తెలిసింది గానీ లోపలకు స్నానం చేయిస్తుంది. ఇన్నాళ్ళూ మనకు తెల్సుకున్నారు. మన శరీరం తనలో ఉన్న కాలుష్యాన్ని తెల్లవారు ఝాము సమయం నుండి టిఫిన్ తినే ముందు వరకూ బయటకు గెంటుకునే ప్రయత్నంలో ఉంటుంది. కాబట్టి మనం పరగడుపున నీటిని తాగి శరీరానికి భారాన్ని తగ్గించిన వారమయ్యాము. ఇలా ప్రతిరోజూ మనం శరీరానికి అవసరమయిన నీటినిచ్చి ఆరోగ్యాన్ని పుచ్చుకుందాము. మొదటి, రెండవ దఫాలలో నీటిని బాగా తక్కువ తాగిన వారు మూడవ దషాగా ఇంకొంచెం తాగవచ్చు. అలవాటులో నీటిని రెండు దఫాలుగా ముగించి వేయడం మంచిది. ప్రయాణాల్లో మన శరీరాన్ని లోపల జలాభిషేకం చేయడం తెల్సుకున్నాము.

## కార్పొరేట్ విద్యాసంస్థలు.. నల్ల ధన కేంద్రాలు

➤ మొదటి పేజీ తరువాయి

కనిపించేవి. కానీ నేడు కొన్ని విద్యాసంస్థలు సిండికేట్లుగా ఏర్పడి విద్యార్థులను దోచుకుంటున్నాయనడంలో సందేహం లేదు. అందమైన భవనాలు, అధునాతన విద్యాపరికరాలు, ఆకర్షించే ప్రకటనలు హోరెత్తుతున్నాయి. ఖరీదైన బస్సులలో, కొన్ని ప్రాంతాల్లో ఏసీ బస్సుల్లో విద్యార్థులను విద్యాసంస్థలకు తీసుకువెళ్ళడం, ఏసీ రూముల్లో విద్యాబోధన చేస్తూ లక్షలాది రూపాయలు కైంకర్యం చేస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు నల్లధన కేంద్రాలుగా మారిపోయాయనడంలో అతిశయోక్తి లేదు. విద్యావ్యాపారంలో ప్రస్తుతం పెడధోరణులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ విద్యాసంస్థలలో కన్నా ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులు ఎక్కువమంది చదువుతున్నారు. దీనికి కారణం కార్పొరేట్ విద్యాసంస్థల మాయాజాలం అని చెప్పవచ్చు. ప్రత్యేకించి ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా వేలాది రూపాయలు, అధికారులు లక్షలాది రూపాయలు ప్రభుత్వం నుండి జీతాలుగా పొందుతూ తమ బిడ్డలను మాత్రం కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిస్తూ తమ హోదాను నిరూపించుకుంటూ, అదే స్వర్గమంటూ, అదే తమకు గౌరవమంటూ భావిస్తున్నారు. అనేకచోట్ల ప్రభుత్వ విద్యాసంస్థలు కూడా ప్రభుత్వాసుపత్రులవల్లే నిర్జీవంగా ఉండడం కూడా దీనికి కారణభూతమవుతున్నాయి.

**చట్టం చెబుతున్నదేమిటి?**

1982నాటి ఆంధ్రప్రదేశ్ విద్యాహక్కు చట్టం సవరణ ప్రకారం వ్యక్తిగతంగా ప్రైవేటు విద్యాసంస్థలను ఏర్పాటు చేయడాన్ని నిషేధించింది. వ్యక్తులు సమూహాలుగా ఏర్పడి సొసైటీలు, ట్రస్టులు ఏర్పాటు చేసి ప్రైవేటు విద్యాసంస్థలను స్థాపించాలి. చట్టప్రకారం సొసైటీలు, ట్రస్ట్‌లు లాభాపేక్షలేని సంస్థలు. అందువల్ల ఆదాయపు పన్ను, సేవల పన్ను, వ్యాట్ తదితర పన్నుల నుంచి సొసైటీలను మినహాయించారు. చట్టం ప్రకారం ప్రైవేటు స్కూల్, కాలేజీల యాజమాన్యాలు ఒక్క రూపాయి కూడా లాభంగా స్వీకరించడానికి నిబంధనలు అంగీకరించవు. కానీ వాస్తవ పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. కొన్ని విద్యాసంస్థలు వ్యాపారంలో యాజమాన్యాలు పెద్ద ఎత్తున కోట్లకు కోట్లు నల్లధనాన్ని అర్జిస్తూ, రాజకీయాల్లో ప్రవేశిస్తూ, రాజకీయాలను శాసిస్తూ, మద్దతు పలుకుతూ, రాజకీయ పార్టీలకు పెట్టుబడులు పెడుతున్నాయి. లాభాపేక్ష లేకుండా నడపాలనడం నీటిమీద రాతలుగా మిగిలిపోయాయి. ప్రైవేటు విద్యాసంస్థలను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని మధ్యతరగతి ప్రజలు భావిస్తున్నారు.

**ఫీజుల మోత – పుస్తకాల భారం**

కాగా, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎల్‌కేజి నుండి పిజి వరకు లక్షలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి. డొనేషన్లు, విద్యాసంస్థల అభివృద్ధి పేరుతో నర్సరీ నుండి కార్పొరేట్ విద్యాసంస్థలు అర లక్షతో ప్రారంభించి, 1వ తరగతి విద్యార్థికి లక్ష రూపాయల భారం విధించి తల్లిదండ్రులు మానసికంగా కృంగిపోయేలా చేస్తున్నారు. కంప్యూటర్ విద్య అంటూ విద్యార్థుల నుండి రకరకాలుగా డబ్బు వసూలు చేస్తున్నారు. హాస్టల్ నిర్వహణ పేరుతో లెక్కలేనంత డబ్బు గుంజుతున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రజల నుండి భారీగా డబ్బు దోచుకుంటున్నప్పటికీ నాస్కాం సర్వేలో ఇంజనీరింగ్ విద్యార్థులు కేవలం 10 శాతం మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, 8 శాతం మంది కోర్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌గా మాత్రమే ఉద్యోగాలకు నైపుణ్యాలను సాధిస్తున్నారని పేర్కొనడం గమనార్హం. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో ఉద్యోగార్హత ఉన్నవారు కేవలం 10 శాతం మంది మాత్రమే ఉన్నారని ఆ సర్వేలో వెల్లడి కావడం కార్పొరేట్‌ఇంజనీరింగ్ విద్యాసంస్థలు ఆత్మావలోకనం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ విధంగా విద్యార్థులకు క్రీడా సౌకర్యం, వైద్యసౌకర్యం, వినోద సౌకర్యం వంటివి లేకుండా చేస్తున్నారు. ఫీజుల భారాన్ని భారీగా తగ్గించాలి. విద్యార్థులకు బట్టీ చదువులు కాకుండా వారి వారి పరిజ్ఞానాన్ని బట్టి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. విద్యాకేంద్రాలను ప్రభుత్వం నిరంతరం తనిఖీ చేయాలి. కండిషన్‌లో లేని స్కూల్, కాలేజీ బస్సులను తొలగించాలి. కండిషన్‌లోలేని భవనాల నుండి కూడా విద్యార్థులను విముక్తి చేయాలి. నిరంతరం శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతస్థాయికి తీసుకువెళ్ళడానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. ప్రత్యేకంగా ప్రభుత్వం విద్యావ్యాపారాన్ని అరికట్టడానికి ఒక ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి నిరంతర తనిఖీలు చేసి రాష్ట్ర ప్రజలను రక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## తాత్కాలిక సచివాలయంకు ఇసుక తరలింపుకు రహదారి ఏర్పాటు



**బాబూరావు, రాజధాని ప్రతినిధి – తుళ్ళూరు :** తుళ్ళూరు మండలం వెలగపూడిలో నిర్మిస్తున్న తాత్కాలిక సచివాలయంకు ఇసుకను తరలించేందుకు అధికారులు కొత్తగా రహదారిని నిర్మిస్తున్నారు. లింగాయపాలెం కోళ్లఫారాల సమీపంలో ఆర్‌అండ్‌బీ రహదారి దగ్గర నుంచి కృష్ణానదిలోని ఇసుక రీచ్ వరకు రహదారి నిర్మాణం చేపట్టారు. ఈ నెల 27వ తేదీ నుంచి ప్రభుత్వ పాలన తాత్కాలిక సచివాలయం నుంచి సాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సచివాలయ నిర్మాణం, అంతర్గత రహదారుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా యుద్ధప్రతిపాదికన సచివాలయం వద్ద అంతర్గత రహదారుల నిర్మాణం వేగవంతమైంది. పనుల నిర్వహణ కోసం పెద్ద ఎత్తున ఇసుకను తరలించేందుకు అవసరమైన రహదారులను నిర్మించాల్సిన అవసరాన్ని అధికారులు గుర్తించారు. ఇందుకోసం లింగాయపాలెం సమీపంలోని ఇసుకరీచ్ నుంచి పొలాలమీదుగా ఆర్‌అండ్‌బీ రోడ్డును కలుపుతూ రహదారినిర్మాణం చేపట్టారు. ఇసుకరీచ్ నుంచి వాహనాలలో లింగాయపాలెం గ్రామంలోని ఇళ్లమధ్యగా ఇసుకను తరలించడాన్ని గ్రామస్తులు వ్యతిరేకిస్తుండడంతో పొలాలుమీదుగా రహదారి నిర్మిస్తున్నారు.

## చురుగ్గా వాకింగ్ ట్రాక్ పనులు



**బాబూరావు, రాజధానిప్రతినిధి–తుళ్లూరు :** మండల కేంద్రమైన తుళ్లూరులో వాకింగ్ ట్రాక్ పనులు చురుగ్గా సాగుతు న్నాయి. స్థానిక ఎర్రమాసు చెరువు చుట్టూ రూ.1.12 కోట్లు వ్యయంతో వాకింగ్‌ట్రాక్ పనులు జరుపుతున్నారు.కృష్ణా పుష్కారాల నాటికి చెరువు చుట్టూ నిర్మిస్తున్న ఈ ట్రాక్‌ను పూర్తిచేయాలని పనులను వేగవంతం చేశారు.చెరువు కట్ట చుట్టూ పచ్చని గడ్డి పిల్లలు ఆటలు ఆడుకునేందుకు పార్కు , బెంచీలు, వ్యాయామ శాలలాంటి వాటిని వాకింగ్ ట్రాక్‌లో ఏర్పాటు చేయనున్నారు.వాకింగ్ ట్రాక్‌తో చెరువు పరిసర ప్రాంతాలు ఆకర్షణీయంగా మారే అవకాశాలున్నయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఉద్యోగావకాశాలు

### వ్యవసాయ విశ్వవిద్యాయాల్లో ఉద్యోగాలకు ఏఎస్ఆర్‌బీ నెట్ - 2016 నోటిఫికేషన్

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఏఎస్ఆర్‌బీ).. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్ – 1)కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరిక్షలో ఉత్తీర్ణులైన వారు రాష్ట్ర ప్రభుత్వం ఇతర వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్/ లెక్చలర్ పోస్టుల దరఖాస్తు చేయడానికి అర్హులవుతారు. ఏఎస్ఆర్‌బీ – నెట్ (1)కు అవసరమైన అర్హతలు, పరీక్ష మొత్తం 56 స్పెషలైజేషన్లు ఏఎస్ఆర్‌బీ నెట్ – 2016 ను మొత్తం 56 స్పెషలైజేషన్లలో నిర్వహిస్తారు.– అర్హత: 2016, ఆగస్టు ఒకటో తేదీ నాటికి ఆయా స్పెషలైజేషన్లతో పీజీ ఉత్తీర్ణులై ఉండాది.

- **వయసు:** 2016 ఆగస్టు ఒకటో తేదీ నాటికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. గరిష్ట వయో పరిమితి లేదు.
- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి.
- **ఫీజు :** జనరల్ కేటగిరీ అభ్యర్థులకు రూ.1,000, ఓబీసీలకు రూ.500, ఎస్సీ, ఎస్టీలకు రూ.250. ఫీజు మొత్తాన్ని క్రెడిట్/డిబిట్ కార్డులు/ ఏదైనా సిండికేట్ బ్యాంక్ బ్రాంచ్ నుంచి ఆన్‌లైన్ చలాన్ ద్వారా చెల్లించవచ్చు.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేదీ :** జులై 1, 2016
- **ఆన్‌లైన్ పరీక్ష :** ఆగస్టు ఒకటి నుంచి ఆగస్టు ఎనిమిదో తేదీ వరకు (వివిధ దశల్లో)
- **ఆంధ్రప్రదేశ్, తెలంగ్గాణ రాష్ట్రాలకు పరీక్ష కేంద్రం :** హైదరాబాద్
- **వెబ్‌సైట్ :** http:\\ www.asrb.org.in
- **పరీక్ష విధానం ఇలా :** ఆన్‌లైన్ పరీక్షను 150 మార్కులకు నిర్వహిస్తారు. ఆబ్జెక్టివ్ విధానంలో మొత్తం 150 ప్రశ్నలు ఉంటాయి. వీటికి రెండు గటంల్లో సమాధానాలు గుర్తించారు. అభ్యర్థిదరఖాస్తు చేసుకున్న స్పెషలైజేషన్ నుంచి ప్రశ్నలువస్తాయి. ప్రతి తప్పు సమాధానానికి 1/3 మైనస్ మార్కులు ఉంటాయి. పరీక్షకు సంబంధించిన సిలబస్‌ను ఝఝ.ఖంతీఎ.శీతీస్త్ర.ఱఅ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

నెట్ – 1,2016 కనీస అర్హ మార్కులు

| కేటగిరీ | మార్కులు |
|---|---|
| జనరల్ | 50 శాతం |
| ఓబీసీ (నాన్ క్రీమీ లేయర్) | 45 శాతం |
| ఎస్సీ,/ఎస్టీ/పీడబ్ల్యూడీ | 45 శాతం |

ఐదుసార్లు మాత్రమే : అభ్యర్థులు పరీక్షకు గరిష్టంగా ఐదుసార్ళు మాత్రమే హాజరు కావచ్చు. ఎస్సీ, ఎస్టీ, ఎస్టీలకు మినహాయింపు ఉంటుంది. ఈ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఏఎస్ఆర్‌బీ నెట్ సర్టిఫికెట్‌ను అందిస్తుంది.

### బీసీసీఎల్‌లో ఖాళీల భర్తీకి ప్రకటన

ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ అధీనంలో మినీ రత్న సంస్థ అయిన భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్) భారీసంఖ్యలో ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. జార్ఖండ్ రాష్ట్రం ధన్‌బాద్‌లో ఈ సంస్థ ఉంది. ఓవర్సీస్ (సివిల్), జూన్‌యార్ ఓవర్‌మ్యాన్, మైనింగ్ సిర్దార్ పోస్టులు మొత్తం 721 పోస్టులను ఈ సంస్థ భర్తీ చేయనుంది.

పోస్టుల వివరాలు

- **ఓవర్సీస్ (సివిల్) :** మొత్తం పోస్టులు 66 (ఓపెన్ కేటగిరీ – 35, ఓబీసీ (నాన్ క్రీమీలేయర్ – 7, ఎస్సీ,7,ఎస్టీ – 17)
- **జూనియర్ ఓవర్‌మ్యాన్ :** మొత్తం పోస్టులు 310 (ఓపెన్ కేటగిరీ – 113, ఒబీసీ (నాన్ క్రీమీలేయర్) – 29, ఎస్సీ – 34,ఎస్టీ – 134)
- **మైనింగ్ సిర్దర్ :** మొత్తం పోస్టులు 345 (ఓపెన్ కేటగిరీ – 62, ఓబీసీ (నాన్ క్రీమీలేయర్) – 34, ఎస్సీ–64, ఎస్టీ–185) అభ్యర్థి ఒక పోస్టులకు మాత్రమే దరఖాస్తు చేయవలసి ఉంటుంది.
- **వేతనం :** ఈ మూడు రకాల పోస్టులకు కనీస వేతనం రూ.19,035
- **విద్యార్హతలు :** 7–7 2016 లోపు పొందిన విద్యార్హతలు, వయో పరిమితి మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు.
- **ఓవర్సీస్ (సివిల్) :** పదో తరగతి/ దానికి సమానమైన కోర్సుతోపాటు మూడు సంవత్సరాల సివిల్ ఇంజనీరింగ్ డిప్లమో ఉత్తీర్ణులై ఉండాలి.
- **జూనియర్ ఓవర్‌మ్యాన్ :** మూడు సంవత్సరాల మైనింగ్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణులై ఉండాది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డీజీఎంఎస్) జారీ చేసిన ఒవర్‌మ్యాన్ సర్టిఫికెట్, గ్యాస్ టెస్టింగ్‌చ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు పొంది ఉండాలి.
- **మైనింగ్ సిర్దార్ :** డీజీఎంఎస్ జారీ చేసిన మైనింగ్ సిర్దార్, గ్యాస్ టెస్టింగ్, ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలి.
- **ముఖ్య సమాచారం:** ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభ తేదీ : జూన్ 15, 2016
- **దరఖాస్తుకు చివరితేదీ :** జులై 7, 2016 దరఖాస్తును రిజిస్టర్ చేసుకున్న అభర్థులు ఫీజు చెల్లించేందుకు చివరితేదీ : జూలై 10
- **రాత పరీక్ష తేదీ :** త్వరలో ప్రకటిస్తారు.
- **వెబ్‌సైట్ :** www.bccl.gov.in
- **వయో పరిమితులు – మినహాయింపులు :** జనరల్ అబ్యర్థులకు కనీస వయసు 18 సంవత్సరాలు ఉండాలి గరిష్ట వయసు 30 సంవత్సరాలకు మించకూడదు. ఇతర కేటగిరీల అభ్యర్థులకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది.
- **ఎంపిక విధానం:** రాత పరీక్షలో వచ్చిన మార్కులు ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.
- **పరీక్ష విధానం :** రాత పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. సెఓన్ – ఎలో జనరల్ అవేర్‌నెస్‌పై 25 మార్కులకు, సెక్షన్–బిలో ప్రొఫెషనల్ ఆప్టిట్యూడ్‌పై 75 మార్కులకు, ప్రశ్నలు ఉంటాయి. అన్నీ ఆబ్జెక్టివ్ టైప్ మల్టినుల్ చాయిస్ విధానంలోనే ఉంటాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీలో ఉంటుంది.
- **పరీక్ష కేంద్రాలు :** ధన్‌బాద్, న్యూఢిల్లీ, బెంగుళూర్, కోల్‌కత్తా. అభ్యర్థి ఏదైనా ఒక కేంద్రాన్ని ఎంపిక చేసుకోవలసి ఉంటుంది.
- **దరఖాస్తు ఫీజు :** జనరల్ అభ్యర్థులు దరఖాస్తు పొంది ఫీజుచ చెలించవలెను. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ, ఎక్స్ సర్వీస్‌మెన్, డిపార్ట్‌మెంటల్ అభ్యర్తులకు ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది.
- **దరఖాస్తు విధానం :** ఆన్‌లైన్ అప్లికేషన్‌ను పూర్తిచేసి, ఫీజు చెల్లించి, రిజిస్టర్డ్ అప్లికేషన్ ప్రింటవుట్‌తో పాటు సెల్ఫ్ అటెస్ట్ చేసిన ధ్రువీకరణ పత్రాలను దిగువన పేర్కొన అడ్రస్‌కు పంపాలి.
- **చిరునామా :** ది అడ్వర్‌టైజర్ (బీసీసీఎల్), పోస్‌బాక్స్ నంబర్ – 9248, కృష్ణానగర్ హెడ్ పోస్టాఫీస్, ఢిల్లీ – 110051

# ఇఫ్తార్ విశిష్టత

ఉపవాసికి ఇఫ్తార్ చేయించుట పాప క్షమాపణ కొరకు, నరకము నుండి రక్షణకు కారణమగును. ఇఫ్తార్ చేయించిన వారికి కూడ ఉపవాసితో సమానంగా పుణ్యము లభించును. కానీ ఉపాసి పుణ్యఫలములో కొద్దిగా కూడ తగ్గింపబడదు" అని మన ప్రవక్త రసూలుల్లాహ్ (సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. "ఈ పుణ్యఫలము గుక్కెడు నీళ్ల లేక గుక్కెడు పాలు తాపించిన వారికి లేక ఒక ఖర్జూరపు పండుతో ఇఫ్తార్ చేయించిన వారికి కూడా లభించును. అతని అన్ని పాపాలు క్షమించబడును మరియు స్వర్గము లభించునని" కూడ ఇంకొకచోట తెలిపిరి. (మిష్కాత్)

## (రంజాన్ సందర్భంగా)

**(గతవారం తరువాయి)**

15. రోజా యొక్క సంకల్పము "ఆచరణలన్నీ సంకల్పముపైననే ఆధారపడి ఉన్నాయి. ప్రతి మనిషికీ అతని ఉద్దేశ్యానికి అనుగుణంగానే ప్రతిఫలము లభిస్తుంది" అని మన ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి" **(బుఖారీ, ముస్లిమ్)**

ప్రతి ఒక్కరూ తాను ఉపవాసముంటున్నానని సంకల్పము చేసుకోవాలి. కేవలము మనసు నందు సంకల్పము చేసుకొనిన చాలును. కానీ పలుకులతో కూడ ఈ విధముగా రోజా సంకల్పము చేసుకొనుట మంచిది. శ్రేష్ఠమైన రమజాన్ మాసపు ఉపవాసాల సంకల్పము రాత్రి యందు చేసుకొనుట మంచిది. ఎవరైన రాత్రి పూట సంకల్పము చేసికొనుట మరచిపోయినచో మరుసటి రోజు మధ్యాహ్నమునకు 11/2 గంట పూర్వమే సంకల్పము చేసుకొనవలయును.

**సంకల్పము :** నవైతు అన్ అసూము హజల్ యౌమ లిల్లాహి తఆలా మిన్ ఫర్జి రమజాన్. (నేను ఈ రోజు రమజాను మాసపు ఫర్జ్ ఉపవాసపు సంకల్పము చేయుచున్నాను)

**16. సంకల్పపు సిద్ధాంతాలు**

1. రమజాన్ మాసపు ఉపవాసము, రోజు నిర్ణయించుకొనినవాజిబ్ ఉపవాసము, మరియు నఫిల్ ఉపవాసాల సంకల్పము మధ్యాహ్నమునకు పూర్వము వరకు చేసుకొనవచ్చును. ఇచ్చట మధ్యాహ్నమనగా ఉషోదయము నుండి సూర్యాస్తమయమునకు మధ్య అని అర్థము. ఈ మధ్య కాలము 14 గంటలయినచో, 7 గంటలకు ముందే సంకల్పము చేసుకోవలెను. కానీ రమజాన్ మాసపు ఖజా రోజాలు, కఫ్ఫారా రోజాలు, దినము నిర్ణయము చేయని నఫిల్ రోజాల సంకల్పము ఉషోదయానికి పూర్వమే చేసుకొనుట తప్పనిసరియై యున్నది **(బిహిష్తేజేవర్, దీనియాల్ 2 యం, స 69)**

2. రమజాన్ మాసపు ఉపవాసాలు, దినము నిర్ణయించుకొనిన వాజిబ్ ఉపవాసాలు సున్నత్ మరియు నఫిల్ ఉపవాసాలు – వాటి పేరును పలుకకుండ కేవలము ఉపవాసపు సంకల్పము చేసుకొనినను, అవి పూర్తి అగును. కానీ ఖజా ఉపవాసాలు, కఫ్ఫారా (శిక్ష) ఉపవాసాలు, దినము నిర్ణయించని వాజిబ్ ఉపవాసాలలో వాటి పేరుతో బాటు ఉపవాస సంకల్పము చేసుకొనుట తప్పని సరియై యున్నది. ఉదా : మ్రొక్కుబడి చేసుకొనిన కఫ్ఫారా ఉపవాసపు సంకల్పము లేదా ఫలానా సంవత్సరపు రమజాన్ ఉపవాసపు సంకల్పము చేయుచున్నాను అని సంకల్పము చేసుకోవాలి.

**(బిహీష్తీజేవర్, దీనియాత్ 2 యం. 70)**

3. రమజాన్ మాసపు ప్రతి ఉపవాసమునకు విడివిడిగా సంకల్పము ప్రతిరోజు చేసుకొనుట తప్పనిసరియై యున్నది. ఉదాహరణకు "నేను ఈ రోజు రమజాన్ మాసపు ఫర్జ్ రోజా యొక్క సంకల్పము చేయుచున్నాను".

4. ఒకవేళ రాత్రి సమయములో గుస్ల్ చేయవలసిన అవసరము కల్గి, ఉషోదయానికి పూర్వము గుస్ల్ చేయలేనియెడల, అదే స్థితిలో సహరీ చేసి సంకల్పము చేసుకొని ఉపవాసముండవలెను. వీలైనంత త్వరగా గుస్ల్ ఆచరించి నమాజ్‌ను ఆచరించవలెను. అనగా ఉపవాసపు సంకల్పము చేసికొనుటకొరకు గుస్ల్ స్నానము చేసి పరిశుద్ధతను పొందుట తప్పనిసరి కాదు, కానీ నమాజ్ కొరకు గుస్ల్ స్నానము చేసి పరిశుద్ధతను పొందుట తప్పనిసరియై యున్నది.

5. ఎవరైనా గుస్ల్ చేసి పరిశుద్ధత పొందవలసిన అవసరమైయున్న స్థితిలోనే ఉపవాసపు సంకల్పము చేసుకొని ఉపవాసముండి, ఆ రోజంతా గుస్ల్ చేయకున్నను, నమాజ్ ఆచరించకున్నను, అతని ఉపవాసము సంపూర్ణ మగును. ఉపవాసముండని దోషము అతనికి కలుగదు. కానీ నమాజ్‌ను విడిచిన పాపము అతనికి కలుగును. (ముస్లిమ్ ఖవాతీన్‌కె లియే 20 సబఖ్, స.30)

17. రమజాన్ మాసములో రోజహ్ పాటించకుండుటకు అనుమతింపబడిన పరిస్థితులు

01. ఇస్లామీయ షరీఅత్ ప్రకారము ప్రయాణీకులు, ప్రయాణావస్థ యందు రోజా పాటించకుండుటకు అనుమతింపబడినది. కానీ ప్రయాణము నందు ఎలాంటి ఇబ్బంది, కష్టములు లేని యెడల రోజ ఉండుట ఉత్తమము. రమజాన్ మాసములో వదలివేసిన రోజాలను వీలైనంత త్వరలో ఖజా ఆచరించవలెను.

02. వ్యాధి మూలముగా రోజా ఉండు శక్తి లేనియెడల లేదా వ్యాధి తీవ్రరూపము కలిగేటంతటి ఆకలి దప్పులు కలిగే వ్యక్తి.

04. గర్భవతులు మరియు పాలు త్రాపించే స్త్రీలు ఉపవాసముండుటచే తమకుగానీ తమ పిల్లలకుగానీ నష్టము సంభవించునను బలమైన నమ్మకమున్నప్పుడు (బిహీష్తీజేవర్, దీనియాత్ 2 యం స 70)

**నోట్ : పై అన్ని పరిస్థితులలోను, ఏ కారణము మూలముగా రోజీ ఉండకుండుట అనుమతింపబడినదో, ఆ కారణము అంతమైన వెంటనే ఖజా రోజాలు పాటించుట విధియై యున్నది.**

05. ఋతుస్రావము (ముట్టు), నిఫాస్ (బాలింతకు వచ్చే రక్తము) పరిస్థితులలో రోజా ఉండుట తగదు. ఒకవేళ రోజా ప్రారంభించిన తరువాత హైజ్ గానీ నిఫాస్ గానీ వచ్చినచో రోజా భగ్నమగును. కానీ సూర్యుడు అస్తమించే వరకు రాజా పాటించు వారి వలె తినడం, త్రాగడం మానివేయుట తప్పనిసరియై యున్నది.

06. ఎవరైనా వృద్ధాప్యము మూలముగా రోజా పాటించే శక్తి లేకున్నను, భవిష్యత్తులో కూడ శక్తి కలిగే నమ్మకము లేనిచో అతను రోజా పాటించనవసరము లేదు. కానీ రోజాకు బదులుగా ఫిద్యా చెల్లించవలెను. అనగా నిరుపేదలలో ఒకనికి సద్‌ఖయే ఫిత్ర్ (ఒక కిలో 570 గ్రాములు 640 మిల్లిగ్రాముల ధాన్యమును గానీ దాని వెల)ను చెల్లించవలెను లేదా ఉదయము, సాయంత్రము రెండు పూటలా కడుపు నిండా భోజనము పెట్టవలెను. **(ఈజాహుల్ మసాయిల్, స. 101)**



రోజ ప్రారంభించిన తరువాత, ప్రాణాపాయము కలుగుటంతటి తీవ్ర వ్యాధికి గురైనను లేదా తీవ్రమైన గాయమైనను, లేదా పాము గానీ తేలు గానీ కుట్టినను, రోజాను భంగపరచుట తగును. తరువాత దాని ఖజా పాటించవలెను. **(బిహిష్తేజేవర్, దీనియాత్ 2 యం, స.70)**

18. రోజాలో మక్రూ (అవాంఛనీయమైన) అంశాలు

ఉపవాసము పాటించేవారు కొన్ని విషయాలపట్ల జాగ్రత్త వహించాలి. వీటికి వారు దూరముగా ఉండకపోతే రోజా మక్రూ అవుతుంది. అనగా పుణ్యఫలము తగ్గుతుంది. అవి :

01. రుచి లేని వస్తువును నోటిలో వేసి యుంచుట.

02. ఏదైనా వస్తువు యొక్క రుచి చూచుట. ఒకవేళ కోపిష్టి భర్త యున్నచో, అతని భార్య నాలుక చివరి భాగంతో కూరలోని ఉప్పు రుచి చూచుటకు అనుమతి కలదు. కానీ రుచి గొంతు లోనికి వెళ్ళిన రోజా భగ్నమగును.

03. పుక్కలించునప్పుడు, ముక్కులోనికి నీరు ఎక్కించునపుడు హద్దుమీరుట.

04. నోటియందు ఎంగిలిని అధికముగా కూడబెట్టి మ్రింగుట.

05. చాడీలు చెప్పుట, అబద్ధమాడుట, తిట్టుట మొదలగు చేష్టల వలన.

06. రోజా మూలముగా అసౌకర్యాన్ని, అసహనమును వ్యక్తపరచుట.

07. గుస్ల్ చేయవలసిన పరిస్థితి కలిగినప్పుడు, గుస్ల్ చేయుటలో ఆలస్యము చేయుట.

08. పళ్ళపొడి లేదా టూట్‌పేస్ట్‌తో పళ్ళు తోముట, మన్‌జన్ లేక టూత్‌పేస్ట్ యొక్క రుచి గొంతులోనికి వెళ్ళినచో రోజా భగ్నమగును. **(బిహీష్తేజేవర్, దీనియాత్ 2 యం. స.71)**

19. రోజాహ్‌ను భగ్నమయ్యే పరిస్థితులు

తప్పనిసరి పరిస్థితులలో తప్ప రోజాను భగ్నపరచుట మహాపాపము. రోజాను భంగపరిచే పరిస్థితులు రెండు విధాలు. 01. కేవలము ఖజా (బదులు) రోజా పాటించడం తప్పనిసరి చేసే పరిస్థితులు. 02. ఖజా, కఫ్ఫార (పరిహారము) చెల్లించుట తప్పనిసరి చేసే పరిస్థితులు

**(బిహీష్తీజేవర్, 3/10, దీనియాత్ 2 యం. /71)**

19.1. కేవలము ఖజా (బదులు) రోజా పాటించడం తప్పనిసరి చేసే పరిస్థితులు.

01. ఎవరైనా బలవంతముగా రోజా ఉన్న వ్యక్తికి ఏదైనా తినిపించినపుడు, అది గొంతు క్రిందికి వెళ్ళినప్పుడు.

02. రోజ గుర్తుండియు పుక్కిలించేటప్పుడు నీరు గొంతు లోపలికి వెళ్ళినప్పుడు **(ఇమ్‌దాదుల్ ఫతావా, జి 2 స 136)**

03. వాంతి కలిగిన తెలిసికూడ దానిని మ్రింగివేసినపుడు. (దానంతట అదే లోకానికి వెళ్ళిన రోజా భగ్నము కాదు)

04. కావాలని నోటినిండా వాంతి చేసుకొనుట.

05. ఆహారముగా ఉపయోగించని వస్తువులను కావాలని మ్రింగినప్పుడు. ఉదా : గులకరాళ్ళు, టెంక, రబ్బర్ లేక ఏదైనా రుచిలేని వస్తువు.

06. పళ్ళలో యున్న పదార్థమును నాలుకతో తీసి మ్రింగుట. ఆపదార్థము చెనిగి పప్పు పరిమాణములో యున్నచో రోజా భగ్నమగును. దానికన్నా తక్కువ పరిమాణములో యున్న రోజా భగ్నము కాదు. కానీ చెనిగి పప్పు కన్నా తక్కువ పరిమాణము గల వస్తువు నోటి నుండి బయటకు తీసి మరల మ్రింగిన రోజా భగ్నమగును.

07. ముక్కు లేక చెవులలో నూనె లేక మందు వేయుట.

08. ఏదైనా వస్తువును ముక్కు ద్వారా కడుపు లోనికి గాని మెదడుకు గాని చేరునట్లు చేయుట. ఉదా : నశ్యము (ముక్కుపొడి) పీల్చుట.

09. నోటిలో ఎంగిలి కన్నా రక్తము అధికముగా యున్నప్పుడు పళ్ళ నుండి వచ్చిన రక్తమును మ్రింగుట.

10. మరచిపోయి యేదైనా తినిన తరువాత రోజా భగ్నమైపోయినదని భావించి తినడం త్రాగడం వలన.

11. ఉషోదయము కాలేదని భావించి సహరీ భుజించిన పిమ్మట ఉషోదయము తరువాత సహరీ భుజించినట్లు తెలిసినప్పుడు.

12. ఆకాశము మేఘాలతో గాని దుమ్ముతో గాని కప్పబడియుండినపుడు సూర్యాస్తమయము (ఇఫ్తార్ సమయము) అయినదని భావించి ఇఫ్తార్ చేసిన తరువాత సూర్యుడు అస్తమించలేదని తెలిసినప్పుడు, (దీనియాత్ 2 యం. స. 71)

13. ఉపవాసి హుఖ్ఖా లేక బీడీ తాగినప్పుడు (రోజా భగ్నమగును) **(ఇమాదాదుల్ ఫతావా. జ.2, స. 131)**

14. ఉపవాసి భార్యను ముద్దిడుట వలన గాని కలిసి పండుకొనుట వలన గాని సంభోగము చేయకపోయినను వీర్యము (మనీ) వెలువడినప్పుడు. (రోజా భగ్నమగును). **(ఫతావా దారుల్ ఉలూమ్ జ. 4, స. 440)**

19.2 ఖజా మరియు కప్ఫార – రెండును తప్పనిసరి అగు పరిస్థితులు

01. రమజాన్ నెలలో ఉపవాసముండి, ఆహార పానీయాలు, లేక మందు, లేక రుచికరమైన పదార్థములు తెలిసి కూడా సేవించుట.

02. రోజ గుర్తుండి కూడ సంభోగము చేయుట.

03. రక్తము తీయుట వలన గానీ సుర్మా పెట్టుకొనుట వలన గాని రోజా భగ్నమైపోయినదని భావించి తెలిసి కూడా తినడం, త్రాగుట వలన **(బిహిష్తీజేవర్, 3/17, దీనియాత్ 2 యం. స. 72)**

ముఖ్య గమనిక

01. రమజాన్ నెలలో ఆచరించే రోజాలను భంగపరచినప్పుడు మాత్రమే కఫ్ఫార చెల్లించుట తప్పనిసరియగును. ఇవి తప్ప మిగిలిన రోజాలు, రమజాన్ ఖజా రోజాలైనా సరే, భంగపరచిన కఫ్ఫార చెల్లించవలసిన పనిలేదు.

02. పవిత్ర రమజాన్ నెలలో ఏదైనా కారణముగా రోజా భంగమైన వ్యక్తి, ఆహార పానీయాలు ఏవియు సేవించకుండా ఉపవాసి వలె ఇఫ్తార్ సమయము వరకు ఉండవలెను. ఇదేవిధముగా ప్రయాణీకుడైనందున ఉపవాసమాచరించక పగలు స్వస్థలానికి చేరినను, ఏదైనా కారణముచే ఉపవాస ముండని వారు ఆకారణము తొలగినను, పిచ్చివాడు స్వస్థత పొందినను, ఇఫ్తార్ సమయము కొరకు ఎటువంటి ఆహార పానీయాలు సేవించకుండా యుండుట తప్పనిసరి. **(దీనియాత్ 2 యం, స73)**

**20. రోజహ్‌ను భంగపరచని పరిస్థితులు (సమ్మతమైన విషయాలు)**

01. ఉపవాసి మరచిపోయి ఆహార పానీయాలు సేవించినను, మరచిపోయి భార్యతో సంభోగము చేసినను, తరువాత గుర్తు వచ్చినను, అతని రోజా భంగం కాదు. (బిహిష్తీ సమర్, హిస్స 2. స.11)

(రోజాలో మరచిపోయి చేసిన కార్యము క్షమించబడును. రోజాలో మరచిపోయి తిన్నను లేక రోజాను భంగపరిచే కార్యము మరచిపోయి ఆచరించినను అది క్షమించబడును. అతని రోజా సక్రమమే అగును. కానీ నమాజ్ మరియు హజ్‌లో క్షమించబడదు. (ఫతావారహీమియా 2/46)

02. పగలు నిద్రపోయినపుడు "కల" మూలముగా వీర్య స్ఖలనము కలిగినను (గుస్ల్ చేయవలసిన పరిస్థితి ఏర్పడినను) రోజా భంగము కాదు. **(బీహిష్తీ సమర్, హిస్స 2, స. 11)**

03. పగలు సుర్మా పెట్టుట, నూనె రాయుట, సువాసన పీల్చుటలో ఎటువంటి లోపము లేదు. వీని వలన రోజా భంగము కాదు. (బీహిష్తీ సమర్, హిస్స 2, స.11)

04. నరాల ద్వారా కాని చెమట వెలువడే రంధ్రాల ద్వారా గాని ఏదైనా ఉపవాసి కడుపులోనికి ప్రవేశించినచో రోజా భగ్నము కాదు. కాబట్టి ఇంజెక్షను తీసుకొనుటచే రోజా భగ్నము కాదు. **(ఫతనా వహ్‌మూదియా జి.3, స. 143)**

05. ఉపవాస స్థితిలో పుండ్లు, మొటిమలపై మందు రాయవచ్చును. కాని రంధ్రము ద్వారా లోనికి వెళ్ళు నట్లు చేయుట తగదు (ఫతావా దారుల్ ఉలూమ్, 6/411)

06. కంటియందు మందు వేయుట వలన కాని సుర్మా పెట్టుట వలన కాని ఉపవాసమునకు ఎటువంటి చెడు కలుగదు. (దుర్రె ముఖ్‌తార్, కరాచి, జి.2. స. 395)

07. తీవ్రమైన వ్యాధి కారణముగా నోటిలో మందు రాసినచో ఎటువంటి ఆటంకము లేదు. అనవసరముగా మందు రాసినచో మక్రూ అగును. (దుర్రె ముఖ్‌తార్, కరాచీ)

08. ఉపవాస స్థితియందు చెవిలో నూనె గాని మందు గాని వేసినచో ఉపవాసము భగ్నమగును. కాని చెవిలో నీళ్ళు పోయినచో ఉపవాసము భగ్నము కాదు. (బిహిష్తీజేవర్, జి. 3, స.12)

09. ముక్కులో మందు గాని నీరు గాని పోసినచో ఉపవాసము భగ్నమగును. ఇదే విధముగా గొంతులో పోసినను ఉపవాసము భగ్నమగును. కాబట్టి గుస్ల్ (తలస్నానము)లో గరగర చేయునప్పుడు, ముక్కులో నీరు ఎక్కించునప్పుడు హద్దు మీరి ప్రయత్నించరాదు. **(ఫతావా దారుల్ ఉలూమ్, జి.6, స. 415)**

10. పంటి చిగుళ్ళ నుండి రక్తము కారి గొంతులో ప్రవేశించినప్పుడు, రక్తము ఎంగిలితో సమానంగా గాని లేక ఎంగిలికన్నా ఎక్కువగా కానీ యుండి గొంతులో రక్తపు రుచి కలిగినయెడల ఉపవాసము భంగమగును. రక్తము తక్కువగా యుండిన యెడల ఉపవాసము భంగము కాదు. (దుర్రె ముఖ్‌తార్, కరాచి, జ 2, స. 437)

11. మిస్వాక్ చేయునప్పుడు దాని పీచు కడుపులోనికి పోయినచో ఉపవాసము భంగము కాదు. **(అహ్‌సనుల్ ఫతానా, జి.4 స. 435)**

12. ఉపవాసస్థితిలో పళ్ళపొడి, టూట్ పేస్ట్ మొదలగునవి వాడుట మక్రూ అగును. వీటి నుండి జాగ్రత్త వహించాలి. వీటికి దూరముగా ఉండాలి. **(అహ్‌సనుల్ ఫతావా, జి. 4 స. 429)**

13. పోస్టు కవరు యొక్క బంకను నాలుకతో నాకి ఊసివేసిన తరువాత ఎంగిలిని మింగినచో ఉపవాసము భంగము కాదు. ఎంగిలి ఊసివేయ కనే మింగిన ఉపవాసము భంగమగును. **(దుర్రె ముఖ్‌తార్, కరాచీ, జి.2, స.416)**

14. సాంబ్రాణి, సాంబ్రాణి వత్తులు మొదలగు వానిని కాల్చి దగ్గర ఉంచుకొని దాని వాసన పీల్చు చుండిన రోజ భంగమౌతుంది. కానీ అనుకోకుండా, అప్రయత్నంగా వాసన, పొగ లోనికి వెళ్ళినచో రోజ భంగము కాదు. **(దుర్రె ముఖ్‌తార్, జి.3, స.395)**

15. ఉపవాస స్థితిలో రక్తము తీయించిన రోజా భంగము కాదు. కానీ రక్తము తీయుటచే బలహీనత కల్గి రోజా ఉండుటకు శక్తి లోపించిన యెడల రక్తము తీయుట మక్రూ అగును. **(అహ్‌సమల్ ఫతావా, జి 4. స.425)**

16. ఉపవాస స్థితిలో తప్పనిసరియైనచో, పళ్ళు పీకించుకోవచ్చును. అనవసరముగా పళ్ళు పీకించినచో మక్రూ అగును. **(అహ్‌సనుల్ ఫతావా, జి. 3 స. 426)**

17. ఉపవాస స్థితిలో స్త్రీలు పెదాలపై ఎర్రని రంగు పూసుకొనిన, ఉపవాసములో ఎటువంటి లోటు కలుగదు. కాని నోటి లోపలికి వెళ్ళే ప్రమాదమున్నచో ఎర్ర రంగు పూయుట మక్రూ అగును. **(అహ్‌సనుల్ ఫతావా, జి.4 స. 424)**

18. "భావోద్రేకాలు అదుపులో ఉంటాయన్న నమ్మకముంటే ఉపవాస స్థితిలో భార్యను కౌగిలించుకోవచ్చును. (అబూదావూద్) వీర్య స్ఖలనము లేక సంభోగ కాంక్ష యొక్క భయము లేనిచో, ఉపవాస స్థితిలో భార్యను ముద్దడినను, పక్కన పరుండినను, ఎటువంటి దోషము లేదు. వీర్య స్ఖలనము లేక సంభోగ కాంక్ష కలిగే భయమున్నచో, భార్యను ముద్దాడుట, పక్కన పరుండుట మక్రూహె తహ్రీమి అగును. కాబట్టి ముసలివారు భార్యను ముద్దిడుట, పక్కన పరుండటలో ఎటువంటి తప్పులేదు. కానీ యుక్త వయస్కులు మనస్సును అదుపులో యుంచుకోలేరు కనుక వారు భార్యను ముద్దిడుట, పక్కన పరుండుట మక్రూహె తహ్రీమి అగును. కావున అట్లు చేయుట తగదు. **(దుర్రె ముఖ్‌తార్ కరాచి, జి.2, స. 417)**

19. భార్యను ముద్దిడుటచే కేవలము మజీ (సంభోగ కాంక్ష వలన వెలువడే ద్రవము) వెలువడినచో, దాని వలన రోజాలో ఎటువంటి లోటు కలుగదు. **(అహ్‌సనుల్ ఫతావా, జి.4 స. 441)**

20. అనుకోకుండా అందమైన స్త్రీని చూచి, ఆమెను గురించే ఆలోచించు చుండినప్పుడు వీర్యస్ఖలనము అయినను ఉపవాసము భంగము కాదు. కానీ స్త్రీలను చూచినప్పుడు, వారిని గురించి ఆలోచించుట తగదు. **(దుర్రె ముఖతార్ కరాచి, జి.2, స.401)**

21. ఫిదియా (పరిహారము)

మిక్కిలి వృద్ధులైనవారు లేక తీవ్ర వ్యాధిగ్రస్తులై ఆరోగ్యవంతులయ్యే ఆశలేని వారు, ఉపవాసము పాటించే శక్తి లేనప్పుడు, ప్రతి ఉపవాసమునకు బదులుగా ఫిదియా (పరిహారము) తప్పనిసరిగా చెల్లించవలసి యుంటుంది. దీనిని షరీఅత్‌లో ఫిద్య (బదులు) అందురు. నేటి కొలతల ప్రకారము ఒక కిలో 574 గ్రాముల 640 మిల్లిగ్రాములు (గ్రా.1574.640మి.గ్రా) ఒక ఫిత్ర్ దానముగా పరిగణింపబడుచున్నది. **(ఈజాహుల్ మసాయిల్, స. 101)**

# కృష్ణా, పెన్నా అనుసంధానంతో కరువుకు టాటా

- ఈ ఏడాది ఏడు ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి
- స్కాడ్ టెక్నాలజీ ప్రారంభ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- త్వరలో స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ గ్రిడ్

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నదుల అనుసంధానాన్ని రికార్డుస్థాయిలో పూర్తి చేశామని, త్వరలో కృష్ణా, పెన్నా నదులనూ అనుసంధానం చేసి కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. స్థానిక జలవనరులశాఖ కార్యాలయంలో 'స్కాడా టెక్నాలజీ' ద్వారా రాష్ట్రంలోని 13 జిల్లాలు, జలవనరుల ప్రధాన ప్రాజెక్టులతో అనుసంధానం అయిన ఆధునిక వ్యవస్థతో కూడిన వీడియో కాన్ఫరెన్స్ ప్రక్రియను ముఖ్యమంత్రి అవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లా స్థాయి నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో భాగస్వామ్యమైన ఇరిగేషన్ సిబ్బంతో మాట్లాడుతూ రాష్ట్రంలోని జల వనరులను సమర్ధవంతంగా వినియోగించడంతో మరింత మేలైన పనితీరు చూపించాల్సి ఉందన్నారు. ఇప్పటికే శాఖను, నీటి పారుదల శాఖ బదులు జలవనరులశాఖగా పేరు మార్చి ఒక స్పష్టమైన విధానాన్ని తెలియజేశామన్నారు. ప్రతి ఒక్క నీటి బొట్టును సంరక్షించ డంలో జలవనరుల శాఖాధి కారులు, సిబ్బంది ఇతర శాఖలతో పూర్తిస్థాయి సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గత రెండు సంవత్సరాలుగా మెరుగైన పనితీరు చూపుతూన్నారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్ వ్యవస్థ ద్వారా చేపట్టిన ఇంకుడు గుంటలు, పంట కుంటలు ద్వారా భూగర్భజల స్థాయిని పెంచుకోగలిగామన్నారు. గత సంవత్సరం 53 మిల్లీమీటర్ల వర్షపాతం తక్కువ పడిందని, అయినప్పటికీ మే 2015 లో 13.83 మీటర్లు దిగువున ఉన్న భూగర్భజలాల నీటి మట్టం 2016 మే నాటికి 12.22 మీటర్ల స్థాయికి పెంచుకోగలిగామన్నారు.

నికర భూగర్భ జలాల పెరుగుదల 1.61 మీటర్లుగా 90 టీఎంసీల నీటిని భూగర్భజలాలుగా మార్చుకుంటే ఒక మీటర్ మేర జలమట్టం పెంచుకోగలమని ఆయన తెలిపారు. కోస్తాంధ్రాలో 10.50 మీటర్లు, రాయలసీమలో 15.08 మీటర్లు భూగర్భజలాల స్థాయి ఉందని చిత్తూరు జిల్లా తాండా మండలంలో 96 మీటర్ల లోతులో భూగర్భ జలాల స్థాయి ఉన్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగంలోకి తీసుకురావడం ద్వారా జలశయాల, చెరువుల, కాలువల, భూగర్భజలాలలో నీటి లభ్యతను కేంద్రీకృత కార్యాలయం నుండి పరిశీలించవచ్చన్నారు. స్మార్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ గ్రిడ్ ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలల్లో నీటి లభ్యత ఎక్కువగా ఉన్న సందర్భంలో వాటికి అనుసంధానంగా ఉండే వేరొక ప్రాంతంలో నీటిమట్టం తక్కువగా ఉంటే ఆనీటిని అక్కడకి పంపేలాగా చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో కేంద్రీకృత కార్యాలయం నుండే 3000 నీటి సంఘాల పరిధిలో జలవనరుల స్థాయిని సమీక్షించాల్సి ఉంటుందని, అదే సమయంలో ఆయా ప్రాంతంలో లభ్యమయ్యే నీటివనరులు ఏఏ రంగాలకు ఎంత మొత్తం అవసరం, ఎంత వినియోగిస్తున్నారు.

రాష్ట్రంలో 2000 పైగా మేజర్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు, 4000 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్మార్ట్ వాటర్ గ్రిడ్ వ్యవస్థకు జలవనరులశాఖ సమన్వయంతో ముందుకు వెళ్ళడం ద్వారా మెరుమైన ఫలితాలను సాధించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈఏడాది రాష్ట్రంలో 7 ప్రాధాన్యతా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దేవినేని ఉమామమహేశ్వరరావు, శ్రీనివాస్, పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్, ఇరిగేషన్ ఆధికారులు పాల్గొన్నారు.

### సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు

# పల్నాడుకు మహర్దశ

**రెంటచింతల :** గుంటూరు జిల్లా రెంటచింతల మండలం సత్రశాల వద్ద కృష్ణానదిపై రూ.950 కోట్లతో నిర్మించిన సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు పల్నాడు ప్రాంతానికి మణిహారం కాకుంది. 1978 నుంచి ప్రతిపాదనలకే పరిమితమైన ఈ ప్రాజెక్టుకు 28 సంవత్సరాల తర్వాత మోక్షం లభించింది. అప్పట్లో రూ.60 కోట్లతో పూర్తయ్యే నాటికి తారా స్థాయికి చేరింది. నాగార్జునసారగ్ ప్రాజెక్టుకు 21 కిలోమీటర్ల దూరంలో గుంటూరు – నల్గొండ జిల్లాల నడుమ ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులను 2006 జూన్‌లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, విద్యుత్‌శాఖ మంత్రి షబ్బీర్ అలీ సాగర్ నుంచే రిమోట్ ద్వారా ప్రారంభించారు. ఆరంభం నుంచి భారీ వర్షాల ప్రభావంతో ప్రతి ఏటానాలుగు నెలలు పాటు పనులు నిలిపివేశారు. భవిష్యత్‌లో ఎప్పటికైనా ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తారన్న ఆలోచనతో నాగార్జునసాగర్‌లో 7 రివర్స్‌లో ఇక్కడ 50 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. సాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరిస్తూ నిర్మాణం చేపట్టాలని నరసరావుపేటకు చెందిన రాజా కాశయ్య అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. ప్రస్తుత ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు 1999 నవంబరులో ఒంగోలు ఎంపీ కరణం బలరామకృష్ణమూర్తి ద్వారా డీఎంకేకు చెందిన కేంద్ర పర్యావరణ అటవీశాఖ మంత్రి టి.ఆర్.బాలు దృష్టికి తీసుకెళ్ళారు. 1998లో సర్సరావుపేట లోక్‌సభ సభ్యులు కొణిజేటి రోశయ్య ఈ ప్రాజెక్టు ఆవశ్యకతపై పార్లమెంటులో ప్రస్తావించారు. అక్కడ నుంచి వివిధ ప్రాంతాలకు పంపిణీ చేస్తున్నట్టు ఎస్సీ కుమార్ వివరించారు.

**ప్రాజెక్టు స్వరూపం..** గుంటూరు జిల్లా రెంటచింతల మండలం సత్రాశాల, నల్గొండ జిల్లా దామరచర్ల మండలం అడవిదేవునిపల్లె గ్రామాల మధ్య కృష్ణానదిపై నిర్మించిన ఈ ప్రాజెక్టు పొడవు 600 మీటర్లు, ఎత్తు 30 మీటర్లు. నీటి నిల్వ సామర్థ్యం 7 టీఎంసీలు, డెడ్ స్టోరేజ్ 6 టీఎంసీలు, లైవ్‌స్టోరేజ్ ఒక టీఎంసీ, స్పిల్‌వే 460 మీటర్లు, గేట్లు 20 ఎత్తు, 58 అడుగులు, గేట్ల పొడవు 61 అడుగులు, ఒక్కో గేటు బరువు 200 టన్నులు (సాగర్ గేట్ల బరువు 120 టన్నుల), సెకనకు నీటి విడుదల), వినియోగించిన ఇనుము 15 వేల టన్నులు, సిమెంట్ 1.40 లక్షల టన్నుల అంటే 29 లక్షల బస్తాలు, నిర్మాణ కూలీలు 600 మంది, 50 మంది ఇంజనీర్లు. ప్రాజెక్టు నిర్మాణంలో మృతి చెందిన వారు 4 (ఇద్దరు నదిలో పడి, ఒకరు డ్యాంపై నుంచి, మరొకరు టిప్పర్‌ను రివర్స్ చేస్తున్న సమయంలో విద్యుత్ షాక్‌తో). పాలు పంచుకున్న కంపెనీలు ఘ్యా, పీఎస్‌ఈ, బీవీఎస్‌ఆర్, బీహెచ్ ఈఎల్, హైపవర్ అసోసియేట్, బిందు టర్బైన్లు తయారు చేసింది. బీహెచ్‌ఈఎల్ కంపెనీకి చెల్లించిన వడ్డీ రూ.250 కోట్లు (ఇంట్రస్ట్ క్యూరింగ్ కాస్ట్). ముంపునకు గురైన పొలాలు 1787.5 ఎకరాలు (715 హెక్టార్లు), చెల్లించిన నష్టపరిహారం రూ.25.55 కోట్లు, వేసిన కాంక్రీటు 4.89 లక్షలు పరిపాలనా భవనం నిర్మించాల్సి ఉంది.

# రాజధాని రైతుల ఆగ్రహం

- కొండవీటి వాగు పరీవాహక గ్రామాల రైతులదీ ఇదే పరిస్థితి
- సింగపూర్ సంస్థల ఒత్తిడికి ప్రభుత్వం తలొగ్గుతుందా?

**రాజధాని ప్రతినిధి – గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిలో సమీకరణ కింద భూములిచ్చిన రైతులకు ప్లాట్లు కేటాయింపుపై కీలకచర్చ జరుగుతోంది. విద్యుత్ లైన్ల కింద భూములు ఇచ్చేలా మాస్టర్ ప్లాన్‌లో రూపకల్పన చేసినట్లు వార్తలు రావడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. కృష్ణా జిల్లాలోని విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో ఉన్న పవర్ గ్రిడ్, వీటీపీఎస్, ల్యాంకో వంటి సంస్థల నుంచి విద్యుత్ సరఫరా జరుగుతోంది. ఇక్కడి నుంచి 765 కేవీ, 400 కేవీ, 220 కేవీ విద్యుత్ హైటెన్షన్ లైన్ల ద్వారా సనఫరా అవుతోంది. ఈ లైన్లు రాజధానిలోని పలు గ్రామాల నుంచి వెళుతున్నాయి.

ఈ లైను నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, కడప, అనంత పురం జిల్లాలతోపాటు తమిళనాడు రాజధాని చెన్నైకు విద్యుత్ సరఫరా జరుగు తోంది. రాజధానిలోని ఐనవోలు, వెలగపూడి, మల్కాపురం, మోదులింగాయ పాలెం, ఉద్దండ రాయునిపాలెం, మందడం, తాళ్ళాయపాలెం, వెంకటపాలెం, శాఖమూరు, అబ్బురాజుపాలెం తదితర గ్రామాల నుంచి లైన్లు వెళుతున్నాయి. రాజధాని అభివృద్ధికి సింగపూర్ సంస్థల కన్సార్టియంకు భూములు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. తమకు ఇచ్చే భూముల్లో విద్యుత్ లైన్లు ఉంటే సింగపూర్ సంస్థలు ముందుకు వచ్చే అవకాశం లేదు. మరోవైపు ప్రభుత్వ భవనాల నిర్మాణం చేపట్టే 9 వేల ఎకరాల్లో ఈ లైన్లు ఉంటే ప్రభుత్వం భావిస్తున్నట్లుగా ఎక్కువ అంతస్తుల నిర్మాణానికి అవకాశం ఉండదు. దీంతో రైతులకు ఈ ప్రాంతంలో భూములు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది. దీనిని రైతులు ఎంతమాత్రం అంగీకరించడం లేదు. పదేళ్లకు భూగర్భ కేబుల్ వ్యవస్థ పూర్తి కావడం అసాధ్యమని, ఒకవేళ అయినా అప్పటి దాకా తమ ప్లాట్లు అంతే ఉంచుకోవాలా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

**రాజధానిలో జోన్‌లను పరిశీలిస్తే...**

రాజధానిలో రెసిడెన్షియల్ జోన్, కమర్షియల్ జోన్,ఇండస్ట్రియల్‌జోన్,ఓపెన్‌స్పేస్ అండ్ ప్రొటెక్టడ్ ఏరియా, ఇండస్ట్రియల్ ఫెసిలిటీస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రిజర్వ్ జోన్‌లు ఉన్నాయి. రైతులను కేటాయించే ప్రాంతాలు రెసిడెన్షియల్ జోన్, కమర్షియల్ జోన్‌లలో ఉన్నాయి. రెసిడెన్షియల్ జోన్‌లో విలేజ్‌ప్లానింగ్ జోన్ (ఆర్ 1,) లో డెన్సిటీ జోన్ (ఆర్ 2), మీడియం అండ్ హైడెన్సిటీ జోన్ (ఆర్4) లుగా విభజించారు. కమర్షియల్ జోన్‌ను మిక్స్‌డ్ యూసేజ్ జోన్(సి1), జనరల్ కమర్షియల్ జోన్(సి2), నైబర్‌హుడ్ సెంటర్ జోన్(సి3), టౌన్ సెంటర్ జోన్(సి4), రీజనల్ సెంటర్ జోన్(సి5), సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ జోన్(సి6), లుగా విభజించారు.

**భూగర్భ విద్యుత్ లైన్లను సందేహాలెన్నో...**

రాజధానిలో భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ విధానాన్ని తొలిసారి అమరావతిలోనే అమలు చేయాలని భావించారు. భూగర్భ విద్యుత్ లైన్లకు ఇప్పటికే విద్యుత్ శాఖ అధికారులు ప్రతిపాదనలు రూపొందించినట్లు సమాచారం. అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి కిలో మీటరు భూగర్భలైన్లకు కొన్ని కోట్లు వ్యయం చేయాల్సి రావడంతో ఈ అంశంపై ప్రభుత్వం సందిగ్ధంలో పడినట్లు తెలుస్తోంది. 217 చదరపు మీటర్ల విస్తీర్ణం ఉన్న రాజధాని ప్రాంతంలో వేల కోట్ల వ్యయంతో భూగర్భలైన్లు వేయడం ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యం కాదని సర్వత్రా విశ్వసిస్తున్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలి

### వీరమాచనేని సత్యప్రసాద్



బడి పిలుస్తోంది కార్యక్రమములో పాల్గొన్న దృశ్యం

**దేవసహాయం, రాజధాని ప్రతినిధి, హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు కె సీతారామపురంలో, శేరినరసన్నపాలెం గ్రామంలోని యం.పి.యు.పి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు,గ్రామస్థులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుబోయిన శివయ్య,గ్రామ సర్పంచ్ సుదెమెల్ల భాగ్యం, స్రవంతి చారిటబుల్‌ట్రస్టు చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో బ్రహ్మండమైన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందన్నారు. అందరికీ విద్య అందరి బాధ్యత అందరూ చదవాలి అందరూ ఎదగాలి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని కోరుతూ గ్రామంలో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యాభివృద్ధియే దేశాభివృద్ధి అని తెలిపారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఆనందం కల్గించాలని ప్రభుత్వ విద్య ఉన్నతమైందన్నారు. ఊరికి సమాజంకి సేవ చేయాలని కోరారు. విద్యార్థులకు ఏసమయములో నైనా అందుబాటులో ఉంటానని సత్యప్రసాద్ తెలిపారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు ఎం.యస్.ఆర్ ప్రసాద్, గ్రామ పెద్దలు, కాంసాటి కొండ,శ్రీమాల్యాద్రి, బోల్లిగర్ల వెంకటేశ్వరరావు, రమేష్, మాలా వత్తుల శ్రీనివాసరావు, సాంబయ్య పాల్గొన్నారు.

## అందరూ సోదరభావంతో ఉండాలి

**దేవసహాయం, రాజధాని ప్రతినిధి, హనుమాన్‌జంక్షన్ :** రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు అందరూ కూడా ఎంతో నిష్టతో ఉపవాసాలు చేస్తుంటారు. ఈ రంజాన్ సందర్భంగా హనుమాన్‌జంక్షన్ 'మదీన' సెల్‌పాయింట్ వారు ఉపవాసం చేస్తున్న వారందరికి మంచి విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమాన్‌జంక్షన్ ఎస్ఐ తులసీధర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అందరూ సోదరభావంతో ఉండాలని విజయవంతంగా రంజాన్ వేడుకలు ముగించుకొని దేవుని ఆశీర్వాదం పొందాలని కల్గిన కష్టాలనుండి భగవంతుడు విడిపించాలని మనసారా కోరుకుంటున్నాను. ఈకార్యక్రమం ఏర్పాటుచేసిన మదీన సెల్‌పాయింట్ అధినేత ఖలీల్‌ను అభినందిస్తూ ఆయన అన్నారు. ఎస్సై తులసీధర్ ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు ముస్లిం సోదరులందరూ సంతోషం వ్యక్తం చేశారు.



విందులో పాల్గొన్న ఎస్ఐ తులసీధర్

## ఇంకుడు గుంతలతోనే భూగర్భజలాలు

### వీరమాచనేని సత్యప్రసాద్



**దేవసహాయం, రాజధాని ప్రతినిధి, హనుమాన్‌జంక్షన్ :** బావితరాలకు భూగర్భజలాలను అందించి సంరక్షించేందుకు ఇంకుడుగుంటల ఆవశ్యకత ఎంతైనా ఉందని స్రవంతి చారిటబుల్‌ట్రస్టు చైర్మన్, తెలుగు దేశం నాయకులు వీరమాచనేని సత్యప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన మాపులపాడు గ్రామము ఇందిరా నగర్‌లోని రెండు అంగన్ వాడీ కేంద్రాల్లో ఇంకుడుగుంతలు తవ్వే కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు,గాలితో పాటు సమాజం కలుషితమయిపోయిందని మనషులు కూడా కలుషితమయిపోతున్న ఈ పరిస్థితిల్లో మనల్ని మనం రక్షించుకునేందుకు.

బావితరాలను రక్షించేందుకు భూగర్భజలాలు పరిరక్షించేందుకు ఇంకుడు గుంటల ఆవశ్యకతను వివరించారు. స్రవంతి ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో తుమ్మల థశరధరామయ్య, మేదేపూడి రామమోహనరావు, ఎం.పి.టి.సి నీలం లక్ష్మీ అనసూయ, శ్రీధర్, జన్మభూమి కమిటీ సభ్యులు షేక్ ముంతాజ్, వార్డుసభ్యులు ముత్యాల సువర్ణరాజు, గుమ్మడి శేషగిరి,వీరమాచనేని బుజ్జి, గొట్టాపు వాసు,అనకాల మాల్యాద్రి,బొల్లెద్దు బాగ్యరాజ్,చోడే పోతురాజు, సలోమి,అంగన్‌వాడి టీచర్ సీతాకుమారి పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన వంశీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న గన్నవరం ఎమ్మెల్యే వంశీ

**దేవసహాయం, రాజధాని ప్రతినిధి, హనుమాన్‌జంక్షన్ :** వీరవల్లి జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమములో గన్నవరం శాసన సభ్యులు డా:వల్లభనేని వంశీమోహన్ పాల్గొన్నారు. విద్యార్థులకు పాఠ్య పుస్తకములు, దుస్తులు పంపిణీ చేసారు. గ్రామ సమస్యలను ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఎవరికి ఎలాంటి సమస్య కల్గినప్పటికి ఏఅధికారి మీకు స్పందించకపోయినా మాకు తెలియపర్చండి. సమస్య తీరుస్తామని వంశీ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందమూరి చిట్టిబాబు, ఎమ్.ఆర్.ఓ. టి గోపాలకృష్ణ, లంక బాబూ సురేంద్రమోహన్‌బెనర్జి, గుండపనేని ఉమావరప్రసాద్, పిల్లా రామారావు, అమృతపల్లి సూర్యా నారాయణ, గరికపాటి శ్రీనివాసరావు, పంచాయితీ ఇ.ఓ జవహర్‌లాల్ పాల్గొన్నారు.

## దళిత నాయకులకు నామినేటెడ్ పదవులు

# అందని 'ద్రాక్ష' ?

ఐదేళ్లకోసారి ఎన్నికలు వస్తాయి.. ఏదో ఒక పార్టీ గెలుస్తోంది. ఏదో పదవి వస్తుందని ఆశగా ఎదురు చూపులు.. ఏ పదవి రాకపోవడంతో నిట్టూర్పులు. ఇది స్థూలంగా దళిత నాయకుల పరిస్థితి. ఏ రాజకీయ పార్టీలో జెండా మోసినా, ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా ఎదురుచూపులు, నిట్టూర్పులు షరామామూలే.

- బందరు రెవెన్యూ డివిజన్‌లో రిక్త హస్తం
- మూడు అసెంబ్లీ స్థానాల్లో అదేతీరు

**ఎం.ఎన్.రాజ్,రాజధాని ప్రతినిధి– మచిలీపట్నం :** బందరు రెవెన్యూ డివిజన్ పరిధిలో దళిత నేతల పరిస్థితి దారుణం మారింది. మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది.. నాటి కాంగ్రెస్ మొదలుకుని నేటి టిడిపి, వైసిపిల్లో ఓ సామాజిక వర్గ నేతలదే పైచేయి. వారే ఆది నుండి ఎస్సీ నాయకత్వాన్ని ఎదగనీయకుండా అణిచివేస్తుంటే ఇటీవల నాయకత్వాన్ని అందిపుచ్చుకున్న బిసి నాయకులు సైతం ఎస్సీల ఎదుగుదలకు మోకాళ్లడ్డు పడుతున్నారనే విమర్శలు ఆయా వర్గాల నుండి వ్యక్తమవుతున్నాయి.

**బందరులో ఎస్సీలను పట్టించుకోని బడుగునేతలు**

జిల్లాకేంద్రం మచిలీపట్నం అసెంబ్లీ స్థానంలో దళితుల ఓట్లు 30 వేలకు పైమాటే. వీరిని అణగదొక్కడంలో అన్ని పార్టీల నేతలది ఒకటే మాట. గతంలో పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న పేర్ని నాని కాపు సామాజిక వర్గానికి చెందినవారు కావడంతో మార్కెట్‌యార్డు చైర్మన్, అర్బన్‌బ్యాంక్ చైర్మన్ పదవులను బిసిలకు కట్టబెట్టి ఎస్సీలను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకపోవడం గమనార్హం. ఇపుడు ఇక్కడ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన కొల్లు రవీంద్ర, ఎంపీగా ఎన్నికైన కొనకళ్ల నారాయణ రావులు బిసి వర్గాలకు చెందిన వారు కావడంతో మార్కెట్ యార్డు చైర్మన్ పదవి, వైస్‌చైర్మన్ పదవి సైతం కాపు సామాజిక వర్గానికి కట్టబెట్టి ఎస్సీల విషయంలో తాము ప్రత్యేకం కాదని నిరూపించుకున్నారని ఆ వర్గానికి చెందిన నేతలు నిప్పులు కక్కుతున్నారు. ఆనాడు, ఈనాడు ఎస్సీ నేతలకు మొండిచేయి చూపించారని పలు దళిత సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పెడనలో అదేసీను.. ఎస్సీలు కరివేపాకులే...**

జిల్లాకేంద్రం మచిలీపట్నంకు చుట్టుపక్కల విస్తరించి ఉన్న పెడన నియోజకవర్గంలో ఎస్సీలకు అన్ని పార్టీలు అరచేతిలో స్వర్గం చూపిస్తున్నాయి. నియోజకవర్గంలో 25 వేలకు పైగా ఎస్సీ ఓట్లు ఉన్నాయి. కాపు, గౌడ సామాజిక వర్గం ఆ తరువాత స్థానం వారిదే. రెండు మార్కెట్ కమిటీలు ఉన్నా ఒక్క చైర్మన్ పదవి ఎస్సీలకు కేటాయించకపోవడం గమనార్హం.

గతంలో వేదవ్యాస్ ఎమ్మెల్యేగా ఉన్నపుడు పెడన, బంటుమిల్లి మార్కెట్ యార్డు చైర్మన్ పదవులను తన సొంత సామాజిక వర్గానికి చెందిన నేతలకే కట్టబెట్టి ఎస్సీల నోట్లో మట్టికొట్టారని ఆ వర్గానికి చెందిన నేతలు దుయ్యబడుతున్నారు. ఇపుడు ఎమ్మెల్యేగా ఉన్న కాగిత వెంకట్రావు సైతం పెడన చైర్మన్ పదవిని కాపు సామాజిక వర్గానికి, బంటుమిల్లి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి బిసి సామాజిక వర్గానికి కేటాయించి ఎన్నికల ముందు ఇచ్చిన మాట తప్పారని ఆ పార్టీలో ఎస్సీ నాయకులు లోపాయికారిగా మండి పడుతున్నారు.

**అవనిగడ్డ నియోజకవర్గంలో అంతా ఏకపక్షమే...**

సామాజిక న్యాయం అనే పదానికి అసలు విలువలేని నియోజకవర్గం అవనిగడ్డ. అక్కడ అంతా ఏకపక్షమే. రాజ్యాంగం ద్వారా అప్పగించబడిన రిజర్వేషన్లు లేకపోతే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన వారికి ఎన్ని జన్మలెత్తినా ఇక్కడ పదవులు దక్కవు. ఈ నియోజకవర్గంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఓ సామాజికవర్గానిదే ఆధిపత్యం. గాంధేయవాదులుగా చెప్పుకునేవాళ్లు ఉన్నా, కమ్యునిస్టు సిద్ధాంతాలు పుణికి పుచ్చుకున్న కుటుంబాల నుండి వచ్చామంటూ ప్రగల్భాలు పలుకేవారున్నా అంధకుల తత్వవాదులే. గ్రామ పంచాయితీ వార్డు మెంబరు మొదలు మార్కెట్‌యార్డు చైర్మన్ వరకు చివరకు నీటి సంఘాల అధ్యక్షులైనా, విద్యా కమిటీ చైర్మన్లు అయినా ఆ సామాజికవర్గానికి చెందిన వారికే దక్కుతాయి.

ఇది జగమెరిగిన సత్యం. నియోజకవర్గంలోని మోపిదేవి, ఘంటసాల మండలాల్లో మరో బలమైన సామాజికవర్గం వారిదే ఆడిందే ఆట.. పాడిందే పాట. ఎస్సీలు, ఎస్టీలు మాత్రం ఎన్నికలపుడు ఓట్లు వేయడానికి మాత్రమే పరిమితం. పదవులు మాత్రం అడగకూడదు. అడిగినా ఇవ్వ కూడదనేది ఇక్కడ నియమం.

**మూడు అసెంబ్లీ స్థానాల్లో అదేతీరు...**

బందరు, పెడన, అవనిగడ్డ అసెంబ్లీ స్థానాల్లో స్వాతంత్ర్యం వచ్చింది మొదలు ఇప్పటి వరకు ఒక్క ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేత కూడా ఎటువంటి నామినేటెడ్ పదవికి నోచుకోలేదంటే వారి పరిస్థితి ఊహించుకోవచ్చు. కాంగ్రెస్, వైకాపా, టిడిపిలు కాపు, రెడ్డి, కమ్మ, బిసి సామాజిక వర్గాలకు చెందిన వారికి అన్ని రకాల పదవులు కట్టబెడుతూ పార్టీ పదవులు సైతం కట్టబెట్టకుండా అట్టడుగు వర్గాలను నిర్లక్ష్యంగా వదిలేస్తున్నాయనడానికి ఇంత కంటే నిదర్శనం ఏం కావాలి. బాబా సాహేబ్ అంబేద్కర్ 125వ జయంతోత్సవాలను పోటా పోటీగా చేసిన ఈ పార్టీల నేతలు ఆయన ఆశయాలను నెరవేర్చడంలో ఎందుకు పోటీపడలేక పోతున్నారనేది అర్థం చేసు కోవచ్చు. వారికి కావాల్సింది వీరి ఓట్లేగాని వీరి ఎదుగుదల కాదు.



కర్రా సుధాకర్, అవనిగడ్డ



గోపి నాగబాబు, పెడన



కొండ్రు శామ్యూల్, మచిలీపట్నం

ఈ విషయంపై ఇదే సామాజిక వర్గానికి చెందిన కర్రా సుధాకర్, గోపినాగబాబు, కొండ్రు శామ్యూల్ స్పందిస్తూ కష్టపడే వారికి గుర్తింపు రాకపోవడం నిజమేనని, ఈ సామాజిక వర్గాన్ని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వివిధ పార్టీల్లో పనిచేస్తున్న సాధారణ కార్యకర్తలను సైతం గుర్తిస్తే బాగుంటుందన్నారు.

**మారని ఎస్సీల నేతల ఆలోచనా ధోరణి..**

ప్రధాన రాజకీయ పక్షాల్లో ఉత్సాహంగా పనిచేస్తున్న ఎస్సీ నేతల ధోరణి మారడం లేదని ఆయా వర్గాల్లోని విద్యావంతులు అభిప్రాయపడుతున్నారు. పార్టీలో పెద్ద నేతలకు వ్యక్తిపూజ చేయడం, తోటి దళిత నేతలపై బురద జల్లడం, ఆత్మ నూన్యతా భావంతో పార్టీలో చొచ్చుకెళ్లక పోవడం లాంటి సమస్యలు వీరికి లోపాలుగా మారు తున్నాయనే అభిప్రాయాన్ని దళిత సంఘాల నేతలు సైతం వ్యక్తం చేస్తున్నారు. డా.బి.ఆర్. అంబేద్కర్ చూపిన మార్గంలో ప్రశ్నించడం, పోరాటం చేయడం,, తమ ఐక్యతను చాటడం ద్వారానే భవిష్యత్‌లో పదవులు పొందు తారని ఆ దిశగా తమ చర్యలు ఉండేలా చూసుకోవాలని ఉద్ఘటిస్తున్నారు.

## అంగనవాడీ కేంద్రాల్లో సామూహిక అక్షరాభ్యాసం

**ఎ.సుబ్బారావు, రాజధానిప్రతినిధి, కొయ్యలగూడెం :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'మన అంగన్‌వాడీ పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా కొయ్యలగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో రెండున్నర నుండి మూడు సంవత్సరాలలోపు పిల్లలను చేర్చి వారికి సామూహిక అక్షరాభ్యాసం చేసే కార్యక్రమం వేడుకలా ఊరూరా నిర్వహించారు. బుధవారం అంకాలగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఈ వేడుకలో ఎంపిపి అయినపర్తి చందన శ్రీదేవి, జడ్‌పి వైస్‌చైర్మన్ చింతల వెంకటరమణ, ఎపి మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి అమరావతి, స్థానిక ఎంపిటిసి కూనపాం రాజారత్నం అతిథులుగా పాల్గొని పిల్లలతో పలకలు, బలపాలు చేతపట్టించి అక్షరాభ్యాసం చేయించి "అఆ'లు దిద్దించారు. గర్భిణీలకు శ్రీమంతాలు జరిపించి ఆశీర్వదించారు. అక్కడి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫారం దుస్తులను అతిథులు పంపిణీ చేశారు. బోడిగూడెం ఉపసర్పంచ్ భద్రరావు, అంగన్‌వాడి కేంద్రాల కార్యకర్తలు శివరత్నకుమారి, గంగాదేవి, సునీత, జయప్రద, మరియమ్మ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె బాజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శుక్రవారం కొయ్యలగూడెంలోని మండల పరిషత్ ప్రధాన ప్రాథమిక పాఠశాలలు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫారం దుస్తులను ఎంపిపి చందన శ్రీదేవి, జడ్‌పి వైస్‌చైర్మన్ చింతల వెంకటరమణ, సర్పంచ్ గంజిమాలదేవి, ఎంపిటిసి రాచూరి లక్ష్మి, ప్రధానోపాధ్యాయిని గంగారత్నలు అతిథులుగా పాల్గొని పంపిణీ చేశారు.



పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం చేస్తున్న ఎంపిపి చందన శ్రీదేవి, జడ్‌పి వైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, ఎపి మహిళా సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ గంగిరెడ్ల మేఘలాదేవి తదితరులు

# పేదవారికి అండగా టీడీపీ

**దేవసహయం, హనుమాన్‌జంక్షన్ రాజధాని ప్రతినిధి :** హనుమాన్ జంక్షన్ బాపులపాడు గ్రామంలో తెలుగుదేశం గ్రామ ప్రెసిడెంట్ కోల్లి వెంకట్రావు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎం.పి కొనకళ్ళ నారాయణ, గన్నవరం శాసనసభ్యులు డా:వల్లభనేని వంశీమోహన్ పాల్గొన్నారు. ముందుగా భారీ ర్యాలీగా తెలుగుదేశ కార్యకర్తలు వంశీ ఎం.పికి ఘనస్వాగతం పలికారు. శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. దేవాలయ ఈ.ఓ నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. కొనకళ్ళ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సేవా కార్యక్రమలలో ముందుంటుందని బడుగు, పేద,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి అమరావతి స్థాపించటానికి 20గంటలు కష్టపడుతున్నారని కొంతమంది దుష్టశక్తులు అడ్డుగా నిలుస్తున్నారని ఎవరు అడ్డుగా నిలిచిన అమరావతి స్థాపించి తీరుతామని ఆయన అన్నారు.

పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినందుకు కోల్లి వెంకట్రావును అభినందించారు. వంశీ మాట్లాడుతూ గన్నవరం నియోజక వర్గంలో బాపులపాడు ఎంతో అభివృద్ధి గ్రామంగా ఉందని ఇంకా అభివృద్ధి చెందాలని మరో ముందడుగు వేసి కోల్లి వెంకట్రావు ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం ప్రజలకు కార్యకర్తలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.



హనుమాన్‌జంక్షన్ పార్టీ ఆఫీస్ ప్రారంభంలో ఎంపీ కొనకళ్ళ

ఈకార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చలసాని ఆంజనేయులు స్రవంతి చారిటరిబుల్‌ట్రస్టు చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, తెలుగుదేశం మండల ప్రెసిడెంట్ చెన్నుబోయి శివయ్య, సర్పంచ్ కాకాని అరుణ ఉపసర్పంచ్ కాకాని బాబు, ఎం.పి.పి తుమ్మల కోమలి, తుమ్మల ఉదయ్,వేగిరెడ్డి పాపారావు, దయాల రాజేశ్వరరావు, కొల్లి చిట్టి,బాబి. తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరపురంలో బడి పిలుస్తోంది రా



**దేవసహాయం, హనుమాన్‌జంక్షన్ రాజధానిప్రతినిధి :** బడి పిలుస్తోంది రా కార్యక్రమాంలో భాగంగా బాపులపాడు మండలము మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉమామహేశ్వరపురం గ్రామంలోని దాతలు విద్యార్థులకు భోజనపు ప్లేట్స్, నోట్‌బుక్స్, పలకలు,మినరల్ వాటర్16,17విద్యా సంIIరానికి సరిపడా ఇచ్చి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఎక్స్ సర్పంచ్ గరికపాటి రామకృష్ణ టై,బెల్ట్స్, టీషర్ట్స్ ఇస్తానని ముందుకు వచ్చారు. దాతలు గరికపాటి శ్రీనివాసరావు, గండి కన్యాకుమారి,ఆర్నేపల్లి కిషోర్,ఆర్నేపల్లి వెంకటేశ్వరరావు, మరడాని రాజరాజేశ్వరి, చింతల గౌరినాయుడు,గడ్డి అచ్చయ్య చారిటబుల్‌ట్రస్ట్ ఆర్.ఎస్ వాటర్ ఎక్స్ ఎస్.ఎమ్.సి ఛైర్మన్,కోడూరుపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆర్నేపల్లి శ్రీనివాసరావు,సహకారంతో జరిగింది. ఈకార్యక్రమములో సర్పంచ్ వేము అగస్తీయమ్మ,స్పెషల్ ఆఫీసర్ సురేష్,పంచాయితీ సెక్రటరి ఆంజనేయులు, కొలుసు గురున్నాధం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి!

### భీమవరం డివైఈవో మద్దూరి సూర్యనారాయణమూర్తి

**తాళం హనుమంతరావు, రా.వా ప్రతినిధి,ఉండి :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు పభుత్వం దుస్తులు, పాఠ్య సుస్తకాలు, నోట్ బుక్స్‌ను ఉచితంగా అందిస్తూ ప్రోత్సహిస్తుందని, విద్యార్థులు చదువుల్లో బాగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి సేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని భీమవరం డివైఈవో ముద్దూరి సూర్యనారాయణమూర్తి అన్నారు. ఉండి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు దుస్తులు, టెక్ట్స్, నోట్ బుక్స్‌ను అందజేసారు. ఈసందర్భంగా హైస్కూలు ప్రధానోపాధ్యాయులు ముదునూరి శివరామరాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఉండి మండలంలోని అన్ని హైస్కూళ్ళలో నూరు శాతం టెన్త్ ఫలితాలను సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో ఉండి అవార్డులను అందుకుందని ప్రశంసించారు. ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు విద్యారంగానికి ప్రాధాన్యత నిస్తూ దాతల సాయంతో మౌలిక సౌకర్యాలను సమకూర్చడం అభినందనీయమన్నారు. ప్రైవేటు కార్పోరేట్ కాలేజీలకు ధీటుగా ఫలితాలను సాధించడంతో సార్ధకత చేకూరిందన్నారు. అందరూ ఇష్టంగా కష్టపడి చదివి మంచి గ్రేడులను సాధించాలని అన్నారు. ఈకార్యక్రమం అనంతరం హైస్కూలు ఆవరణలో డివైఈవో మద్దూరి సూర్యనారాయణమూర్తి, జడ్‌పిటిసి కరిమెరక వెంకట సత్య తులసి, వైస్ ఎంపిపి మంతెన క–ష్ణకుమారి, సర్పంచ్ ముదునూరి విజయ కృష్ణరాజు, ఉపాధ్యాయులు, ఎంపిటిసీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఉండి హైస్కూలులో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ను పంపిణీ చేస్తున్న వైస్‌ఎంపీపీ మంతెన కృష్ణకుమారి తదితరులు



ఉండి హైస్కూలు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న డివైఈవో మద్దూరి సూర్యనారాయణమూర్తి

## ప్రభుత్వ పాఠశాలల్లోనే 'మేధస్సు'



**దేవసహయం,రాజధాని ప్రతినిధి, హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు గ్రామంలో దయాల షడ్రక్ ఉన్నత పాఠశాల యందు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వీరమాచనేని సత్యప్రసాద్ మాట్లాడుతూ బడి పిలుస్తోంది కార్యక్రమములో బాపులపాడు మండలంలో ప్రతి గ్రామంలోకూడా ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా పుస్తకాలు దుస్తులు అందిస్తున్నామని ఆయన అన్నారు. అందరూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని పిల్లలందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నాని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ఎం.పి.పి తుమ్మల కోమలి ఎం.డి.ఓ సాంబశివరెడ్డి, టిచర్స్,పార్టీకార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీసత్య నారాయణుని సేవకు రారమ్మా..

- ఈనెల 30 వరకూ కృష్ణాజిల్లాలో..
- జులై 1 నుంచి గుంటూరు జిల్లాలో..
- అన్నవరం సత్యదేవుని రథయాత్ర

**రాజధాని ప్రతినిధి – నూజివీడు :** హిందూధర్మ ప్రచారం. పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి దేవస్థానానికి చెందిన స్వామి దేవస్థానానికి చెందిన స్వామివారి సత్యరథం నూజివీడుకు చేరుకుంది. పట్టణంలోని కోట మహిషాసురర్దినీ ఆలయం వద్ద ఈ రథాన్ని నిలిపి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. దీంతో పలువురు భక్తులు వచ్చి స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. 13న మైలవరం, 14న తిరువూరు, 15న కంచికచర్ల, 16న నందిగామ, 19న వేదాద్రి, 20న కొండపల్లి 21న నుంచి 23 వరకూ విజయవాడ,24న ఉయ్యూరు, 25న పామర్రు, 26న మొవ్వ, 27న అవనిగడ్డ, 28న మచిలీపట్నం, 29న గుడ్లవల్లేరు, 30న గుడివాడ ప్రాంతాల్లో సత్యరథం తిరుగుతుందని సిబ్బంది తెలిపారు. జులైల్లో గుంటూరు జిల్లాలో పర్యటిస్తుందన్నారు. జులై 1న మంగళగిరి, 2న గుంటూరు, 3న అమరావతి, 4న కోటప్పకొండ, 5న పిడుగురాళ్ల, 6న మాచర్ల, 7న అడిగొప్పల, 8న కారంపూడి, 9న కొమరవల్లుపాడు, 10న బాపట్ల, 15న చెరుకుపల్లి, 16న భట్టిప్రోలు, 17న రేపల్లె, 18న నిజాంపట్నం, 19న పిట్లవానిపాలెం,20న చందోలు, 21న పొన్నూరు, 22,23 తేదీల్లో గుంటూరు, 24న తుళ్లూరు, 25న మందడం, 26న తాడికొండ, 27న క్రోసూరు, 28న అచ్చంపేట, 29న సత్తెనపల్లిలో రథయాత్ర జరుగుతోందన్నారు. అనంతరం రథం అన్నవరం చేరుకుంటుందని, యాత్ర హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు, అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని చెప్పారు.

## రాజధానిలో 108 వాహనం ఏర్పాటు చేయరా..!

**బాబురావు, రాజధానిప్రతినిధి – తుళ్లూరు :** రాజధాని ప్రాంతంలోని మండల కేంద్రమైన తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రభుత్వం 108 వాహనం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని వైఎస్ఆర్‌సీపి మండల అధ్యక్షులు బత్తుల కిషోర్ విమర్శించారు.శనివారం తుళ్లూరులో విలేఖరులతో మాట్లాడుతూ రాజధాని ప్రాంత ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందిస్తామని ప్రభుత్వం భూములు సమీకరించిందని అన్నారు.

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసరావు గత ఏడాది ఆగస్టులో శిదిలావస్థలో ఉన్న తుళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను పరిశీలించి 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు 108 వాహనాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ మంత్రి హామీ నేటికి కార్యరూపం దాల్చలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసరంగా వైద్య సహాయం కోసం మండల పరిధిలోని ప్రజలు ప్రధానంగా పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాడికొండలో ఉన్న 108 వాహనం సకాలంలో రాకపోవడం వల్ల వైద్యం అందని దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే తుళ్లూరులో 108 వాహనాన్ని అందు బాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.



**మనవి..**

గత వారం ది.19.06.2016న ప్రచురితమైన ప్రచురణలో **'ప్రచార ప్రతుల్లో తెలుగు భాషను వాడరా.'** అనే వార్తకు సాంకేతిక లోపం వలన ఒక మహిళా నేత ఫొటోను వాడటం జరిగింది. ఇది కావాలని చేసిన తప్పుకాదు. పాఠకులు క్షమించగలరు.

## కార్యకర్తలు జనంలో మమేకం కావాలి!

### ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు



**తాళం హనుమంతరావు, రా.వా ప్రతినిధి,ఉండి :** ప్రజల సమస్యలను, ఇబ్బందులను ఎప్పటికపుడు గ్రహించి వాటిని తన దృష్టికి, పార్టీ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేయాలని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు కార్యకర్తలకు సూచించారు. ఉండి టిడిపి గ్రామ పార్టీ కమిటీ సమావేశం పార్టీ అధ్యక్షులు కునుకు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ రేషన్, ఫించన్ల పంపిణీలో అవినీతి లేకుండా. పారదర్శకంగా ఉండేందుకు నూతన టెక్నాలజీని ప్రభుత్వం వినియోగిస్తుందని, కొన్ని సమస్యలున్న మాట వాస్తవమే అంటూ త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈసీజన్‌లో త్రాగునీరు, రహదారులు, పంట, మురుగు కాలువ పనులు, విద్యార్థుల సమస్యలు, గ్రామ పరిశుభ్రతా కేంద్రాలు, వ్యక్తిగత మరుగుదొడ్లుల నిర్మాణాలు, యువత, విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ వంటి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షించాలన్నారు. నియోజకవర్గంలో రూ72లక్షలతో సిసిరోడ్ల నిర్మాణపనులు జరుగుతున్నాయని, మరో రూ40లక్షల నిధులు విడుదల అవుతాయన్నారు. ఇంకుడు గుంతల తవ్వకాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. 13, 14 ఆర్థిక సంఘాల నిధుల విడుదలతో పంచాయితీలు స్వయంపోషకాలయ్యాయన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఏఎంసి ఛైర్మన్ కొత్తపల్లి గోపాలకృష్ణరాజు, ఎంపిపి దలియ లక్ష్మి, వైస్ ఎంపిపి మంతెన కృష్ణకుమారి,జడ్పిటిసి కరిమెరక తులసి, సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు, సీనియర్ నాయకులు కాగిత మహంకాళి, నాగరాజు, కాగిత బుజ్జి, బొర్రా చిన్నా, మంతెన పద్మరాజు, మేస్త్రి రాము, డా, విక్టర్, లంక ప్రకాశ్, కూనపరాజు కృష్ణరాజు తదతరులు మాట్లాడారు.


## అభివృద్ధి పథంలో దూసుకెళుతున్న 'కలిసిపూడి'



కలిసిపూడిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఉండి ఎమ్మెల్యే శివ, సర్పంచ్ రామసీత తదితరులు



కలిసిపూడి సర్పంచ్ మంతెన రామసీత



కలిసిపూడి సర్పంచ్ రామసీత భర్త చంటిరాజు మొక్కలు నాటుతున్న దృశ్యం


**తాళం హనుమంతరావు, రా.వా ప్రతినిధి,ఉండి :** మండలంలోనే అతి చిన్న పంచాయితీ అయిన కలిసిపూడి గ్రామంలో రెండేళ్ళ కాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు సహకారంతో ఎన్నో గ్రాంట్లను వెచ్చించి గ్రామసర్పంచ్ మంతెన రామసీత, జన్మభూమి కమిటీ సభ్యులు మంతెన సత్యనారాయణరాజు (చంటిరాజు), కేశబోయిన వెంకట సత్యనారాయణ, గ్రామ కార్యదర్శి గోపాలకృష్ణ మంచి సంకల్పంతో పంచాయితీ పరిధిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. గ్రామ పంచాయితీ ఆదాయం అంతంత మాత్రంగా ఉన్నా పలు గ్రాంట్లతో ప్రజోపయోగపనులను చేబట్టారు.

గ్రామంలో ఎన్టీఆర్ సుజల ధార పథకానికి భవన నిర్మాణానికి రూ1.50లక్షల పంచాయితీ నిధులను ఖర్చు చేసారు. మాజీ మునసబు, దాత, దివంగత మంతెన సీతారామరాజు కుమారులు మరో రూ1.50 లక్షలతో అందంగా తీర్చిదిద్దారు. ఉపాధి హామీ పథకంలో శివాలయం నుంచి స్కూలు వరకు రూ3.50లక్షలతో సిమెంటు రోడ్డును నిర్మించారు. పంచాయతీని ఆనుకుని ఉండి పంట కాలువ ఎదురుగాపార్క్ నిర్మాణానికి రూ1.65లక్షలను ఖర్చు చేసి అహ్లాదకర వాతావరణంలో సుందరంగా తీర్చి దిద్దారు.

గ్రామంలోని దాతల సహకారంతో రూ5లక్షలు వెచ్చించి అభివృద్ధి పథకం చెరువు విస్తరణ పనులు పూర్తి చేసారు. దీని వల్ల గతంలో పంచాయితీకి ఏడాదికి రూ3.50లక్షల ఆదాయం వచ్చేది. చెరువు విస్తరణ పనులు చేసినందున అది ఇప్పుడు సుమారు రూ15లక్షల వరకు రావచ్చని అంచనా వేస్తున్నారు. ఉండి ఎమ్మెల్యే శివరామరాజు గ్రామంలో రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో సీసీ రోడ్లకు రూ20లక్షల గ్రాంటు యిస్తానని ప్రకటించారు. ఈగ్రాంటుతో ఉండి కాలువ వంతెన నుంచి శివాలయం మెయిన్ రోడ్డును, హరిజన వాడల్లో సీసీ రోడ్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు చేసారు. ప్రదిపాదనలు పంపారు. ఉండి ఎమ్మెల్యే శివ ప్రోత్సాహంతో పార్క్‌లో ఉండి నియోజకవర్గ అవసరాలకు తగ్గట్టుగా పూల నర్సరీనిలో ప్రత్యేక శ్రద్ధతో మొక్కలను పెంచి ప్రతి ఇంటింటికి పంపిణీ చేసారు. 216 జాతీయ రహదారిఇని ఆనుకుని ఉన్న ఈపార్క్ చూపరుల కళ్లకు కట్టినట్లు ఆకర్షించింది. జాతీయ రహదారికి కాలువ వైపున ప్రయాణీకులకు ఆహ్లాద పరిచేలా పూల మొక్కలను నాటి, వాటి సంరక్షణకు ట్రీగార్డులను ఏర్పాటు చేసారు. పంచాయితీ శ్రద్ధ వల్ల నాటిన ప్రతి మొక్కా చక్కగా పెరిగి రకరకాల పూల గుత్తులతో కళకళలాడు తున్నాయి. దీంతో పంచాయితీపై ప్రశంసల జల్లు కురుస్తుంది. పంచాయితీ భవన అభివృద్ధికి రూ. 1లక్షను ఖర్చు చేసి మెరుగులు దిద్ధి అందంగా తీర్చిదిద్దారు. పీడబ్లుడీ చెరువుకు రూ2లక్షల నిధులతో రక్షిత గోడను పూర్తి చేసారు. వేసవిలో త్రాగునీటిని సమృద్ధిగా అందించే లక్ష్యంతో రూ1లక్ష పంచాయితీ నిధులతో కరెంటు మోటారును బిగించారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంతో సర్వ శిక్షా అభియాన్(ఎస్ఎస్ఎ) నిధులతో కిచెన్ షెడ్డును నిర్మించారు. ఈ అభివృద్ధికి పాలక వర్గం, జన్మభూమి కమిటీ, దాతలు, గ్రామస్తులు సమన్వయంతో సమిష్టిగా ముందుకు సాగుతూ అందరి అభినందనలను అందుకుంటున్నారు. ఈచిన్న పంచాయితీకి 15 ఏళ్ళుగా మంతెన వెంకట్రాజు సర్పంచ్‌గా పనిచేసి అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఆయన కుమారుడు చంటిరాజు సర్పంచ్‌గా పోటీ చేసి కేవలం 3ఓట్లతో పరాజయం పొందారు. కౌంటింగులో అవకతవలకు జరిగాయని న్యాయం కోసం కోర్టును ఆశ్రయించారు. తదనంతరం చంటిరాజు సతీమణి, దివంగత వెంకట్రాజు కోడలు రామసీత సర్పంచ్‌గా గ్రామస్తులు, గ్రామ పెద్దల సహకారంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్‌ను, ఆమె భర్త చంటిరాజును అభినందిస్తున్నారు.

## ఉత్సాహంతో ఖరీఫ్‌కు రైతులు సిద్ధం కావాలి

### ఎమ్మెల్యే శివ పిలుపు



సమావేశంలో ఎమ్మెల్యే శివ

**తాళం హనుమంతరావు, రా.వా ప్రతినిధి,ఉండి :** ఖరీఫ్ సీజన్‌లో ఆరంభం కాకముందే పంట, మురుగబోదెల తవ్వకాలు, తూడు తొలగింపు పనులను నెలాఖరు నాటికి పూర్తి చేసి ఎర్లీ ఖరీఫ్‌కు రైతులను సమాయత్తం చేయాలని, తద్వారా మూడవ పంటగా అపరాల సాగుకు మార్గం సుగమం చేయాలని ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు పిలుపు నిచ్చారు. మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన ప్రజాప్రతినిధులు, అధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐదు ప్రధాన అంశాలపై ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని ఆదేశించారు. ముంపుకు ముందు, సాగుకు శివారున ఉన్న నియోజకవర్గంలో ఖరీఫ్ పంటను ముంపు బెడద నుంచి కాపాడేందుకు అన్ని మేజర్ డ్రయిన్ల మౌత్‌లను క్లియర్ చేసి వెడల్పు చేస్తున్నట్లు చెప్పారు. విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రాథమిక, హైస్కూళ్ళలో కిచెన్ షెడ్లు, మద్యాహ్నా భోజన పథకం, తాగునీరు, శానిటేషన్, కాంపౌండ్ వాల్స్, కరెంటు, మరుగుదోడ్లు, ఫిర్ణిచర్ తదితర మౌళిక సదుపాయాలపై ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే నివేదికను తనకు అందించాలని విజ్ఞప్తి చేసారు. డంపింగ్ యార్డులను గ్రామ పరిశుభ్రతా కేంద్రాలుగా పలకాలని విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే ఉండిలో ఈకేంద్ర నిర్మాణం పూర్తి అయిందని, మిగిలిన 18గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో పనులు చేబట్టి పనిదినాలను పెంచాలని కోరారు. వీటి నిర్మాణాలకు ఏజెన్సీని, డిజైన్‌ను ఖరారు చేసానన్నారు. ప్రతి ఊరికి ఒక వాహనాన్ని అందిస్తున్నట్లు, ఉండి, ఆకివీడు వంటి మేజర్ గ్రామాలకు రెండు, మూడు అందిస్తామన్నారు. డస్ట బిన్స్‌ను అందజేస్తామన్నారు.

నియోజకవర్గంలో వేగంగా పెరుగుతున్న ఆక్వాతో బాటు వ్యవసాయ అవసరాలను తీర్చేందుకు అన్ని పంతరోడ్లను మొదట గ్రావెల్ రోడ్లుగా మారుస్తామన్నారు. భవిషత్తులో వీటిని సిసిరోడ్లుగా అభివృద్ధి చేస్తామన్నారు. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గడమే కాకుండా యాంత్రీకరణకు మార్గం ఏర్పటౌతుందన్నారు. ఈపనులకు మార్కెట్‌యార్డు, ఫిషరీష్, 14వ ఆర్థిక సంఘం నిధులు, మండల పరిషత్తు నిధులను వినియోగిస్తామన్నారు.

గ్రామాల్లో సిసిరోడ్ల బెర్మలను పూడ్చేందుకు 25వేల ట్రిప్పుల గ్రావెల్ అవసరమని దీనికి ప్రణాళిక సిద్ధం చేసామన్నారు. బహిరంగ మల విసర్జన రహిత సెగ్మెంటుగా మార్చేందుకు వీలుగా ప్రతి ఇంటా మరుగుదొడ్డి నిర్మించేందుకు యూనిట్ ఇసుకను ఉచితంగా అందించమే కాకుండా మిగిలిన తక్కువ ధరకు మెటీరియల్స్‌ను అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. పుంతరోడ్ల పక్కన నేరేడు, చింత, పెద్ద ఉసురు రకం మొక్కలను నాటి రోడ్లను పటిష్టపరుస్తామన్నారు. అనంతరం ఎంపిపి దలియ లక్ష్మి,జడ్పిటిసి తులసి, వైస్ ఎంపిపి మంతెన కృష్ణకుమారి సాంబ్రాజు, సాయిరాజు, చాంబర్ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, నీటి సంఘం అధ్యక్షులు కోమటి నరేంద్రబాబు, ఉండి రూరల్ బ్యాంకు అధ్యక్షులు చింతలపాటి శ్రీహరిరాజు, ఉండి సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు, బిజెపి నాయకులు కొమ్మన నాగబాబు, పేరిచర్ల సుభాస్‌లు మాట్లాడుతూ పుంతరోడ్లు ఆక్రమణలకు గురైనందున రోడ్ల నిర్మాణాలకు ముందుగా వాటిన సర్వే చేయించాలని, ఎమ్మెల్యే శివ కార్యక్రమాలు నూటికి నూరు శాతం విజయవంతం చేయడానికి ప్రజల సహకారంతో ప్రజాప్రతి నిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. గ్రామాలు, కాలువ అభివృద్ధి పనులను వివరించారు. ఈసమావేశంలో సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలి



ఉండి ఆసుపత్రి కమిటీతో ప్రమాణం చేయిస్తున్న ఉండి ఎమ్మెల్యే శివరామరాజు

**తాళం హనుమంతరావు, రా.వా ప్రతినిధి,ఉండి :** నూతనంగా నియమించిన ఆసుపత్రుల కమిటీల్లో ఉత్సాహవంతులైన యువకులకు స్థానం కల్పించినట్లు ఉండి ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. ఉండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అబివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార కార్యాక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. కమిటీ ఛైర్మన్‌గా కట్టా రామచంద్రుడు (రాంబాబు), కమిటీ సభ్యులుగా కలిదిండి పెద అప్పలరాజు, వేగేశ్న అనంతలక్ష్మి, ఎంపిడివో ఏబిపివి లక్ష్మి, మునకాల రవిరాజు, మెంబరు కన్వీనర్‌గా డా. వి రాంబాబు, డా, తమ్మా రవికిరణ్‌రెడ్డిలతో ఎమ్మెల్య శివ ప్రమాణ కార్యక్రమం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాసుత్రులపై ప్రజల విశ్వాసం కలిగే విధంగా కమిటీలు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. ఆసుపత్రులలో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. కమిటీలు ఎవరిపైనా పెత్తనం చేయడానికి కాదని, సమన్వయంతో వైద్య సేవలందించేందుకే అన్నారు. ఛైర్మన్ రాంబాబు మాట్లాడుతూ తనకు రోగులకు సేవ చేసే అదృష్టం కలుగచేసిన ఎమ్మెల్యే శివకు ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి ఎమ్మెల్యేకు, పార్టీకి పేరు తెస్తానన్నారు. ఈకార్యరకమంలో ఏఎంసి ఛైర్మన్ కొత్తపల్లి గోపాల కృష్ణరాజు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షులు జుత్తిగ శ్రీనివాస్, ఎంపిపి దలియ లక్ష్మి, వైస్ ఎంపిపి మంతెన కృష్ణకుమారి, జడ్పిటిసి కరిమెరక తులసి, సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు, శ్రీనివాస్, కన్నెగంటి రూత్‌కళ, బుజ్జి, కాగిత బుజ్జి, కాగిత మహంకాళి, వరదరాజు గౌడ్, ఉంగరాల నాగేశ్వరరావు, కట్టా నరసింహమూర్తి తదితరులు పెద్ద సంఖ్యంలో పాల్గొన్నారు.

## షాదీఖానా భవనానికి నిధులివ్వాలి

### ముస్లిం నేతల వినతి



కొయ్యలగూడెంలో అసంపూర్తిగా నిలిచిన షాదీఖానా భవనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**ఎ.సుబ్బారావు, రాజధాని ప్రతినిధి,కొయ్యలగూడెం :** కొయ్యలగూడెం మండలం దిప్పకాయలపాడులో ముస్లింలు మసీదు ఆవరణలో తమ స్వంత నిధులతో కొంతవరకు నిర్మించుకున్న షాదీఖానా భవన నిర్మాణం పూర్తిస్థాయిలో జరగడానికి నిధులు మంజూరు చేయించాలని జడ్పి వైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, ఎంపిపి అయినపర్తి చందనశ్రీదేవిల దృష్టికి స్థానిక ముస్లిం నాయకులు సిద్ధిక్ విజ్ఞప్తి చేశారు. 14వ తేదీ మంగళవారం దిప్పకాయలపాడులో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సమావేశం ముగిసిన అనంతరం ముస్లిం పెద్దల కోరిక మేరకు పై నేతలు మసీదును సందర్శించారు. తర్వాత మసీదు ఆవరణలో సొంత నిధులతో కొంతవరకు నిర్మించుకున్న షాదీఖానా భవనాన్ని పరిశీలించారు. ఆ భవనం పూర్తిస్థాయిలో నిర్మాణం జరగటానికి అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించాలని ముస్లిం పెద్దలు వారిని కోరారు. ఈ షాదీఖానా భవనం పూర్తి చేయడానికి నిధులు గురించి ఎంఎల్ఎ మొడియం శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్ళి మంజూరుకు కృషి చేస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు.

## 'సామూహిక అక్షరాభ్యాస' కార్యక్రమం బహిష్కరణ



సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి హాజరైన గర్భిణీలు, బాలింతలు

**ఎ.సుబ్బారావు, రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడి 9 కేంద్రాలు సంయుక్తంగా నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమం మినహా మిగిలిన కేంద్రాలలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కొయ్యలగూడెంలో ఉన్న మొత్తం 9 అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు మంగళవారం 6వ నెంబరు కేంద్రం వద్ద సంయుక్తంగా నిర్వహించుకున్న సామూహిక అక్షారభ్యాసం కార్యక్రమాన్ని మాత్రం పట్టణానికి చెందిన ఎంపిపి అయినపర్తి చందనశ్రీదేవి మిగిలిన మరో ముగ్గురు ఎంపిటిసి సభ్యులు, జడ్పి వైస్ ఛైర్మన్ చింతల వెంకటరమణ, పరింపూడి సర్పంచ్ గంజిమాలదేవి బహిష్కరించారు. సర్పంచ్ తాను హాజరుకాకపోవడానికి ఏదో ప్రత్యేక కారణం చెప్పారు. అయితే ఎంపిపి, జడ్పి వైస్‌ఛైర్మన్‌లు ఇద్దరూ మాత్రం తమను ఆ కార్యక్రమంలో పాల్గొనవద్దని ఎంపిటిసిలు కూడా వెళ్ళటంలేదని ఆ ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఒకరు ఒత్తిడి చేశారని, అందువల్లనే తాము వెళ్ళలేదని చెప్పడం విశేషం. ఆ నాయకుడికి 6వ నెంబరు అంగన్‌వాడి కార్యకర్తకు మధ్య ఉన్న విభేదాల కారణంగానే ప్రజాప్రతినిధులు ఎవరినీ వెళ్ళనివ్వకుండా బహిష్కరింపచేసాడని అంటున్నారు. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావలసిన ఈ కార్యక్రమం ప్రజాప్రతినిధుల కోసం 12.30 గంటల వరకు ఆగింది. 60 మంది గర్భిణీలు, బాలింతలు, 20 మంది పిల్లలు ఎదురిచూసి వేసారిపోయారు.

## పొగాకు రైతు నాయకుడు సూర్యప్రకాశరావుకు పరామర్శ



పరామర్శిస్తున్న ఎంఎల్ఎ మొడియం శ్రీనివాసరావు



పరామర్శిస్తున్న పశ్చిమ జడ్పి ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు

**ఎ.సుబ్బారావు,రాజధాని ప్రతినిధి, కొయ్యలగూడెం :** అనారోగ్యంతో ఉన్న ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు కాకర్ల సూర్యప్రకాశరావును గురువారం పోలవరం ఎంఎల్ఎ మొడియం శ్రీనివాసరావు దిప్పకాయలపాడులోని ఆయన స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. ఆయనతో మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితిని, వైద్యచికిత్స వివరాలను ఎంఎల్ఎ అడిగి తెలుసుకున్నారు. సూర్యప్రకాశరావు త్వరగా కోలుకోవాలని ఎంఎల్ఎ ఆకాంక్షించారు. జడ్పి వైస్‌ఛైర్మన్ చింతకాయల వెంకటరమణ, ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, ఎంపిపి అయినపర్తి చందనశ్రీదేవి, జంగారెడ్డిగూడెం పొగాకు రైతు సంఘం ఉపాధ్యక్షుడు పరిమి రాంబాబు కూడా ఎంఎల్ఎతోపాటు వెళ్ళి సూర్యప్రకాశరావును పరామర్శించారు. శుక్రవారం ఉదయం పశ్చిమగోదావరి జిల్లా జడ్పి ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజు దిప్పకాయలపాడు సూర్యప్రకాశరావు ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించారు. బాపిరాజు సూర్యప్రకాశరావు ఇంటివద్ద దాదాపు రెండు గంటలు ఉన్నారు. సూర్యప్రకాశరావుకు ఆరోగ్య పరిస్థితిని, వైద్యచికిత్స వివరాలను బాపిరాజు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం, గవరవరం, యర్రంపేట, దిప్పకాయలపాడులకు చెందిన పలువురు అధికార పార్టీ నాయకులు, పెద్దలు వెళ్ళి బాపిరాజును కలిశారు.

## వారంలో మూడు రోజులు మొక్కలు నాటే కార్యక్రమం

### ఎంఎల్ఎ మొడియం శ్రీనివాసరావు



కొయ్యలగూడెం ప్రభుత్వ హైస్కూలు ఆవరణలో ఎంఎల్ఎ మొక్కలు నాటుతున్న దృశ్యం

**ఎ.సుబ్బారావు, రాజధాని ప్రతినిది, కొయ్యలగూడెం :** ప్రతి వారంలో మూడు రోజులు పోలవరం నియోజకవర్గంలో వనభారతి, జనహారతి పథకంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటానని ఎంఎల్ఎ మొడియం శ్రీనివాసరావు తెలిపారు. కొయ్యలగూడెం ప్రభుత్వ హైస్కూలు ఆవరణలో బుధవారం ఆయన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని 15 మొక్కలు నాటారు. మొక్కలకు నీరు పోసి పెంచటానికి హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు. కొయ్యలగూడెం పోలవరం వ్యవసాయమార్కెట్ యార్డు ఆవరణలో చిట్టడవిలో పెరిగిన ముళ్ల చెట్లు, తుప్పలు, పిచ్చిమొక్కలు, దుప్పలను తొలగించే పనులను ప్రారంభించారు.కత్తి చేతపట్టి ముళ్ల చెట్లను ఎంఎల్ఎ నరికి గడ్డపారతో వాటి మొదళ్ళను తవ్వి తొలగించారు. ఉపాధి హామీ పథకంలో మార్కెట్‌యార్డు 8 ఎకరాల ఆవరణలోని తుప్పలు, ముళ్ళ చెట్లు తొలగింపునకు 53 వేల రూపాయలు మంజూరైనట్లు ఆయన తెలిపారు. తర్వాత మార్కెట్‌యార్డులో కూడా ఆయన మొక్కలు నాటారు. ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పి వైస్‌ఛైర్మన్ చింతల వెంకటరమణ, ఎపి మహిళా సహకార ఆర్థిక సంస్థ డైరెక్టర్ గంగిరెడ్ల మేఘలాదేవి, ఎంపిపి అయినపర్తి చందనశ్రీదేవి, ఎంపిపిఓ ఎం రాజు, ఎఎంసి కార్యదర్శి వీరాస్వామి, ఎంపిటిసిలు, పరింపూడి సర్పంచ్ గంజిమాలదేవి పాల్గొన్నారు.

## వర్జీనియా పొగాకు మద్ధతు ధర కోసం సీఎంను కలుస్తా

### ఎంఎల్ఎ శ్రీనివాసరావు



కొయ్యలగూడెం పొగాకు వేలం కేంద్రంలో పొగాకు అమ్మకాల తీరును, కొనుగోలు ధరలు, వేలం విధానాన్ని పరిశీలిస్తున్న పోలవరం ఎంఎల్ఎ శ్రీనివాసరావు

**ఎ.సుబ్బారావు, రాజధానిప్రతినిధి,కొయ్యలగూడెం :** ఉత్తర ప్రాంత తేలిక స్వభావం భూములలో పండించే ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు ధరలు పతనమవుతున్న పరిస్థితులను, పొగాకు పంట సాగులో రైతుల కష్టనష్టాలను, పొగాకు కొనుగోలు ధరలను పెంచవలసిన అవసరాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తాను తీసుకువెళ్ళి రైతులకు సాధ్యమైనంతవరకు మేలు జరిగేందుకు కృషి చేస్తానని పోలవరం ఎంఎల్ఎ మొడియం శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. కొయ్యలగూడెం పొగాకు (బోర్డు) వేలం కేంద్రానికి ఆయన గురువారం వెళ్ళి పొగాకు వేలం విధానాన్ని, కొనుగోలు తీరును, వేలంలో కొనుగోళ్లలో పొగాకు ధరలు పడిపోతున్న పరిస్థితిని దాదాపు గంటసేపు నిశితంగా పరిశీలించారు. పొగాకు బోర్డు రాజమండ్రి రీజనల్ మేనేజర్ ఎం శ్రీరామమూర్తి, వేలం కేంద్రం సూపరింటెండెంట్ ఎల్ జయ సింహారెడ్డిలతో చర్చించారు. అనంతరం వేలం కేంద్రంలో రైతులతో ఎంఎల్ఎ మాట్లాడారు. ఈ ఏడాది జిల్లాలోని 5 వేల కేంద్రాల పరిధిలో 42 మిలియన్ కేజీలు పొగాకు ఉత్పత్తి అయిందని. పొగాకు అమ్మకాలు (వేలం ప్రక్రియ) ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా 25 శాతానికి మించి పొగాకు అమ్మకాలు జరగలేదని రైతు నాయకులు కాకర్ల వివేకానంద, ఎఎంసి ఛైర్మన్ పారేపల్లి రామారావు, జంగారెడ్డిగూడెం పొగాకు రైతు సంఘం ఉపాధ్యక్షుడు పరిమి రాంబాబు, ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు, అడపా సత్తిబాబు తదితరులు ఎంఎల్ఎ శ్రీనివాసరావుకు వివరించారు. పొగాకు ఉత్పత్తులు ఎగుమతుల ద్వారా ప్రభుత్వానికి ఎగుమతి సుంకం, పన్నుల రూపంలో దాదాపు 41 వేల కోట్ల రూపాయలు ఆదాయం లభిస్తోందని, అయినా పొగాకు పంటకు గిట్టుబాటు ధరలు రాబట్టడంలో పొగాకు బోర్డు, కేంద్ర ప్రభుత్వం రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ పొగాకు ఉత్పత్తులలో అత్యంత నాణ్యతగల పొగాకు రకాలలో బ్రెజిల్, జింబాబ్వే దేశాల పొగాకుతో సమానంగా నీటి తడులు ద్వారా జిల్లాలో పండించే ఎన్ఎల్ఎస్ వర్జీనియా పొగాకు సరితూగుతుందని రైతులు వివరించారు. గత ఏడాది కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడి ధరలు తగ్గించినప్పుడు ఎంఎల్ఎ, ఎంపిలు చొరవ తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ల దృష్టికి పొగాకు రైతుల సమస్యలను తాను తీసుకువెళ్లడంతో వారిరువురు పొగాకు బోర్డు అధికారులు, పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, రైతులు, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారని, ఆ తర్వాత పొగాకు ధరలు పెరిగి రైతులకు న్యాయం జరిగిందని రైతు నాయకులు ఎంఎల్ఎకు వివరించారు. బారన్‌కు రూ. 15 లక్షలు పరిహారం ఇప్పించి లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలను సూచిస్తే పొగాకు సాగును వివరిస్తామని రైతులు స్పష్టం చేశారు. సాధ్యమైనంత త్వరలో సిఎంను కలిసి పొగాకు రైతుల సమస్యలను, ధరలు పడిపోతున్న తీరును ఆయనకు వివరిస్తానని, గత ఏడాదిలో మాదిరిగానే రైతులకు మేలు జరగడానికి కృషి చేస్తానని ఎంఎల్ఎ రైతులకు హామీ ఇచ్చారు. జడ్పి వైస్‌ఛైర్మన్ చింతల వెంకటరమణ, ఎంపిపి అయినపర్తి చందన శ్రీదేవి కూడా ఉన్నారు.

# రయ్..రయ్..


- చకచకా కృష్ణా యూనివర్సిటీ నిర్మాణ పనులు
- 2017 జూన్ కల్లా పూర్తి చేసేందుకు ప్రణాళిక
- బాధ్యతలు చేపట్టిన రెండు కంపెనీలు
- రూ. 70 కోట్లతో అంచనాలు


నిర్మాణ పనులకోసం వచ్చిన భారీయంత్రాలు



ఏర్పాటు చేసిన బోర్డు


అకడమిక్ భవనం బేస్‌మెంట్ నిర్మాణం


డంప్ చేసిన ఇసుక

**ఎం నాగరాజు, రాజధాని ప్రతినిధి - మచిలీపట్నం :** ఎట్టకేలకు కృష్ణా విశ్వ విద్యాలయానికి పట్టిన గ్రహణం వీడనుంది. ఎనిమిదేళ్ల క్రితం ఆవిర్భవించిన యూనివర్సిటి నేటికి అద్దె భవనాల్లోనే కొనసాగుతున్న విషయం తెలిసిందే. విశ్వవిద్యాలయ భవనాల కోసం బందరు మండలం రుద్రవరం పంచాయితీ పరిధిలో భూములు కేటాయించి ఏళ్లు గడుస్తున్నా నిర్మాణాలు ప్రారంభం కాకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తం కావడంతో యూనివర్సిటి అధికారులు కళ్లు తెరిచారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించాలని యూనివర్శిటి అధికారులు చేసిన ప్రయత్నాలు ఆరు నెలలుగా ఫలించక పోవడంతో ఆ ప్రయత్నానికి స్వస్తి పలికి నూతన భవనాల నిర్మాణ పనులు ప్రారంభానికి చర్యలు చేపట్టారు. నిర్మాణ పనుల బాధ్యతను సిపిడబ్ల్యుడికి అప్పగించడంతో వారు టెండర్ల ప్రక్రియ చేపట్టి రెండు వేర్వేరు సంస్థలకు నిర్మాణ పనులను అప్పగించారు. యూనివర్సిటి పరిపాలనా భవన నిర్మాణ టెండరును తమిళనాడు రాష్ట్రానికి చెందిన కంపెనీ దక్కించుకోగా, అకడమిక్ భవన నిర్మాణాల టెండర్‌ను తెలంగాణా రాష్ట్రానికి చెందిన మరో కంపెనీకి దక్కాయి. 18 నెలల్లో నిర్మాణాలను పూర్తి చేసి అప్పగించాల్సి ఉండటంతో ఆఘ మేఘాల మీద పనులు ప్రారంభించారు. సదరు సంస్థలు.

ఇప్పటికే నిర్మాణ ప్రదేశంలో రెండు సంస్థలు వేరువేరుగా రెడీమిక్స్ ప్లాంట్లును ఏర్పాటు చేసుకుని, కార్మికుల కోసం రెండు షెడ్లు నిర్మించి పనులు చేపట్టారు. నిర్మాణానికి అవసరమైన ఇసుక, కంకర, ఇనుమును ఇప్పటికే సిద్ధంగా ఉంచుకోవడం గమనార్హం. అలాగే నిర్మాణ సమయంలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్‌ను కూడా ఏర్పాటు చేసుకోవడం విశేషం.

భవనాలకు సంబంధించిన పునాధులు ఏర్పాటు ప్రక్రియ ఇప్పటికే తుది దశకు చేరుకోవడం ప్రత్యేకంగా చెప్పొచ్చు. 70 కోట్లకు పైగా అంచనాలలో ప్రారంభమైన యూనివర్సిటి అడ్మినిస్ట్రేషన్, అకాడమిక్ భవనాల నిర్మాణ పనులు 2017 జూన్ నాటికి పూర్తి చేసి యూనివర్సిటి కార్యకలాపాలు అక్కడ ప్రారంభించాలని యూనివర్సిటి అధికారులు పట్టుదలతో ఉన్నట్లు కనిపిస్తోంది.

అప్పటికీ బందరుపోర్టు నిర్మాణ పనులు సమస్య కొలిక్కి వస్తే రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా యూనివర్శిటి నూతన భవనాలను ప్రారంభోత్సవం చేయిం చాలని ఆశిస్తున్నట్లు సమాచారం. కాగా యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందాలంటే విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా వసతి గృహాల నిర్మాణం అత్యవసరమని పలువురు యూనివర్సిటి అధ్యాపకులు, సిబ్బంది వక్కాణిస్తున్నారు.

# ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు

### రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిన రుతు పవనాలు

**విశాఖపట్నం :** పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో ఉత్తర కోస్తా, ఒడిశా తీరాలను అనుకొని ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో కోస్తాలో వర్షాలు కురుస్తున్నాయి. ప్రత్యేకించి ఉత్తర కోస్తా జిల్లాలపై ఆవర్తన ప్రభావం ఎక్కువగా ఉంది. ఆవర్తన ఒకేచోట స్థిరంగా కొనసాగుతున్నందున శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం జిల్లాలో పలు చోట్ల విస్తారంగా, అక్కడక్కడా భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని విశాఖలోని తుపానుహెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. మిగిలిన చోట్ల అక్కడక్కడ కొద్దిపాటి వానలు కురిసే వీలుందని వివరించారు. ఆవర్తన ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా ముందుకు కదిలి రాయల సీమతోపాటు కోస్తాలోని దాదాపు అన్ని ప్రాంతాలకూ విస్తరించాయని భారత వాతావరణ శాఖ వెల్లడించారు.



# 22న పీఎస్ఎల్వీ సీ34 ప్రయోగం



**శ్రీహరికోట :** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో ప్రయోగవేదిక నుంచి ఈనెల 22న ఉదయం 9.25 గంటలకు పీఎస్ఎల్వీ సీ34ను ప్రయోగించేందుకు శాస్త్రవేత్తలు సర్వం సిద్ధం చేస్తున్నారు. భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ (ఇస్రో) మొట్టమొదటిసారి 1,288 కిలోల బరువు కలిగిన 20 ఉపగ్రహాలను ఒకేసారి పీఎస్ఎల్వీ సీ34 ద్వారా నింగిలోకి ప్రవేశపెట్టేందుకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, ఉపగ్రహాల అమరికలో ఏర్పడిన చిన్నపాటి సాంకేతిక లోపం, ప్రయోగవేదిక మీద పరీక్షల కోసం ప్రయోగాన్ని మొదట అనుకున్న సమయం కన్నా రెండురోజులు పొడిగించారు. రాకెట్ శిఖర భాగాన 20 ఉపగ్రహాల అనుసంధాన ప్రక్రియ పూర్తిచేసి హీట్‌షీల్డ్ క్లోజ్ చేశారు. ఉదయాన్నే రాకెట్‌ను వెహికల్ అసెంబ్లింగ్ బిల్డింగ్ (వ్యాబ్) నుంచి హుంబ్లీకల్ టవర్ (ప్రయోగదిక) కు తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

తుది విడత మిషన్ సంసిద్ధత సమావేశం నిర్వహించిన అనంతరం లాంచ్ ఆథరైజేషన్ బోర్డువారికి ప్రయోగ పనులను అప్పగిస్తారు. వీరు లాంచ్‌రిహార్సల్స్ నిర్వహించి 20న సాయంత్రం 5.55 గంటలకు ప్రయోగానికి 39.30 గంటల ముందు కౌంట్‌డౌన్ ప్రారంభిస్తారు. 22న ఉదయం 9.25 గంటలకు పీఎస్ఎల్వీ సీ34 రాకెట్ ద్వారా 20 ఉపగ్రహాలను సూర్యానువర్తన ధ్రువ కక్ష్య (సన్ సింక్రో నస్ ఆర్బిట్)లోకి ప్రవేశపెట్టేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు.

# స్విస్ ఛాలెంజ్ ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు

### ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్




**విజయవాడ :** స్విస్ ఛాలెంజ్ విధానంలో అనేక లోపాలున్నాయని, వాటిని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడం సరైందికాదని ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి.ఆర్ కృష్ణంరాజు, హైకోర్టు అడ్వకేట్స్ కమిటీ కన్వీనర్ డీఎస్ఎన్‌వలి ప్రసాద్‌బాబు తెలిపారు. దీనిని అతికొద్ది దేశాలు రహదారులు, మౌలిక సదుపాయాలకు మాత్రమే పాక్షికంగా అమలు చేస్తున్నాయని వారు తెలిపారు. ఈ విధంగా పోటీకి పెద్దగా తావుండదని, పారదర్శకత తక్కువగా ఉంటుందని, ప్రభుత్వం తనకిష్టమైన వారికి లాభం చేకూర్చే అవకాశం ఉంటుందని, న్యాయపరమైన చిక్కులు తరచుగా ఎదురవుతాయని, ప్రాజెక్టుకు మొదట ఆఫర్ ఇచ్చే సంస్థకు ఎక్కువ ఎడ్వాంటేజ్ ఉంటుందని ఆయన చెప్పారు. 2002లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని నిజాం షుగర్స్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి స్విస్ ఛాలెంజ్ విధానాన్ని పాటించారని తెలిపారు. చంద్రబాబు నాయుడు మూడు చక్కెర కర్మాగాలను, రెండు డిస్టలరీను వందలాది ఎకరాల భూములను డెల్టా పేపర్ మిల్స్‌కు కేవలం రూ.64 కోట్లకే విక్రయిస్తూ దానిలో రూ.30 కోట్లు మాత్రమే ముందు చెల్లించి మిగిలిన మొత్తాన్ని చెల్లించడానికి ఆరేళ్ళ గడువు కూడా ఇచ్చారని చెప్పారు. స్విస్ ఛాలెంజ్ విధానం చాలా వినూత్నమైనదని, దీనివల్ల ప్రైవేట్ సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు, నూతన టెక్నాలజీ తెస్తాయని ఉపాధి అవకాశాలు పెరగడమే గాక, ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని గొప్పగా చెప్పారన్నారు. అయితే ఈ విధానం వల్ల ఆశించిన ప్రయోజనాలు రాకపోగా ప్రైవేట్ యాజమాన్యం వీటిని నడపలేక చివరకు అన్ని యూనిట్లను మూసివేసి వందలాది మంది కార్మికులను రోడ్డున పడేసిందని ఆయన వివరించారు. ఇంతటి లోప భూయిష్టమైన ఛాలెంజ్ విధానాన్ని అమరావతి నగర నిర్మాణానికి అనుసరించడం ఎంతవరకూ సమంజసమని ఆయన ప్రశ్నించారు.

# కార్యాలయాల తరలింపు గడువు ఆగస్టు 31

### సీఎం సానుకూలం : అశోక్‌బాబు

**రాజధాని ప్రతినిధి,(విజయవాడ) :** రాజధాని అమరావతికి శాఖాధిపతుల కార్యాలయాల తరలింపు గడువును ఆగస్టు 31 వరకు పొడిగించే విషయంపై సీఎం సానుకూలం స్పందించినట్లు ఏపీ ఎన్జీవోల సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబు చెప్పారు. క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైన తర్వాత ఆ వివరాలను ఆయన మీడియాకు తెలిపారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, గుంటూరు నగరాలకు తరలించే వివిధ శాఖాధిపతుల కార్యాలయాలకు గడువు ఇవ్వాలని, వారిపై ఒత్తిడి తీసుకురావద్దని కోరగా సీఎం అంగీకరించినట్లు చెప్పారు. ఇప్పటికే 30 శాఖాధిపతుల కార్యాలయాలు వచ్చాయని, మిగిలిన శాఖలు కార్యాలయాలను చూసుకుని, పని చేసేందుకు అనుగుణంగా మార్చుకునేందుకు సమయం కోరామన్నారు. దీనిపై స్పందిం చిన సీఎం ఆ గడువుకు ఉద్యోగులు వచ్చేలా కృషి చేయాలని సూచించారని పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి తరలింపు ప్రక్రియ ప్రారంభమై దసరా నాటికి పూర్తవుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి అమరావతికి వచ్చే 629 మంది మహిళా ఉద్యోగులకు ప్రత్యేక హాస్టల్ వసతి కల్పించాలని అడిగామన్నారు. ఆరు నెలలపాటు వారికి ఉచితంగా హాస్టల్ వసతి కల్పించేందుకు చర్యలు తీసుకునేందుకు సీఎం అంగీకరించినట్లు తెలిపారు.

అతి త్వరలో దినపత్రికగా రానున్న
రాజధాని వార్తలు
పత్రికకు రాష్ట్రవ్యాప్తంగా
విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెం: 9440662699,9676844442
Email : Info@rajadhanivartalu.com

# హోటల్ గేట్‌వేలో పంజాబీ ఫుడ్ ఫెస్టివల్



**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** భోజన ప్రియులకోసం ది గేట్ వేలో 'పంజాబీ ఫుడ్ ఫెస్టివల్ ' నిర్వహించారు. రాజధాని ప్రాంతవాసులకు విభిన్న రుచులు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఎగ్జిక్యూటివ్ చెఫ్ అర్జున్ యాదవ్ తెలిపారు. పంజాబీ నగర ప్రాంతాల్లో విరివిగా ఆరగించే తందూరి చికెన్ టిక్కా , మటన్ షీక్ కబాబ్‌లు గ్రేన్ చిల్లీస్, ఇంకా నోరూరించే కమ్మని వాసనలతో శాఖాహారాన్ని తమ కస్టమర్ల కోసం తయారు చేశారు. వంటకాల్లో మిర్చక్ తందూరి కుక్కడ్ ,చికెన్ బట్టి మసాల , కడాయ్ ముర్గ్ , ముర్గ్‌పటియాల , తందూరి మసాల జింగా ,బునేయ బక్రా, ఆజ్‌వైని మక్కీ మసాల , పాహి మటన్, తందూరి చికెన్, రరాగోస్ట్, టిక్కా మసాల ,ఫెప్పెర్ తందూరి చికెన్ , అండా పనీర్ (కోడిగుడ్డు పనీర్) తవా కబాబ్ , బట్టర్ చికెన్ మాంసాహార ప్రియులను నోరూరించారు.

పంజాబీ శాఖాహార వంటకాలైతే చెప్పనక్కరనేలేదు... విభిన్న వంటకాలు కస్టమర్లను ఆకట్టుకున్నాయి. కుంభా పాలక్, పోర్బా, మష్రూంమ్ గలేటీ కబాబ్, కుంబ్‌టె మట్టర్ ది సబ్జీ, సర్‌సూన్‌క సాగ్ , మటర్ పన్నీర్, దాల్, మఖానీ నుంచి అమృత్‌సరి పంజాబీ భాదీ, రాజ్మా, పెషావరిఛన్ , ఘుమఘుమలు మీ ఆకలిని పెంచుతాయి. పశుసంపదకు పేరెన్నిక గన్న పంజాబ్ పాల ఉత్పత్తులతో మిమ్మల్ని సంతృప్తి నందిస్తుంది. వాటిలో ముఖ్యమైన వెన్నతో కూడిన మజ్జిగ, వెన్నలస్సే ఛీజీ బట్టర్ (వెన్న మజ్జిగ) క్రీమీ బట్టర్, పాల ఉత్పత్తులు లెక్కలేనన్ని వెరైటీల ఆహ్వానితులకోసం సిద్ధం చేశారు. పంజాబ్ వంటకాల్లో గుర్తింపుపొందిన దార్ బత్తిండ వాటర్ వేల్, ఆలూకే పరోఠ, మక్కికీ రోటీ భోజనం తరువాత స్వచ్ఛ మైన నేతితో తయారు చేసిన ఫిర్లి , జిలేబీ , బాదం హల్వా, రసమలై ,కేసరి ఖీర్ ,మోరీ చుర్ లడ్డూ , బేసన్డ్ లడ్డూ ఇమార్టీ ఆహార ప్రియులకు సంతృప్తినిచ్చాయి.







# చింతలపూడి ప్రాంతంలో బొగ్గు బయట పడేదెప్పుడు..?

**ఎం.కిషోర్‌కుమార్, రా.ప్ర ప్రతినిధి - చింతలపూడి :** పశ్చిమ గోదావరి జిల్లాలోని చింతలపూడి ప్రాంతంలో బొగ్గు పడిందన్న వార్త గత కొద్ది నెలలుగా ప్రజల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ వార్త పాతదే అయినప్పటికీ 2014 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది మరింత ప్రచారంలోకి వచ్చింది. దాదాపు 5 దశాబ్దాల క్రితమే తెలంగాణాలోని పాల్వంచ, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో విస్తరించి ఉన్న బొగ్గు నిక్షేపాలు చింతలపూడి ప్రాంతానికి కూడా పాకి ఉంటాయని 1964 లోనే నిపుణులు అభిప్రాయపడ్డారు. అప్పుడే దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదికలు కూడా పంపారు. అప్పటి నుంచి ప్రతీ పదేళ్లకొకసారి చింతలపూడి ప్రాంతంలోని పలుచోట్ల సర్వేలు నిర్వహిస్తూ వచ్చారు.

1964 నుండి 2006 వరకు దాదాపు నాలుగైదు సార్లు ఈ ప్రాంతంలో సర్వేలు జరిపినట్లు తెలుస్తోంది. తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ తొలుత చింతలపూడి మండలాన్ని తాకిన బొగ్గు గనుల పాయ, ఈ మండలంలోని గురుభట్లగూడెం, రాఘవపురం, వెంకటాపురం, నామవరం, సుబ్బారాయుడు గూడెం, చింతలపూడి వరకు విస్తరించి, ఇక్కడి నుండి టి.నరసాపురం, కామవరపు కోట మండలాల్లోని కొన్ని ప్రాంతాలకు విస్తరించి నట్లు తెలుస్తోంది. షుమారు 1990-92 సంవత్సరాల మధ్య మొట్టమొదటి సారిగా చింతలపూడి మండలంలోని గురుభట్లగూడెంలో డ్రిల్లింగ్ చేసి, బొగ్గు నిక్షేపాలను వెలికి తీసి, కొన్ని శాంపిల్స్ పంపించారు. అయితే, బొగ్గు ఇంకా లేత దశలోనే ఉందని, ఇది పక్వానికి రావడానికి మరో 20 ఏళ్లు పడుతుందని అప్పట్లో నిపుణులు తేల్చారు. వారి అంచనాలను నిజం చేస్తూ చింతలపూడి ప్రాంతంలో ఇప్పటికి "నల్ల బంగారం" పూర్తి స్థాయిలో తయారైనట్లు తెలుస్తోంది. చింతల పూడి ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలున్నాయన్న విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అధికారికంగా వెల్లడించాయి. అంతేకాదు, చింతలపూడిలో బొగ్గు నిక్షేపాల వెలికితీత పనులు త్వరలోనే ప్రారంభిస్తామని ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపియమ్‌డిసీ) వైస్ చైర్మన్ అండ్ ఎం.డి. మిశ్రా గతంలో ప్రకటించారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు, చింతలపూడి ఎమ్మెల్యే, రాష్ట్ర గనుల శాఖ మంత్రి పీతల సుజాత కూడా చింతలపూడి బొగ్గు నిక్షేపాల గురించి పదేపదే ప్రస్తావిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం గురుభట్లగూడెం, రాఘవపురం గ్రామాల్లో 400 అడుగుల నుండి 1400 అడుగుల లోతున, అలాగే వెంకటాపురం, నామవరం, సుబ్బారాయుడుగూడెం గ్రామాల్లో 70 నుండి 100 అడుగుల లోతున నాణ్యత గల బొగ్గు నిక్షేపాలున్నాయని సింగరేణి కాలరీస్ తరపున సర్వే చేసిన సాంకేతిక నిపుణులు వెల్లడించినట్లు తెలిసింది. అయితే, ఇదంతా ప్రకటనల వరకే పరిమితమవుతోంది తప్ప, వాస్తవాలు ప్రజలకు అంతు చిక్కడం లేదు. దీంతో ఈ ప్రాంతంలోని బొగ్గు నిక్షేపాలు వెలికితీసే ప్రయత్నాలు ఎప్పుడు ప్రారంభమవుతాయా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.


చింతలపూడిలో బొగ్గు కోసం డ్రిల్లింగ్ జరుపుతున్న దృశ్యం

### 'కాంటాక్ట్ అమరావతి' వెబ్‌సైట్ ప్రారంభం

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారు నూతన రాజధాని అమరావతి విశిష్టత, క్షణాల్లో తెలుసుకునే విధంగా 'కాంటాక్ట్‌ను అమరావతి' వెబ్‌సైట్‌ను రూపొందించి నట్లు క్రెడాయ్ గుంటూరు చాప్టర్ కార్యదర్శి డి. వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా విస్తృతంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మన రాజధాని విషయాలను తెలుసుకోవాలనుకునే వారికి దిక్సూచిగా వెబ్‌సైట్‌ను రూపొందించామని చెప్పారు.




Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.